

TGTEL/25/A1713

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా..
అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి
అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం..
సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా..
అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ
తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి
కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం


సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 145 | పేజీలు : 14 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 8 జూన్ 2026 | వెల : 4/-

- యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక-పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు
- కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న “రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం” కింద రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం
- దీంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి మహార్దశ పట్టనుంది.

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట!

## శ్రీలక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి మహార్దశ..



రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో ఉన్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకానికి చిరునామాగా మారింది. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దే క్రమంలో ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వం.. ఇప్పుడు కేంద్ర నిధుల సహకారంతో మరింత భారీ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది.

2



# పేదలకు అన్యాయం జరగనివ్వం



- మూసీ కాలుష్యాన్ని వదిలిపెట్టం
- గంగా, యమునా తరహాలోనే మూసీ ప్రక్షాళన
- మెట్రోకు ఎందుకు అనుమతులు రావట్లేదో కిషన్‌రెడ్డి చెప్పాలి
- ఉప్పల్ భగాయత్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన రేవంత్ రెడ్డి
- మెట్రో విస్తరణను కేంద్రమంత్రే అడ్డుకుంటున్నారని ఆరోపించిన సీఎం
- మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దు
- గ్లోబల్ సిటీ వైపు గ్రేటర్ అడుగులు..

హైదరాబాద్

మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ‘మా మోదీ నదులను ప్రక్షాళన చేశార’ని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారని, మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఉప్పల్ భగాయత్‌లో పర్యటించిన సీఎం రేవంత్?రెడ్డి ఎంఎంసీతో పాటు పలు ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై పలు విమర్శలు గుప్పించారు. కేంద్రమంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను దిల్లీలో అడ్డుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో సగం వడ్లు మాత్రమే కొంటామని కేంద్రం చెబుతోందని రేవంత్ రెడ్డి తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో మొత్తం ధాన్యం కొని, తెలంగాణలో మాత్రం సగం కొంటున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో మొత్తం ధాన్యం ఎందుకు కొనరో చూస్తామన్నారు. కిషన్‌రెడ్డి - మిగతా3లో



## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్

- వంటగ్యాస్ ధరను పెంచడాన్ని సమర్థించుకున్న కేంద్రం
- అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో చౌకగా లభిస్తుందన్న కేంద్రం
- పశ్చిమాసియా సంక్షోభం వల్ల పెరిగిన ఖర్చుల దృష్ట్యా పెంచినట్లు వెల్లడి

# హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా

- సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు ధ్వజం
- పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారు
- హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుంది
- రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుంది
- తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలి



పెద్దపల్లి

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానని అంటావా... కళ్లు నెత్తికి ఎక్కాయా.. అని ధ్వజమెత్తారు. ఆదివారం పెద్దపల్లి జిల్లాలో హరీశ్‌రావు పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు - మిగతా3లో



## 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం

- ఎన్నికల తర్వాత తొలిసారి!
- ‘ఇండియా జన్ బంధన్’ పేరుతో ఢిల్లీలో సమావేశం
- సోమవారం జరిగే కీలక భేటీకి సిద్ధమవుతున్న ఇండి కూటమి
- హాజరు కానున్న 23 రాజకీయ పార్టీలు
- వివరాలు వెల్లడించిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్



## రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు

- ఢిల్లీ వేదికగా ఎనిమిదో భారత్-ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం
- భారత్‌కు వచ్చిన ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో- జైశంకర్‌తో భేటీ
- ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో

# నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను

- సీఎంకి కిషన్‌రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్
- తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదు
- తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయి
- తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసు
- రేవంత్.. ఆ మొనగాడు ఇంకా పుట్టలేదు: కిషన్‌రెడ్డి



హైదరాబాద్

సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అంశం మీద ఎక్కడ చర్చ పెడదామో చెప్పాలని సవాల్ విసిరారు. ఆయన తాటాకు చప్పుళ్లకు ఎవరు భయపడరని హెచ్చరించారు. పొలిమేరకు రాకుండా తనను అపేటోడు ఇంకా తెలంగాణలో పుట్టలేదని చెప్పుకొచ్చారు. ఆదివారం హైదరాబాద్ బీజేపీ ప్రధాన కార్యాలయంలో కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తాను రేవంత్‌రెడ్డిలాగా పది పార్టీలు మారలేదని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. తన పుట్టుక, చావు రెండు బీజేపీలోనే ఉంటాయని తెలిపారు. తానెంటో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసునని - మిగతా3లో



## ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

- ఇప్పుడెందుకు రోడ్లపైకి రారు?’
- బీజేపీ నేతలపై కాంగ్రెస్ ఫైర్
- యూపీఏ ప్రభుత్వ హయాంలో ఎల్‌పీజీ ధరల పెంపుపై రచ్చ చేసిన బీజేపీ నేతలు
- మరి ఇప్పుడు సిలిండర్లతో రోడ్లపైకి ఎందుకు రావడం లేదని నిలదీసిన కాంగ్రెస్

# ప్రపంచ పర్యాటక కేంద్రంగా యాదగిరిగుట్ట!



యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాన్ని ప్రపంచ స్థాయి ఆధ్యాత్మిక–పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు పడింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రాష్ట్రాలకు మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం" కింద రూ.500 కోట్ల విలువైన అభివృద్ధి ప్రతిపాదనలను తెలంగాణ ప్రభుత్వం సిద్ధం చేసింది. దీంతో యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి క్షేత్రానికి మహర్దశ పట్టనుంది.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరానికి అతి చేరువలో ఉన్న యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం తెలంగాణలో ఆధ్యాత్మిక పర్యాటకానికి చిరునామాగా మారింది. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రంగా రూపుదిద్దే క్రమంలో ఇప్పటికే వేల కోట్ల రూపాయల వ్యయంతో ఆలయ పునర్నిర్మాణం, పరిసర ప్రాంతాల అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వం.. ఇప్పుడు కేంద్ర నిధుల సహకారంతో మరింత భారీ ప్రణాళికలకు శ్రీకారం చుట్టింది.

**ఆధ్యాత్మికతకు ఆధునికత జోడింపు..**

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం తర్వాత భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. వీకెండ్, పండుగల సమయంలో లక్షలాది మంది భక్తులు స్వామివారి దర్శనానికి వస్తున్నారు. అయితే పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా రోడ్లు, పార్కింగ్, వసతి, పర్యాటక సదుపాయాల విస్తరణ అవసరమవుతోంది. ఆలయ పున నిర్మాణ సమయంలోనే ఆలయ సన్నిధిలో ప్రపంచస్థాయి పర్యాటకులకు వసతి కల్పనకు అవసరమైన ఫైవ్ స్టార్ స్థాయి సదుపాయాలతో కాటేజీలు, కన్వెన్షన్ సెంటర్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలనేది ప్రతిపాదించారు. అయితే నిధుల కొరతతో కేవలం ఆలయ పునర్నిర్మాణం, రహదారులు, ల్యాండ్ స్కేప్ గార్డెన్లు మాత్రమే అభివృద్ధి చేశారు. యాదగిరిగుట్టకు వస్తున్న పర్యాటకులకు సరైన వసతి సదుపాయాలు అందుబాటులో లేకుండా పోయాయి. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి, అధికారులతో సమీక్ష సందర్భంగా మౌలిక సదుపాయాలు, వసతి సౌకర్యాలపై చర్చించినప్పటికీ నిధుల కొరత ప్రభుత్వానికి ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలోనే కేంద్రం పర్యాటక ప్రాంతాలకు అందించే వడ్డీలేని మూలధన పెట్టుబడి కోసం ప్రత్యేక సాయంలో నిధులను రాబట్టాలని భావిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మూలధనం పెట్టుబడి సాయం పథకంలో రాష్ట్రాల్లోని వివిధ పర్యాటక ప్రాంతాలకు ఆర్థికసాయం అందిస్తోంది. ఈ పథకం ద్వారా ఇప్పటికే విశేష సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తున్న ప్రాంతాలను ప్రపంచస్థాయిలో అభివృద్ధి చేయడం ద్వారా దేశ విదేశాల పర్యాటకులను ఆకర్షించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. కేంద్రప్రభుత్వ మూలధన పెట్టుబడి కోసం సహాయ పథకంలో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన నిధులను వడ్డీలేని రుణాలుగా అందిస్తోంది. ఇందుకోసం ఆధ్యాత్మిక విశ్వనగరిగా రూపుదిద్దుకున్న యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయంతోపాటు ఆధునిక దేవాలయంగా ఖ్యాతినొందిన నాగార్జునసాగర్ బుద్ధవనం, ప్రకృతిరమణీయ పచ్చటి కొండలు, గుట్టలతో అడ్వెంచర్ టూరిజంకు ప్రసిద్ధమైన వికారాబాద్ ప్రాంతంలోని అనంతగిరి కొండలను సైతం ఈ పథకంలో నిధుల మంజూరుకు ప్రతిపాదించారు.

**యాదగిరిగుట్టకు రూ.500 కోట్లతో మహా ప్రణాళిక!**

ఈ మూలధన పెట్టుబడి ప్రత్యేక సాయం పథకం కింద యాదాద్రి ఆలయ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.500 కోట్ల ప్రతిపాదనలను సిద్ధం చేసింది. ఈ నిధులతో యాదగిరిగుట్టలో ఆధునిక మౌలిక సదుపాయాలు, పర్యాటక ఆకర్షణలు, రవాణా వ్యవస్థల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రతిపాదిత రూ.500 కోట్లతో కొండ చుట్టూ రింగ్ రోడ్లు, ఆధునిక పార్కింగ్ కేంద్రాలు, ఎలక్ట్రిక్ వాహనాల సేవలు, పర్యాటక సమాచార కేంద్రాలు, డిజిటల్ గైడెన్స్ వ్యవస్థలు ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయి.

**యాదాద్రి చుట్టూ టూరిజం సర్క్యూట్..**

కేవలం ఆలయానికే పరిమితం కాకుండా, యాదాద్రిని కేంద్రంగా చేసుకుని భువనగిరి కోట, సురేంద్రపురి, కొలనుపాక జైన దేవాలయం, పోచంపల్లి వంటి ప్రాంతాలను కలుపుతూ సమగ్ర పర్యాటక సర్క్యూట్‌ను అభివృద్ధి చేయాలనే ఆలోచన కూడా ఉంది. ఇది అమలైతే దేశీయ, విదేశీ పర్యాటకులు ఒకే ప్రాంతంలో ఆధ్యాత్మిక, చారిత్రక, సాంస్కృతిక అనుభూతులను పొందే అవకాశం ఉంటుంది. యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రం, నాగార్జునసాగర్ బుద్ధవనం, అనంతగిరి కొండలను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతలు కల్పనకు చేపట్టే చర్యలకు సంబంధించిన డిటైల్ ప్రాజెక్టు రిపోర్టును అధికా రులు సిద్ధం చేస్తున్నారు. ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి నిధులను మంజూరు చేయనుంది. ఈ పథకం మంజూరు అయితే.. తిరుమల, వైష్ణోదేవి తరహాలో యాదాద్రిని అంతర్జాతీయ ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇప్పటికే ఆలయ నిర్మాణ శైలి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకోగా, ఇప్పుడు పర్యాటక మౌలిక సదుపాయాల విస్తరణ ద్వారా ప్రపంచ పటంలో యాదాద్రికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలనే సంకల్పం కనిపిస్తోంది.

# 23 పార్టీలతో ఇండి కూటమి సమావేశం



ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి ప్రతిపక్ష ఇండి కూటమి సమావేశం సోమవారం దిల్లీలో జరగనుంది. కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగే ఈ భేటీకి 'ఇండియా జన్ బంధన్' అని నామకరణం చేశారు. ఈ సమావేశానికి 23 రాజకీయ పార్టీలకు చెందిన నేతలు హాజరవుతున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. ఇతర కారణాలతో కొన్ని పార్టీలు ఈ భేటీకి రాలేకపోతున్నట్లు సమాచారం ఇచ్చాయని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి హాజరుకానప్పటికీ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి మద్దతు ఉంటుందని సందేశం పంపాయని జైరాం రమేశ్ చెప్పారు. భారత్ లాగే 'ఇండియా జన్ బంధన్' కూడా తన వైవిధ్యాన్ని చాటుకుంటూ ఐక్యంగా ముందుకు సాగుతుందని జైరాం రమేష్ స్పష్టం చేశారు. 2029 సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తు కార్యాచరణను రూపొందించడంపై ఇండి కూటమి సమావేశం కానుంది. జాతీయ సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ఉమ్మడి వ్యూహాలతో ఎలా నిలదీయాలనే అంశంపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించనున్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై విస్తృతంగా చర్చలు జరిపే అవకాశం ఉంది. వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాల దృష్ట్యా విపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత పటిష్ఠం చేసేందుకు ఈ భేటీ కీలకం కానుంది.

**'లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ'**

అయితే, ఎక్స్? పోస్టులో జైరాం రమేశ్? ఇంకా కొన్ని విషయాలను పంచుకున్నారు. కోట్లాది మంది భారతీయుల ఓటు హక్కును కాలరాయడంతో పాటు రాజ్యాంగంపై దాడి, విపక్షాలను దర్యాప్తు బృందాలు లక్ష్యంగా చేసుకోవడం వంటి పరిణామాలను ఆయా పార్టీలు ఖండించాయని ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. అలాగే, కోట్లాది మంది భారతీయుల జీవనోపాధిని తీవ్రంగా దెబ్బతీస్తూ, ఎడతెరిపి లేని ధరల పెరుగుదలతో కుటుంబ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తూ, లక్షలాది యువత ఆశలు, ఆకాంక్షలకు ద్రోహం చేస్తూ, పెట్టుబడుల వాతావరణాన్ని నీరుగారుస్తూ, తన విదేశాంగ విధానంతో జాతీయ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న మోదీ ప్రభుత్వ విధానాలు, చర్యలకు పార్టీల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని తెలిపారు.

**భేటీకి హాజరుకాని డీఎంకే**

ఇక, ఈ భేటీ విషయానికొస్తే, వ్యక్తిగత కారణాల వల్ల కొన్ని పార్టీలు ఈ సమావేశానికి హాజరుకాలేక పోతున్నాయని జైరాం రమేశ్? పేర్కొన్నారు. ఇండి కూటమిలోని కొన్ని భాగస్వామ్య పక్షాల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా ఉన్న తరుణంలో ఈ సమావేశం జరుగుతోంది. తమిళనాడులో కాంగ్రెస్ 'ద్రోహం' చేసిందని ఆరోపిస్తూ డీఎంకే ఈ సమావేశానికి గైర్హాజరు కానుండగా, కేరళలో వామపక్షాలు బీజేపీతో కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ అగ్ర నాయకులు చేసిన ఆరోపణలపై సీపీఐ(ఎం) అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కూటమికి ఆప్? బహిరంగంగానే దూరంగా ఉండగా, ఈ సమావేశాన్ని బహిష్కరించాలని డీఎంకే ఇదివరకే నిర్ణయం ప్రకటించింది.

**'ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోంది'**

ఇక, దిల్లీ వేదికగా సోమవారం జరగనున్న ఇండి కూటమి సమావేశంపై సీపీఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా స్పందించారు. చాలా కాలం తర్వాత ఇండి కూటమి అధికారిక సమావేశం జరగబోతోందని చెప్పారు. అయితే, దీని ఎజెండా ఏమిటి, సమావేశానికి ఎవరెవరు హాజరవుతారు అనే విషయాలపై స్పష్టత లేదని, కానీ చర్చించాల్సిన అంశాలు మాత్రం చాలా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశం స్పష్టమైన సంకల్పంతో, స్నేహపూర్వక వాతావరణంలో జరగబోతోందని, అలాగే, ఇండి కూటమి ఐక్యంగా ఉందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత అనేక రాష్ట్రాల్లో మారుతున్న రాజకీయ సమీకరణాల మధ్య, ప్రతిపక్ష పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసే ప్రయత్నంగా ఈ సమావేశం కనిపిస్తోంది. గతంలో కూడా పార్లమెంటు సమావేశాలకు ముందు సంప్రదింపుల కోసం ఇండి కూటమి నాయకత్వం సమావేశమయ్యేది. ఆ సమయంలో ప్రతిపక్ష పార్టీలు సభలో సమన్వయం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉమ్మడిగా లేవనెత్తాల్సిన అంశాలపై చర్చించేవి.

# రక్షణ, భద్రత, వాణిజ్యంపై ఇండోనేసియాతో విస్తృత చర్చలు



రక్షణ, భద్రత, సముద్రయానం, వాణిజ్యం, పెట్టుబడులు, ఆరోగ్యం, ఔషధాలు, ఆహార భద్రత, పర్యాటకం, విద్య సాంస్కృతిక సహకారం వంటి అంశాలపై ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనోతో విస్తృతమైన చర్చలు జరపనున్నానని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ వ్యాఖ్యానించారు. గతంలో తాను ఇండోనేసియా అధ్యక్షుడు అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోను కలిసినప్పుడు బహుముఖ ద్వైపాక్షిక సంబంధాలను మరింత అభివృద్ధి చేయడంపై ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని ఎంతో విలువైనదిగా భావించానని చెప్పారు. ఆ పర్యటనలో ప్రధాని మోదీ, ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో మధ్య చాలా ఫలప్రదమైన చర్చలు జరిగాయని వెల్లడించారు. ఈ చర్చలు ఇరు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యానికి మంచి ఊపునిచ్చాయని పేర్కొన్నారు. ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం దిల్లీలో జరిగింది. ఈ మీటింగ్‌లో భారత్, ఇండోనేసియా విదేశాంగ మంత్రి మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్, సుగియోనోలు కీలక అంశాలపై చర్చించారు. "ఎనిమిదో భారత్–ఇండోనేసియా జాయింట్ కమిషన్ సమావేశం కోసం మీకు (సుగియోనో), మీ ప్రతినిధి బృందానికి దిల్లీలో స్వాగతం పలకడం చాలా సంతోషంగా ఉంది. గత నెలలో బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా మనం కలుసుకునే అవకాశం లభించింది. మీరు మళ్లీ భారతదేశాన్ని సందర్శించడానికి సమయం కేటాయించినందుకు అభినందనలు. నాలుగేళ్ల తర్వాత మళ్లీ భారత్–ఇండోనేషియా జాయింట్ కమిషన్ సమావేశం జరుగుతోంది. ఈ నాలుగేళ్ల కాలంలో ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలు మంచి పురోగతిని సాధించాయి. 2025నాటికి భారత్, ఇండోనేసియా దేశాలు తమ ద్వైపాక్షిక సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నాయి. అలాగే గతేడాది దేశ 76వ గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో వచ్చారు. ఆయనకు స్వాగతం పలికే గౌరవం మాకు దక్కింది"

**ఈ మీటింగ్ మంచి ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా : సుగియోనో**

ప్రధాని నరేంద్ర మోదీ జకార్తా పర్యటనను దృష్టిలో ఉంచుకుని ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, మంచి ఫలితాలను ఇస్తుందని తాను ఆశిస్తున్నానని ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో వ్యాఖ్యానించారు. తనకు, తన ప్రతినిధి బృందానికి అందించిన ఆప్యాయమైన ఆతిథ్యానికి ధన్యవాదాలు తెలియజేశారు. వాస్తవానికి కొన్ని వారాల క్రితమే తాను దిల్లీ పర్యటనకు వచ్చానని, మళ్లీ రావడానికి ఏదో ఒక కారణాన్ని వెతుకుతూనే ఉన్నానని చెప్పారు. ఈ పర్యటన మన రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలపరుస్తుందని తాను భావిస్తున్నానని వెల్లడించారు. "త్వరలో భారత ప్రధాని ఇండోనేసియా పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలో భారత్, ఇండోనేసియా మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు మేము ఎంతటి ప్రాధాన్యం ఇస్తున్నామో ఈ సమావేశం తెలియజేస్తుంది. ఈ సమావేశం ఫలప్రదంగా ఉంటుందని, అనేక ఫలితాలను ఇస్తుందని ఆశిస్తున్నా. అలాగే జకార్తాలో ప్రధాని మోదీకి స్వాగతం పలికే ఏర్పాట్లకు దోహదపడుతుందని భావిస్తున్నాం. 2022లో జరిగిన గత జాయింట్ కమిషన్ సమావేశం నుంచి ఇరు దేశాలు పరస్పర సహకారంలో సాధించిన పురోగతిని సమీక్షించడానికి, ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను పరిష్కరించడానికి, అలాగే ప్రభోవో సుబియాంటో భారత పర్యటన సందర్భంగా నాయకుల మధ్య జరిగిన సమావేశ ఫలితాలపై తదుపరి చర్యలు తీసుకోవడానికి ఇదొక ముఖ్యమైన సమావేశం" అని సుగియోనో తెలిపారు. భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో కలిసి 8వ భారత్–ఇండోనేసియా సంయుక్త కమిషన్ సమావేశానికి సహ–అధ్యక్షత వహించేందుకు ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో దేశ రాజధాని దిల్లీకి వచ్చారు. భారత్, ఇండోనేసియాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్ఠం చేసే కీలక చర్యల్లో భాగంగా పలు వ్యూహాత్మక రంగాలలో సహకార పరిధిని విస్తరించే లక్ష్యంతో ఇండోనేసియా విదేశాంగ మంత్రి సుగియోనో కీలక ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారని ఒక అధికారిక ప్రకటన వెలువడింది. కాగా, ప్రపంచవ్యాప్తంగా మారుతున్న ప్రాంతీయ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.

## ఎల్‌పీజీ ధరల పెంపుపై అప్పట్లో రచ్చ చేశారు

వంట గ్యాస్ (ఎల్‌పీజీ) ధరలు భారీగా పెంచిన నేపథ్యంలో మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ పార్టీ ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. యూపీఏ హయాంలో ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసిన బీజేపీ నేతలు, ఇప్పుడు ఎల్‌పీజీ ధరలు పెరుగుతుంటే, సిలిండర్లు పట్టుకొని రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిలదీశారు. "వంటగ్యాస్ సిలిండర్ ధరలు విపరీతంగా పెరగడం సామాన్యులను అతలాకుతలం చేసేలా ఉంది. మోదీ ప్రభుత్వం గత 4నెలల్లో గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.89 పెంచింది. ఇక్కడ మాకు 3 ప్రశ్నలు ఉన్నాయి. పశ్చిమాసియా సంక్షోభానికి ప్రతిస్పందనగా 41 దేశాల నుంచి ఇంధన వనరులు దిగుమతి చేసుకుంటున్నామని మోదీ పార్లమెంట్?లో గొప్పలు చెప్పారు. ఇప్పుడు దానికేమైంది గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ ఎల్?పీజీ కొరత ఎందుకు ఉంది? ఉజ్వల పథకం కింద 2025–26 కాలంలో 5.56 కోట్ల కుటుంబాలకు ఒక్క రీఫిల్ కూడా లభించలేదు. (వాస్తవానికి ఒక్కసారి చేశారు). వీరిలో 3.30 కోట్ల కుటుంబాలు ఒక్క సిలిండర్ కూడా రీఫిల్ చేసుకోలేకపోయారు. ఈ పరిస్థితి పశ్చిమాసియా సంక్షోభానికి ముందే ఉంది. ఇది మోదీ సర్కార్ లాభార్జన ఫలితం కాదా యూపీఏ హయాంలో మోదీ, బీజేపీ నేతలు ద్రవ్యోల్బణంపై నానా హంగామా చేసేవారు. కానీ గత 12 ఏళ్లలో మోదీ ప్రభుత్వం ఎల్?పీజీ ధరలను రూ.530 పెంచిన మాట వాస్తవం కాదా మరి ఇప్పుడు బీజేపీ నేతలు గ్యాస్? సిలిండర్లతో రోడ్లపైకి వచ్చి ఎందుకు నిరసనలు తెలపడం లేదు" మరోవైపు, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు (ఓఎంసీలు) భారీ లాభాలను ఆర్జిస్తున్నప్పటికీ, ఎల్‌పీజీ ధరలను పదేపదే ఎందుకు పెంచుతున్నారని కాంగ్రెస్ ఎంపీ మనీశ్? తివారి కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. "మూడు ప్రభుత్వ రంగ చమురు కంపెనీలు కలిసి 2025–26 ఆర్థిక సంవత్సరంలో రూ.77,280.65 కోట్ల మేర లాభపడ్డాయి. ఇది 2024–25 ఆర్థిక సంవత్సరంతో పోల్చితే 130 శాతం అధికం. 2025–26 నాలుగో త్రైమాసికంలో ఈ మూడు కంపెనీలు రూ.19,470 కోట్ల లాభాలను పొందాయి. గతేడాది ఇదే కాలంతో పోల్చితే, వాటి లాభం 40 శాతం మేర పెరిగింది. ఈ విధంగా చమురు మార్కెటింగ్ కంపెనీలు భారీ లాభాలు గడిస్తున్నప్పటికీ, పదే పదే వంట గ్యాస్ సిలిండర్? ధరలను గుట్టుచప్పుడు కాకుండా ఎందుకు పెంచుతున్నారు 2026 మార్చి 7న వంట గ్యాస్ సిలిండర్? ధరను రూ.60 పెంచిన మీరు, ఇప్పుడు మరో రూ.29 పెంచారు. ఒకవైపు చమురు కంపెనీలు లాభాల్లో మునుగుతుంటే, ప్రజలు మాత్రం ఈ క్రూరమైన ధరల విధానం కింద నలిగిపోతున్నారు. ఇదేనా మీ పాలన"

**పౌరులను రక్షించలేకపోతున్న విశ్వగురు!**

ఎల్?పీజీ ధరల పెంచిన నేపథ్యంలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేసింది. మోదీ ప్రభుత్వం పెరుగుతున్న ధరల భారాన్ని సామాన్యులపైకి నెడుతూ, సంపన్నులను మాత్రం ఏమీ చేయకుండా వదిలేస్తోందని ఆరోపించింది. "ఎల్?పీజీ సిలిండర్ ధర మరో రూ.29 పెరిగింది. ఇదే బీజేపీ మోడల్?. అంతర్జాతీయ సంక్షోభాలు తలెత్తినప్పుడు పేదలు ఆందోళన చెందుతూనే ఉంటారు. ధనవంతులు మాత్రం మరింత వృద్ధి చెందుతుంటారు. 'విశ్వగురువు' అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం తన సొంత పౌరులను పదేపదే వచ్చే ధరల షాక్? నుంచి రక్షించలేకపోతోంది." ప్రతిపక్షాలు ఎల్‌పీజీ ధరల పెంపుపై విమర్శలు చేస్తుండగా, ప్రభుత్వ వాదన మాత్రం భిన్నంగా ఉంది. పశ్చిమాసియా ఉద్రిక్తతల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఎల్?పీజీ ధరలు భారీగా పెరిగినప్పటికీ, భారతీయులు మాత్రం ఇతర దేశాలతో పోల్చితే అత్యంత తక్కువ ధరలకే వంట గ్యాస్? పొందుతున్నారని కేంద్రం పేర్కొంది. పొరుగుదేశాలైన పాక్, నేపాల్, బంగ్లాదేశ్?, శ్రీలంకల్లో ఉన్న ధరల కంటే మన దేశంలో చాలా తక్కువ ధరకే ఈ వంట గ్యాస్ లభిస్తోందని స్పష్టం చేసింది. అంతేకాదు అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా లాంటి అభివృద్ధి చెందిన దేశాల కంటే కూడా ఈ ధరలు తక్కువేనని తెలిపింది. ఈ సంక్షోభ సమయంలో హర్మూజ్? జలసంధి ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ఇంధన రవాణాను కొనసాగించగలిగిన కొన్ని దేశాలలో భారత్ కూడా ఒకటని, అందువల్లే దేశంలో ఎల్?పీజీ, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేకుండా చూసుకోగలిగామని పేర్కొంది.

**పీఎంయూవై సంగతేంటి?**

ప్రధానమంత్రి ఉజ్వల యోజన (పీఎంయూవై) లబ్ధిదారులు ప్రతి రీఫిల్?పై రూ.300 సబ్సిడీ పొందుతారు. ఈ సబ్సిడీపోగా వారు వంటగ్యాస్ సిలిండర్?? కోసం రూ.642 చెల్లించాల్సి ఉంటుంది. వాస్తవానికి ఈ సబ్సిడీ గతేడాది ప్రకటించినట్లు ఏడాదికి 9 రీఫిల్?లకు కాకుండా, ఇప్పుడు మొదటి 4 రీఫిల్?లకు మాత్రమే పరిమితం చేశారు. కాగా, తాజా ధరల పెంపునకు ముందు, విక్రయించే ప్రతి ఎల్?పీజీ సిలిండర్?పై చమురు కంపనీలు దాదాపు రూ.703 నష్టపోతున్నట్లు అంచనా.

## ప్రపంచంలో భారతీయులకే అతితక్కువ ధరకే వంటగ్యాస్

దేశంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను పెంచడాన్ని కేంద్ర ప్రభుత్వం సమర్థించుకుంది. అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే భారత్‌లో అత్యంత సరసమైన ధరకు అందుబాటులో ఉందని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతర్జాతీయ మార్కెట్లతో పోలిస్తే భారతీయ వినియోగదారులకు గ్యాస్ చాలా తక్కువ ధరకు అందుతోందని వెల్లడించింది. పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభం కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో ఎల్?పీజీ ధరలు భారీగా పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రం వివరించింది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు పెరిగినప్పటికీ దేశీయ వినియోగదారులపై పూర్తి భారం మోపడం లేదని కేంద్రం పేర్కొంది. దిల్లీలో సాధారణ వినియోగదారుడు ప్రస్తుతం గృహ వినియోగ సిలిండర్‌కు రూ.942 చెల్లిస్తున్నప్పటికీ, మార్కెట్ ఆధారిత వాస్తవ ధరతో పోలిస్తే దాదాపు రూ.700 తక్కువగా ఉందని తెలిపింది. ఈ వ్యత్యాసాన్ని ప్రభుత్వం, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు భరిస్తున్నాయని వెల్లడించింది. 14.2 కిలోల సిలిండర్ సరఫరా వ్యయం రూ.1,600కు మించి ఉందని తెలిపింది. ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉన్న వినియోగదారులకు ప్రతి సిలిండర్‌పై రూ.300 నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. సంవత్సరానికి తొలి నాలుగు రీఫిల్లుల వరకు ఈ ప్రయోజనం వర్తిస్తుందని పేర్కొంది. ఈ సబ్సిడీ విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదని స్పష్టం చేసింది.

**ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లోనే తక్కువ ధరలు**

భారత్‌లో గృహ వినియోగ సిలిండర్ ధరలు పొరుగు దేశాలు, అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. పాకిస్థాన్‌లో సిలిండర్ ధర రూ.1,046, నేపాల్‌లో రూ.1,207, బంగ్లాదేశ్‌లో రూ.1,225, శ్రీలంకలో రూ.1,241గా ఉండగా, అమెరికాలో రూ.1,755, ఆస్ట్రేలియాలో రూ.1,765, కెనడాలో రూ.2,411 వరకు ఉన్నట్లు వివరించింది. వినియోగదారులు ఇంధన పొదుపు పద్ధతులను అనుసరించి సబ్సిడీ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని మంత్రిత్వ శాఖ సూచించింది. ఈ గణాంకాలు భారతీయ కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న మద్దతును ప్రతిబింబిస్తున్నాయని కేంద్రం పేర్కొంది.

**పెరిగిన అండర్‌రికవరీ**

గత ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి గృహ వినియోగ ఎల్?పీజీపై మొత్తం అండర్ రికవరీ రూ.60 వేల కోట్లకు చేరిందని కేంద్రం వెల్లడించింది. అంతకుముందు సంవత్సరం ఇది రూ.41,338 కోట్లుగా ఉండేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ చమురు సంస్థలకు పరిహారంగా కేంద్ర మంత్రివర్గం రూ.30 వేల కోట్ల మద్దతును ఆమోదించినట్లు వివరించింది. పశ్చిమాసియా సంక్షోభం సమయంలో కూడా దేశంలో ఎక్కడా గ్యాస్ కొరత తలెత్తకుండా చర్యలు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది. దేశీయ ఎల్?పీజీ ఉత్పత్తిని 32,000 నుంచి 52,000 మెట్రిక్ టన్నులకు పెంచినట్లు పేర్కొంది. అలాగే అమెరికా, కెనడా, అల్జీరియా వంటి ప్రత్యామ్నాయ దేశాల నుంచి కూడా సరఫరా వనరులను విస్తరించినట్లు వెల్లడించింది. ఆసుపత్రులు, విద్యాసంస్థలు వంటి ప్రాధాన్య రంగాలకు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపింది.

**హర్మూజ్ సంక్షోభం ప్రభావం**

భారత్ అవసరమైన ఎల్?పీజీలో దాదాపు 60 శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. దిగుమతి వ్యయం ప్రధానంగా సౌదీ అరాంకో ప్రకటించే సౌదీ కాంట్రాక్ట్ ప్రైస్ (సీపీ) ఆధారంగా నిర్ణయిస్తారు. ఫిబ్రవరి 2026లో టన్ను ఎల్?పీజీ ధర 543 డాలర్లుగా ఉండగా, హర్మూజ్ జలసంధి అంతరాయాల అనంతరం ఏప్రిల్‌లో అది 775 డాలర్లకు చేరింది. ప్రస్తుతం జూన్ నాటికి టన్నుకు 790 డాలర్ల స్థాయికి పెరిగింది. అంటే నాలుగు నెలల్లోనే సుమారు 46 శాతం పెరుగుదల నమోదైంది.

# పేదలకు అన్యాయం జరగనివ్వం..

-మొదటిపేజీ తరువాయి
బీజేపీలో ఉంటారని, ఇతర పార్టీకి సహకరిస్తారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీలో ఉండి కేటీఆర్?కు సహకరిస్తారని ఆ పార్టీ నేతలే చెబుతున్నారన్నారు. ఏ పార్టీలో ఉన్నా ప్రజలు కోసం పనిచేస్తానని, ఇతర పార్టీలకు పనిచేయనని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈనెల 15 తర్వాత తమ కార్యచరణ మారుతుందని తెలిపారు. మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతి ఎందుకు ఇవ్వరో, ట్రిపుల్ఆర్‌కు నిధులు ఎందుకివ్వరో, మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తామన్నారు. మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో పనులన్నింటినీ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. రెండో విడతలో నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మూసీ ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. మూసీ ప్రక్షాళన రెండో విడత కార్యాచరణ వెంటనే చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

### పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీ విభజన

పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్?ఎంసీని మూడుగా విభజించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం విభజించామని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఓఆర్ఆర్ లోపలే దాదాపు 1.34 కోట్ల మంది ఉన్నారన్న సీఎం, అంతమంది జనాభాకు సదుపాయాలు కల్పించడమంటే ఆషామాషీ కాదన్నారు. ప్రజల సౌలభ్యం కోసమే ఉప్పల్‌లో మున్సిపల్ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎంపీగా చేయలేని పనులన్నీ ఇప్పుడు సీఎంగా ఉండి చేసేందుకు సిద్ధమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలన్నారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారు రాజిరెడ్డి పేరు పెట్టామని వివరంచారు. బండారు రాజిరెడ్డి విగ్రహం కూడా ఏర్పాటు చేద్దామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

"గుజరాత్‌లో సబర్మతి రివర్‌ఫ్రంట్, దిల్లీలో యమునా



రివర్‌ఫ్రంట్ అభివృద్ధి చేసుకున్నారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశామని యోగి చెప్పుకున్నారు. మా మోదీ నదులను ప్రక్షాళన చేశారని బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకుంటున్నారు. మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారు. ఉప్పల్, నల్గొండ ప్రజలు మూసీ మురికితో ఇబ్బందులు పడుతున్నారు. రెండో స్థానంలోని హైదరాబాద్ మెట్రో 9వ స్థానానికి పడిపోయింది. మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు పంపితే కేంద్రం ఆమోదించట్లేదు. నాగోల్ నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు వెళ్లేలా మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు పంపాం. కేంద్రమంత్రిగా ఉన్న నేత మెట్రో విస్తరణను దిల్లీలో అడ్డుకుంటున్నారు. మెట్రో విస్తరణను అడ్డుకుంటున్న నేతలను నిలదీయాలి. మెట్రోకు ఎందుకు అనుమతులు రావట్లేదో కిషన్‌రెడ్డి చెప్పాలి"

### క్యూర్ యాప్ ఆవిష్కరణ

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం, ఉప్పల్‌లో 100 పడకల ఏరియా ఆస్పత్రి నిర్మాణం, ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన సీఎం, క్యూర్-1 మొబైల్ యాప్‌ను ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా ఆస్తి పన్ను, విద్యుత్, నీటి బిల్లులను చెల్లించే అవకాశం కల్పించారు. నాగోల్ నుంచి గౌరెల్లి వరకు మూసీ నది ప్రక్షాళన ఫేజ్-2 పనులను రాబోయే వంద రోజుల్లోనే ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దేశంలోని సబర్మతి, యమునా, గంగా నదుల తరహాలోనే మూసీని కూడా ప్రక్షాళన చేసి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. మూసీ పరివాహక ప్రాంత ప్రజలు పడుతున్న కాలుష్య బాధలను, నల్గొండ జిల్లాపై పడుతున్న దుష్ప్రభావాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ క్రమంలో ఏ పేదవాడికీ అన్యాయం జరగనివ్వమని, ఇళ్లు కోల్పోయే బాధితులకు ప్రత్యామ్నాయ గృహ వసతితో పాటు వారి పిల్లలకు మంచి చదువులు చెప్పించే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఔటర్ రింగ్ రోడ్ లోపల ఉన్న 2100 చదరపు కిలోమీటర్ల పరిధిని 'క్యూర్' (కోర్ అర్బన్ రీజినల్ ఎకానమీ) ప్రాంతంగా గుర్తించి, పరిపాలనా సౌలభ్యం కోసం హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి అనే మూడు కార్పొరేషన్లుగా వికేంద్రీకరించినట్లు సీఎం తెలిపారు. నగర రవాణాను మెరుగుపరిచేందుకు 122 కిలోమీటర్ల మేర మెట్రో రైలును విస్తరించనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా నాగోల్ నుంచి ఎల్బీనగర్, ఓవైసీ హాస్పిటల్ మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు, అలాగే ఎల్బీనగర్ నుంచి హయత్ నగర్ వరకు మెట్రోను విస్తరిస్తామన్నారు. ఈ అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

గతంలో తాను మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడు ఆశించిన స్థాయిలో పనులు చేయలేకపోయానని గుర్తుచేసుకున్న సీఎం, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్ని నిధులైనా ఇచ్చే బాధ్యతను తానే స్వయంగా తీసుకుంటానని ప్రకటించారు. అలాగే, ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్‌కు బండారి రాజిరెడ్డి పేరు పెడతామని, చౌరస్తాలో వారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని సీఎం రేవంత్ రెడ్డి సభలో హామీ ఇచ్చారు.

# జల్సాలకు అలవాటుపడి అడ్డదారుల్లో సంపాదన



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం, గౌరవప్రదమైన వృత్తి, మంచి జీతం, చక్కని కుటుంబం, సొంతిల్లు కట్టుకొని హాయిగా జీవితం సాగుతుండగా అత్యాశ అతన్ని అడ్డదారులు తొక్కించింది. సులభంగా డబ్బు సంపాదించడం కోసం అక్రమమార్గాలు ఎంచుకున్నాడు. పోలీసులకు చిక్కి జైలుకెళ్లడంతో ప్రభుత్వ ఉద్యోగం చిక్కుల్లో పడింది. అయినా అతని బుద్ధి మారలేదు. మళ్లీ మళ్లీ అవే తప్పుడు పనులు చేస్తూ మళ్లీ పట్టుబడ్డాడు. చట్టానికి రక్షణగా నిలిచే పోలీసు ఉద్యోగం చేస్తున్నవారు పదిమందికి ఆదర్శంగా నిలవాలి. తప్పుడు పనులు చేసే వారి తాటతీసే ఖాకీలు ఎలాంటి తప్పులు చేయరు. ఇక గౌరవప్రదమైన సాయుధ బలగాల్లో పనిచేసే వారు మరింత క్రమశిక్షణతో ఉంటారు. కానీ జల్సాలకు అలవాటుపడి అప్పులు చేసిన ఓ సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్ సులభంగా డబ్బులు సంపాదించేందుకు అక్రమమార్గం ఎంచుకున్నాడు. అప్పులు తీర్చేందుకు అడ్డదారులు తొక్కాడు. విలాసవంతమైన జీవితం కోసం మత్తుపదార్థాలు రవాణా చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు.

### అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కి

ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం మోతుగూడెంకు చెందిన శివకృష్ణ 2009లో సీఎస్ఐఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. శిక్షణానంతరం కేరళలో ఉద్యోగంలో చేరాడు. అనంతరం డిప్యూటేషన్ ఎన్డీఆర్ఎఫ్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం కేరళలోని త్రివేండ్రం జిల్లాలోని ఒట్టూర్‌లో సొంత ఇల్లు కట్టుకుని అక్కడే నివాసం ఉంటున్నాడు. అయితే జల్సాలతోపాటు సొంతిల్లు నిర్మాణం కోసం ఇష్టానుసారం అప్పులు చేశాడు. దాదాపు 40 లక్షలు బాకీలు పేరుకుపోవడంతో అదనపు ఆదాయం కోసం అడ్డదారులు తొక్కాడు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు, స్మగ్లింగ్ పై శివకృష్ణకు బాగా అవగాహన ఉండటంతో గంజాయి స్మగ్లింగ్ చేసి అక్రమంగా సంపాదించాలనుకున్నాడు. అందుకు తన కానిస్టేబుల్ ఉద్యోగాన్ని పావుగా వాడుకున్నాడు. సీలేరులో కిలో గంజాయి వెయ్యి, 1500 రూపాయలకు కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాల్లోని ప్రధాన పెడ్లర్లకు కిలో 15 వేలు చొప్పున విక్రయిస్తుంటాడు. ఇలాగే గంజాయి రవాణా చేస్తూ గతేడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోలీసులకు చిక్కి అరెస్టయ్యాడు. ఖమ్మం జైలులో శిక్ష కూడా అనుభవించడంతో అధికారులు ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు.

### జైలుకు వెళ్లి వచ్చినా బుద్ధి మారలే

జైలుకు వెళ్లి వచ్చిన తర్వాత అయినా బుద్ధిగా ఉండకుండా ఇక ఏకంగా గంజాయి రవాణానే వృత్తిగా మార్చుకున్నాడు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో గంజాయికి పెద్ద ఎత్తున డిమాండ్ ఉండటంతో నిత్యం సరకు చేరవేస్తున్నాడు. గంజాయి అక్రమ రవాణాతో నెలకు సుమారు 10 లక్షల వరకు సంపాదిస్తున్నాడు. పగటివేళ తనిఖీలు ఉంటాయనే ఉద్దేశంతో రాత్రిళ్లు సొంతకారులో సరుకుతో బయల్దేరతాడు. టోల్ గేట్ల నుంచి ప్రయాణిస్తే అనుమానిస్తారనే ఉద్దేశంతో గ్రామాల మీదుగా రాకపోకలు సాగిస్తుంటాడు.

### పక్కా సమాచారంతో మాటువేసి పట్టుకుని

పోలీస్ చెకోపోస్టుల వద్ద కారు ఆపితే తన కానిస్టేబుల్ ఐడీకార్డు చూపించి తప్పించుకునేవాడు. ఇటీవల అంబర్‌పేటలో గంజాయి స్వాధీనం చేసుకున్న పోలీసులు అక్కడ లభించిన సమాచారంతో రెండు నెలలు మాటువేసి ఎస్.ఆర్.నగర్‌లో గంజాయి డెలివరీకి వచ్చిన శివకృష్ణను పట్టుకున్నారు. నిందితుడి దగ్గర నుంచి 80 లక్షల విలువైన 158 కిలోల ఎండు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బంగారం లాంటి సీఐఎస్?ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం కాదనుకుని సులభంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో అడ్డదారులు తొక్కి ఇప్పుడు శివకృష్ణ జైలుపాలయ్యాడు. తప్పు చేసిన వాడు ఎప్పటికీ తప్పించుకోలేడని చెప్పడానికి ఈ కేసు మంచి ఉదాహరణ.

# సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రి రికార్డు

## 10 వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు విజయవంతం

కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్ మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. 10వేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలను విజయవంతంగా చేశామని వెల్లడించింది. అంతర్జాతీయ బ్రెయిన్ ట్యూమర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోబోటిక్ డిజిట్ మైక్రోస్కోప్?ను కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా. భాస్కర్ రావు ఆవిష్కంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో అందుబాటులోకి వస్తున్న ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్సలు చేయడం సులభతరమవుతుం దన్నారు. రోగులు కూడా త్వరగా కోలుకుంటున్నారని చెప్పారు. టెక్నాలజీలో వేగం రోగులకు సౌకర్యంగా మారుతుందన్నారు. రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా మెదడులోని, వెన్నుముకల్లోని సమస్యలకు పూర్తిగా చెక్ పెట్టవచ్చన్నారు.

### బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం

ఈ కాలంలో ప్రధానంగా యువత స్మార్ట్ లైఫ్‌కి అలవాటు పడ్డారని కిమ్స్ గ్రూఫ్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండి డా. భాస్కర్ రావు అన్నారు. దీంతో శారీరక శ్రమ కరవైందని చెప్పారు. గంటల తరబడి ఫోన్లు, టీవీలు, ల్యాప్?టాప్?లు వాడుతున్నారని తెలిపారు. సమయపాలన లేకుండా పనులు చేయడం, హియర్ ఫోన్లు పెట్టుకొని పెద్ద శబ్దాలతో పాటలు వినడం లాంటివి చేస్తున్నారన్నారు. ఇవీ బ్రెయిన్ మీద తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇక బ్రెయిన్ కోసం కిమ్స్ హాస్పిటల్స్ సికింద్రాబాద్?లో గామా నైఫ్ రేడియో సర్జరీ వంటి ఆధునిక సాంకేతికత అందుబాటులో ఉందని వెల్లడించారు. ప్రారంభ దశలోనే గుర్తించి విజయవంతంగా చికిత్స చేయడం సాధ్యమవుతోందని చెప్పారు. ఇప్పటి వరకు పదివేలకు పైగా బ్రెయిన్ ట్యూమర్లకు విజయవంతంగా చికిత్స అందించామని వెల్లడించారు.

### తలనొప్పిపై చిన్న చూపు వద్దు

మారుతున్న జీవనశైలిలో భాగంగా అనేక రకమైన వ్యాధులు ప్రజల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నాయని సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. మానస్ పాణిగ్రాహి పేర్కొన్నారు. మనకు తరచుగా తలనొప్పి వస్తుంటే సాధారణమేగా అని మనం వదిలేస్తామని అన్నారు. కానీ అదే బ్రెయిన్ ట్యామర్?గా మారి మెదడులో కణితిలు ఏర్పడి, ప్రాణాపాయ స్థితిలో తీసుకువెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు. గతంతో పోలిస్తే వయసుతో సంబంధం లేకుండా ఈ ట్యూమర్లు ఇప్పుడు వస్తున్నాయని వెల్లడించారు. వేకువ జామున, ఉదయం లేవగానే తీవ్రమైన తలనొప్పి ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. తమ పదివేలకు పైగా శస్త్రచికిత్సల్లో దాదాపు 10 శాతానికి పైగా పిల్లలలో చేశామన్నారు.

### సమర్థవంతంగా తీర్చగలదు

ఈ రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్ ద్వారా న్యూరోసర్జరీలో మెదడు, వెన్నుపాము, నరాల నిర్మాణాలు అత్యంత సూక్ష్మంగా, సున్నితంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. శస్త్రచికిత్స సమయంలో అత్యంత స్పష్టమైన దృశ్యం, కచ్చితత్వం అవసరమన్నారు. 'రోబోటిక్ డిజిటల్ మైక్రోస్కోప్' ఈ అవసరాన్ని సమర్థవంతంగా తీర్చగలదని వివరించారు. మెదడు కణితులను తొలగించే సమయంలో సాధారణ మెదడు కణజాలం, కణితి మధ్య తేడాను స్పష్టంగా గుర్తించడంలో ఇది సహాయపడుతుందన్నారు. ఆరోగ్యకరమైన కణజాలానికి నష్టం తగ్గిస్తూ ట్యూమర్‌ను పూర్తిగా తొలగించే అవకాశాన్ని పెంచుతుందన్నారు. డిస్క్ సమస్యలు, స్పైనల్ ట్యూమర్లు, నరాల ఒత్తిడికి సంబంధించిన శస్త్రచికిత్సల్లో నరాల రక్షణకు సహాయపడుతుందని పేర్కొన్నారు. మెదడులో ఏర్పడే కణితులను గుర్తించడం ఆలస్యం కావడం వల్ల చాలా ప్రమాదకరంగా మారిందన్నారు. సాధారణ హెల్త్ చెకప్?లు, ఇన్సురెన్స్?లలో గుండె సంబంధిత పరీక్షలు ఉన్నాయన్నారు. కానీ, బ్రెయిన్?కి సంబంధించిన స్కాన్లు చేయడం లేదని స్పష్టం చేశారు. బ్రెయిన్ స్కాన్లు కూడా ఆ చెకప్?లో చేర్చించాల్సిన ఆవశ్యకత ఎంతైన ఉందన్నారు. మనం ఎంత ముందుగా వాటిని గుర్తిస్తే త్వరగా చికిత్స చేసి ప్రాణాలు కాపాడగలుగుతామని వెల్లడించారు. చాలామంది బ్రెయిన్ ట్యూమర్ అనేది వృద్ధులకు మాత్రమే వస్తుందని భావిస్తారని న్యూరోసర్జన్ శ్వేత అన్నారు. కానీ ఇది ఏ వయసులోనైనా రావచ్చని స్పష్టం చేశారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ ప్రభావితమయ్యే అవకాశం ఉందన్నారు. పిల్లల్లో కనిపించే సాధారణ క్యాన్సర్లలో బ్రెయిన్ ట్యూమర్లు కూడా ఒకటని పేర్కొన్నారు. యువతలో, మధ్యవయస్కుల్లోనూ ఈ వ్యాధి నమోదవుతోందని చెప్పారు. బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు ట్యూమర్ ఉన్న ప్రాంతం, పరిమాణాన్ని బట్టి మారుతుంటాయన్నారు.

## నువ్వు ఎంత రెచ్చగొట్టిన నేను తొందరపడను..

-మొదటిపేజీ తరువాయి
చెప్పుకొచ్చారు. రేవంత్‌రెడ్డి ఎంత రెచ్చగొట్టిన తాను తొందరపడనని అన్నారు. అన్నింటికి సమయమే సమాధానం చెబుతోందని పేర్కొన్నారు. ఆయన తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేసి తర్వాత తన గురించి మాట్లాడితే బాగుంటుందని హితవు పలికారు. దళితులు, బీసీలు రేవంత్‌రెడ్డి ఇంటికి వచ్చి ధర్నాలు చేస్తారని కిషన్‌రెడ్డి హెచ్చరించారు.

కోహెడలో అంతర్జాతీయ సమీకృత పండ్ల మార్కెట్ సహా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ భవనాల సముదాయాల నిర్మాణానికి సీఎం రేవంత్ శంకుస్థాపన చేసిన క్రమంలో అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ.. 'కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి తమాషాలు చేస్తున్నారు. చేతకాకపోతే దిగిపో అంటున్నరు. నేను అల్లాటప్పాగా రాలేదు. కష్టపడి, తొక్కుకుంటూ వచ్చా. కార్యకర్తలు కష్టపడితే వచ్చా. అవసరమైతే ఫాంహౌస్‌లో కేడీతోనైనా..ఢిల్లీలో మోదీతోనైనా కొట్లాడతా. ఎవరి మెడలైనా వంచుతా. 12 ఏళ్లు అయింది. ముందు మోదీని గద్దె దిగమనండి. రాహుల్‌గాంధీతో ధాన్యం కొనుగోలు చేయిస్తా. పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని జాతీయ ప్రాజెక్టు చేయిస్తా, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్‌రోడ్డుకు నిధులు తెస్తా. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణను అభివృద్ధి చేస్తా. మాటలతోపాటు చేతలు కూడా వచ్చు.

ఈ నెల 15తో 75 లక్షల మెట్రిక్ ధాన్యం సేకరణ పూర్తవుతుంది. ఆ తర్వాత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ సంగతి చెబుతా. మక్కలు ఎలా కొనుగోలు చేయరో తేలుస్తా. పొలిమేర్లు కూడా దాటలేరు. కేంద్రంలో మీ ప్రభుత్వం ఉందని, భయపెడితే.. భయపడే వాడిని కాదు. గుండు, అరగుండు మాట్లాడే మాటలన్నీ చూస్తున్నా. కేంద్రంతో సత్సంబంధాలు పెట్టుకొని, మన అవసరాలు వారికి వివరించి అవసరమైన నిధులు తెస్తా' అని పేర్కొన్నారు.

### కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీల్లో డ్రగ్స్ పెరుగుతున్నాయి

కార్పొరేట్ స్కూల్స్‌లో, ఇంజినీరింగ్ కాలేజీల్లో డ్రగ్స్ కార్యాకలాపాలు పెరుగుతున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అలర్ట్‌గా ఉండి యువతను కాపాడుకోవాలని సూచించారు. గ్రామాల్లో, పట్టణాల్లో డ్రగ్స్ కల్చర్ భారీగా పెరిగిందని పేర్కొన్నారు. తాను బస్తీలో పర్యటించడానికి వెళ్తే మహిళలు డ్రగ్స్ గురించి తనకు ఫిర్యాదు చేస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్ వేదికగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. యువత మత్తుకు బానిసలు, నిర్వీర్యం అవుతున్నారని అన్నారు. నీవురుగప్పిన నిప్పుల, చాప కింద నీరులా డ్రగ్స్ పెరిగిపోతున్నాయని.. దీనిని అరికట్టాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. యువశక్తి నిర్వీర్యమైతే దేశానికి ప్రమాదకారమని అన్నారు. డ్రగ్స్ ద్వారా యువత తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. యోగా చేయడం ద్వారా డ్రగ్స్ నుంచి బయట పడేయొచ్చని చెప్పారు.

### సమాజాన్ని చైతన్యం చేయాలి..

తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండాలని.. సమాజాన్ని చైతన్యం చేయాలని కిషన్‌రెడ్డి సూచించారు. 20వ తేదీన ఎల్బీస్టేడియంలో యోగా డే కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. 21వ తేదీన ఆయా పాఠశాలల వద్ద విద్యార్థులతో కలసి యోగా చేయాలని పిలుపునిచ్చారు. 24వ తేదీన అవర్స్ యోగా డే కౌంట్‌డౌన్‌గా ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఐక్యరాజ్యసమితిలో యోగా గురించి ప్రతిపాదన చేశారని ప్రస్తావించారు. 170 దేశాలు ఏకగ్రీవంగా ఈ తీర్మానం చేశాయని వెల్లడించారు. 225 దేశాలు యోగాడేను అధికారికంగా నిర్వహిస్తున్నాయని తెలిపారు.

### యోగా ద్వారా ఆరోగ్యం..

ఆయా కార్పొరేట్ కంపెనీలు యోగా కోసం ఉద్యోగులు పని చేసే ప్రాంతాల్లోనే స్థలం కేటాయిస్తున్నాయని కిషన్‌రెడ్డి వివరించారు. రోగం వచ్చిన తర్వాత లక్షలు ఖర్చు చేస్తామని.. కానీ యోగా ద్వారా ఖర్చు లేకుండా ఆరోగ్యం వస్తుందని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు యోగా చేస్తే తెలివి తేటలు పెరుగుతాయని.. టీచర్లకు కూడా వారిలోని టాలెంట్ పెరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా యోగా డే కార్యక్రమాలు నిర్వహించాలని కిషన్‌రెడ్డి సూచించారు.

## హిట్లర్‌ను చూసి హైడ్రా పెట్టానంటావా..

-మొదటిపేజీ తరువాయి
ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పేదలను ఊచకోత కోసిన హిట్లర్ లాగే.. రేవంత్‌రెడ్డి ఉన్నారని ఎద్దేవా చేశారు. హిట్లర్‌కు పట్టిన గతే ఆయనకూ పడుతుందని హరీశ్‌రావు ఆగ్రహించారు. హిట్లర్‌ను తరిమినట్లే.. ప్రజలు రేవంత్‌రెడ్డిని కూడా తరుముతారని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి పాపాలకు కాంగ్రెస్ మూల్యం చెల్లించుకుంటుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు క్షమాపణ చెబుతూనే ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు, భూమికి గౌరవం లేదని చెప్పుకొచ్చారు. రైతులు ఓటేయకపోతే కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుందా..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

## విద్యార్థులకు గుడ్‌న్యూస్

## తెలంగాణలో వేసవి సెలవుల పొడిగింపు

**జూన్ 15న పాఠశాలలు పునః ప్రారంభం**

**జూన్ 13 రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్ మార్పు**

తెలంగాణ విద్యార్థులకు విద్యాశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. వేసవి సెలవులను పొడిగించింది. జూన్ 15న పాఠశాలలు పునః ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు అధికారులు ఉత్తర్వులు జారీచేశారు. జూన్ 13 రెండో శనివారం, 14న ఆదివారం కావడంతో షెడ్యూల్ మార్పు చేశారు. జూన్ 13 రెండో శనివారం సెలవుకు బదులు జులై 11న తరగతులు నిర్వహించనున్నారు. విద్యా సంవత్సరం నష్టపోకుండా జులై 11న రెండో శనివారం తరగతులు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ వెల్లడించారు. పాఠశాలల పున:ప్రారంభ తేదీలకు సంబంధించి పలు వర్గాల నుంచి ప్రభుత్వానికి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. స్కూల్ రీఓపెనింగ్ తేదీల్లో మార్పు విషయాన్ని అన్ని జిల్లాల డీఈవోలు, ప్రధానోపాధ్యాయులు గమనించాలని సూచించారు.

### ప్రభుత్వ పాఠశాల, కళాశాల విద్యార్థులకు అల్పాహారం

సర్కారు బడులు, జూనియర్ కళాశాలల్లో చదివే విద్యార్థులు చాలా మంది ఉదయం బ్రేక్?ఫాస్ట్ తినకుండానే చదువులకు వస్తున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేలా అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించింది. కొద్దిరోజుల క్రితం జరిగిన కేబినెట్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ విద్యా సంవత్సరం నుంచి ఈ పథకం అమలు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు జిల్లాల వారీగా ప్రభుత్వ పాఠశాలల సమాచారం, విద్యార్థుల, కళాశాలలు విద్యార్థుల సంఖ్య తదితర వివరాలను సేకరిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, సౌకర్యాలను చూసి గ్రామ, పట్టణ సర్కారీ బడుల్లో ఈ ఏడాది తమ పిల్లల్ని చేర్పించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి కనబరుస్తుండగా ఈ మేరకు విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది.

### సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేసి

ప్రీ ప్రైమరీ విద్యలో చేరిన వారి నుంచి జూనియర్ కళాశాలల విద్యార్థుల వరకు ఉదయం బ్రేక్?ఫాస్ట్?తో పాటు మధ్యాహ్న భోజనం అందించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఒకేచోట అల్పాహారం తయారు చేయించి అన్ని పాఠశాలలకు పంపేందుకు వీలుగా సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే ఏపీలో హరే రామ సంస్థ పలు పాఠశాలలకు మధ్యాహ్న భోజనం వండి పంపుతున్నారు. ఈ విధానాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని అధికారులు యోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని ఇంటర్ ?మీడియట్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేలా ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వచ్చే అకాడమిక్ ఇయర్ నుంచి (2026-27) 2,769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకురానుంది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. క్యూర్ (క్యూర్-కోర్ అర్బన్ ఎకానమీ) పరిధిలో 529 చోట్ల యూకేజీ విద్యను అమలు చేయనున్నారు. అత్యధికంగా హైదరాబాద్ నగరంలో 275, మేడ్చల్-మల్కాజిగిరిలో 145 చోట్ల కొత్తగా ప్రవేశపెట్టనున్నారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో శిశు విద్య పాఠశాలల సంఖ్య 4,131కు చేరుకోనుంది. గత విద్యా సంవత్సరంలో 1000 బడుల్లో యూకేజీ తరగతులను ప్రారంభించారు.

# సంపాదకీయం

## నక్సల్ ముక్త్ భారత్‌కు కొత్త సవాళ్లు!

వామపక్ష తీవ్రవాదం నుంచి భారత్‌ను విముక్తం చేసే లక్ష్యాన్ని సాధించినట్టు ఈ ఏడాది మార్చి మాసాంతంలో భారత ప్రభుత్వం ప్రకటించింది. ఈ లక్ష్య పరిపూర్తి అంతర్గత భద్రతా రంగంలో ఒక కీలక విజయం. అయితే భౌతిక ఆవరణంలో నక్సలిజం బలహీనపడుతున్నప్పటికీ, దానికి మద్దతుగా పనిచేసే ఒక అంతర్జాతీయ భావజాల నెట్‌వర్క్ ఇంకా చురుకుగా కొనసాగుతూ, కొత్త కథనాల నిర్మాణంతో నక్సలైట్ ఉద్యమాన్ని పునరుద్ధరించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. యూరప్, ఉత్తర అమెరికా, ఆసియాలోని కొన్ని దేశాలలో ఉన్న సంస్థలు, ప్రచురణలు, కార్యకర్తల సమూహాలు, సిద్ధాంత వేదికలు కలిసి ఒక సమన్వయ వ్యవస్థగా పనిచేస్తున్నాయి. ఇవి ఆదివాసీలు, కార్మికులు, అట్టడుగువర్గాలపై అణచివేతకు పాల్పడే రాజ్యంగా భారతదేశాన్ని చిత్రీకరించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నాయి. ఆ సంస్థలు, వేదికలు సృష్టిస్తున్న, వెలువరిస్తున్న కథనాలు రాజ్య వ్యవస్థను దోపిడీ యంత్రాంగంగా చూపిస్తూ, సాయుధ పోరాటాన్ని సమర్థించే మావోయిస్టు సిద్ధాంతంతో ముడిపడి ఉన్నాయి. ఆస్ట్రేలియాలోని రెడ్--స్పార్క్, అమెరికాలోని బ్యాన్డ్ థాట్ వంటి కొన్ని అంతర్జాతీయ వేదికలు మావోయిస్టు భావజాలాన్ని బహిరంగంగా ప్రచారం చేస్తున్నాయి. సాయుధ పంథాను సమర్థించే సైద్ధాంతిక పత్రాలతో సహా సీపీఐ (మావోయిస్టు) భావజాలానికి అనుకూలంగా ఉన్న వ్యాసాలు, పుస్తకాలను పునః ప్రచురిస్తున్నాయి. అలాగే, సాయుధ పోరాటాన్ని సమర్థిస్తున్న 'ఇంటర్నేషనల్ కమిటీ టు సపోర్ట్ ది పీపుల్స్ వార్ ఇన్ ఇండియా' నెట్‌వర్క్‌లు అంతర్గత భద్రతకు భారత ప్రభుత్వం చేపడుతున్న చర్యలను తీవ్రంగా విమర్శిస్తూ, సాయుధ ఉద్యమానికి నైతిక మద్దతు సమీకరించే ప్రయత్నం చేస్తున్నాయి. తీవ్రవాద వ్యతిరేక చర్యలలో భాగంగా భారత ప్రభుత్వం సామూహిక హత్యాకాండకు పాల్పడుతున్నదని అవి ఆరోపిస్తున్నాయి. డిజిటల్ మీడియా, సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ ప్రచురణలు ఈ కథనాల వ్యాప్తికి సాధనాలు. భౌతికంగా బలహీనపడిన ఉద్యమాలను భావజాల స్థాయిలో నిలబెట్టేందుకు ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. జర్మనీకి చెందిన ణవఎశీశ్రీనివణఱవఅవఅ, అమెరికా/ ఫ్రాన్స్‌కు చెందిన ఎష్ట్రవ =వస ఎవతీఖశ్రీస వంటి భావజాల వేదికలు భారత ప్రభుత్వ అంతర్గత భద్రతా చర్యలను ఒక క్రమ పద్ధతిలో సామ్రాజ్యవాద వ్యతిరేక దృక్కోణంతో పునర్వ్యాఖ్యానిస్తున్నాయి. రెండో స్థాయి కార్మిక, హక్కుల పరిరక్షణ వేదికల ద్వారా ఆ కథనాలకు విశేష ప్రచారం లభిస్తోంది. ఇంటర్నేషనల్ ట్రేడ్ యూనియన్ కన్ఫడరేషన్ (ఐటీయూసీ), వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యుఎఫ్‌టీయూ) వంటి అంతర్జాతీయ కార్మిక సంస్థలు భారత కార్మిక సమస్యలపై తరచూ స్పందిస్తుంటాయి. అయితే, భారతదేశంలో వ్యవస్థాగత దోపిడీ పెద్ద ఎత్తున జరుగుతున్నదనే అభిప్రాయాన్ని అంతర్జాతీయ సమాజంలో కలిగించడమే ఈ నివేదికల లక్ష్యంగా ఉంటోంది. బెల్జియంకు చెందిన ఎఖు ఝుఎజూవంఱఅఖు వంటి సంస్థలు కొన్నిసార్లు దేశీయ నిరసనలను విస్తృత ప్రభుత్వ వ్యతిరేక కథనాలతో అనుసంధానిస్తున్నాయి. నక్సల్స్ అనుకూల అంతర్జాతీయ కథనాల సృష్టిలో విద్యావేత్తలు, మేధావి వర్గాల ప్రమేయం ప్రముఖంగా ఉంటోంది. బ్రిటన్‌కు చెందిన అల్పా షా, జర్మనీకి చెందిన కాళికా మెహతా తదితర వ్యాఖ్యాతలు భీమా కోరేగావ్ కేసుల వ్యవహారాలను ప్రస్తావిస్తూ వ్యవస్థాగత అణచివేతపై పలు వాదనలను ముందుకు తెచ్చారు. అటువంటి ఘటనలను ఎంపిక చేసుకుని వాటిని ఒకే దృక్కోణంతో విశ్లేషించడం, వివరించడం మేధా నిష్పాక్షికతను తెలియజేస్తుందా? పైగా ఆ పాక్షిక విపులీకరణలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం కల్పించడం ద్వారా తిరుగుబాటుదారుల లక్ష్యాలకు అనుగుణమైన చిత్రణకే దోహదం చేస్తోంది. మరీ ముఖ్యంగా, 'ఆపరేషన్ కగార్' పై వ్యతిరేకత ఈ వ్యవస్థలో తరచూ కనిపించే అంశం. బ్రిటన్‌లోని విద్యార్థి సంఘాల నుంచి ఫిలిప్పీన్స్, ఆస్ట్రియాలోని కార్యకర్తల బృందాల వరకు అనేక సంస్థలు ఈ కగార్ ఆపరేషన్‌కు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాయి. ఇది అంతర్గత భద్రతపై భారత ప్రభుత్వ నిర్ణయాలను అంతర్జాతీయీకరించి రాజకీయ అంశంగా మార్చే ప్రయత్నాలను సూచిస్తుంది. భౌగోళికంగా కూడా ఈ కథనాల వ్యాప్తి విస్తృతంగా ఉన్నది. ఫ్రాన్స్, జర్మనీ నుంచి టర్కీ, బ్రిటన్, అమెరికా దాకా ఈ విధమైన ప్రచార, మద్దతు నెట్‌వర్క్‌లు విస్తరించి ఉన్నాయి. సామ్రాజ్యవాద వ్యతిరేకత, మావోయిస్టు సంఘీభావం పేరిట కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ టర్కీ (మార్క్సిస్ట్-- లెనినిస్ట్) రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మొదలైన విదేశీ రాజకీయ పార్టీలు భారత్ వ్యతిరేక కథనాలకు మద్దతునిస్తున్నాయి. భారత్‌లో మావోయిస్టు సాయుధ పోరాట కార్యకలాపాలకు వాటిల్లిన తీరని నష్టానికి పరిహారంగా ఆ తీవ్రవాద ఉద్యమానికి అంతర్జాతీయంగా సైద్ధాంతిక న్యాయబద్ధత కల్పించడమే ఆ కథనాల వ్యూహాత్మక లక్ష్యం. అభివృద్ధి కార్యకలాపాలను 'కార్పొరేట్ దోపిడీ'గాను, అంతర్గత భద్రతా చర్యలను 'రాజ్యహింస'గాను అవి చిత్రిస్తున్నాయి. దేశీయ వామపక్ష సంఘాలు, విదేశాలలోని భారతీయులతో ముడివడివున్న నెట్‌వర్క్‌లు వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా పునః క్రియాశీలం చేయడమే వాటి సంకల్పం. ఈ వాస్తవాల దృష్ట్యా ఆ కథనాలకు భారత్ ప్రతిస్పందన సంప్రదాయ భద్రతా చట్రాలను దాటి విస్తరించాలి. ఇప్పటికీ లొంగిపోని తీవ్రవాదుల కదలికలపై నిరంతర నిఘా నిర్వహిస్తూ అంతర్జాతీయంగా వ్యాప్తిలో ఉన్న తప్పుడు కథనాలకు వ్యతిరేకంగా సమాచార సమరాన్ని ముమ్మరం చేయాలి. వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి కార్యకలాపాలు సాధిస్తున్న సత్ఫలితాలను అంతర్జాతీయ చర్చా వేదికలపై నివేదించాలి. ప్రజాక్షేత్ర స్థాయిలో మావోయిస్టు హింసాత్మక కార్యకలాపాలు తగ్గుముఖం పట్టడం ఒక గణనీయమైన విజయం, సందేహం లేదు. అయితే మావోయిస్టుల పోరు వనాల నుంచి వేదికలకు-- సాయుధ పోరాటం నుంచి సమాచార సమరానికి మారింది. ఈ వాస్తవాన్ని గుర్తించి నక్సల్ ముక్త్ భారత్ పూర్వస్థితికి తిరోగమించకుండా సుస్థిరంగా ఉండేందుకు ప్రభుత్వమూ, ప్రజలూ దృఢ సంకల్పం వహించాలి.

# విద్యా వారంలో సాధించిందేమిటి?




రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి ఆరు నుంచి జూన్ పన్నెండు వరకు 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' అనే తొంభై తొమ్మిది రోజుల యాక్షన్ ప్లాన్ చేపట్టింది. రెండున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం నిర్వహించిన వివిధ అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన సమీక్ష, భవిష్యత్‌లో చేపట్టవలసిన కార్యాచరణ ఈ ప్రణాళికలో భాగం. ఇందులో విద్యారంగానికి సంబంధించి అనేక విషయాలను ప్రస్తావించారు. బోధన రంగంలో రావలసిన మార్పులు, విద్యార్థుల్లో ప్రోది చేయవలసిన సృజనాత్మకత, ఉపాధి కల్పన, ఇంటర్ డిసిప్లినరీ అధ్యయనం, యూత్ పార్లమెంట్, మోడల్ అసెంబ్లీ నిర్వహణ, అకడమిక్ సమాచారాన్ని డిజిటలైజ్ చేయడం, పేరెంట్స్--టీచర్స్ మీటింగ్స్, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సంక్షేమం మొదలైన లక్ష్యాలను ప్రభుత్వం నిర్దేశించింది. ఈ లక్ష్యాలను పరిపూర్తి చేయడానికి మే 11 నుంచి 17 వరకు ఎడ్యుకేషన్ వీక్‌ను నిర్వహించారు. అయితే మొక్కుబడిగా జరిగే అనేక సభల తీరుకు ఇదేమీ భిన్నంగా లేదు. తెలంగాణ సమాజం అక్షర జ్ఞానాన్ని ఒడిసిపట్టి ఎల్లెడలా విస్తరించాలని ఎంతగానో తపించింది. ఈ నేపథ్యంలో ఇతర సమాజాలకు ఉన్న అనుకూలతలు తెలంగాణ పొందలేకపోయింది. బ్రిటీషాంధ్రకు మద్రాస్ ప్రావిన్సు ఇచ్చిన అవకాశాల వల్ల ఆంగ్ల విద్య, పత్రికల నిర్వహణ, వ్యాపార మెళకువలు, పెట్టుబడిదారీ ఆర్థిక నమూనా, నీటి వనరు కింద రూపుదిద్దుకున్న స్థిరమైన వ్యవసాయం అనుకూలతలు అయ్యాయి. ఆర్థిక, రాజకీయ ముందుచూపు మాత్రమే కాకుండా సాంస్కృతిక వికాసం కూడా ఆంధ్ర ప్రజలలో జరిగింది. ఫలితంగా తెలంగాణ ప్రజలు ఉమ్మడి రాష్ట్రంలో విస్మరణకు గురయ్యారనే సత్యం ఆలస్యంగా బోధపడింది. కనుక అరవయ్యో దశకం చివర్లో ప్రత్యేక తెలంగాణ కావాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. తిరిగి తొంభయ్యో దశకం చివర్లో తెలంగాణ ఏర్పాటు లక్ష్యం ప్రజా ఉద్యమ రూపాన్ని తీసుకున్నది. వందేళ్ల నుంచి తెలంగాణ సమాజం నాణ్యమైన విద్య కోసం ఎదురుచూస్తున్నది. పాలకుల ప్రయోగాలకు కేంద్రంగా ఉండిన ఈ నేల పొందిన దాని కంటే కోల్పోయిందే ఎక్కువ. ప్రజల సామూహిక పోరాటం వల్ల ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో సారవంతమైన విద్యను పొందగలమనే సాంత్వనను పాలకులు ఇవ్వలేకపోతున్నారు. ఏలికలు ఒకరి మీద మరొకరు నెపం మోపుకోవడం వల్ల సమాజానికి ఒరిగేది శూన్యం. వివిధ రంగాలలో నాణ్యమైన ఫలితాలు రావాలంటే నైపుణ్యమైన మానవ వనరు ఉండాలనే ఎరుక పాలకులకు ఉంటేనే సమాంతరంగా విద్యను విస్తరించే ఆలోచనలకు పునాది పడుతుంది. దశాబ్ద కాలంలో అనుకున్న ఆకాంక్షలు నెరవేరలేదని ప్రజలు పాలకులను మార్చారు. కనుక కొత్త పాలకులు కొత్త విధానాలపై దృష్టిని కేంద్రీకరించి పనిచేయాలి. తెలంగాణలో వర్తమాన పాలకులు నాణ్యమైన విద్య ద్వారా నైపుణ్యాలను ప్రోది చేయగలమనే అవగాహన ఉన్నట్లుగా కన్పించినా, ఆ లక్ష్యం దిశగా అడుగులు పడకపోతే ఫలితం శూన్యం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు, స్కిల్ యూనివర్సిటీ రూపొందించడం, ఓయూకు వెయ్యి కోట్లు, ఉమెన్స్ యూనివర్సిటీకి 500 కోట్లు, పాలమూరు యూనివర్సిటీ మౌలిక వసతుల కల్పన కోసం నిధుల కేటాయింపు ఈ రెండేళ్లలో జరిగింది. విద్యా రంగం గురించి క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి రావలసిన మార్పుల గురించి నివేదికను రూపొందించడానికి తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేశారు. వారు విస్తృతంగా పర్యటించి పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ఉన్న పరిస్థితుల గురించి క్షేత్ర స్థాయి సమాచారాన్ని సేకరించారు. దాని ఆధారంగా నివేదికను రూపొందించి ప్రభుత్వ పెద్దలకు అందించారు. చాలా మంది విద్యార్థులలో పఠన, లేఖన నైపుణ్యాల కొరతను కమిషన్ గుర్తించింది. నైపుణ్యాలు లేని డిగ్రీలను ఉత్పత్తి చేసే కేంద్రాలుగా విద్యా సంస్థలు ఉంటే సమాజానికి నష్టం. ఏకోపాధ్యాయ పాఠశాలతో విద్యలో అనుకున్న లక్ష్యాలను చేరుకోలేమని కమిషన్ అభిప్రాయపడింది. పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయాలలో బోధించే వాళ్లు లేనప్పుడు నాణ్యమైన విద్య ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్నను కమిషన్ సమాజం ముందు ఉంచింది. ఎనభై శాతం ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ పోస్టులతో ఉన్నత విద్యలో ఏ లక్ష్యాలను చేరుకోగలం? అధ్యాపకుల నియామక ప్రక్రియ జ్ఞానం, నైపుణ్యం ఉన్న వారిని ఎంపిక చేసుకోవడానికి అనుకూలంగా లేనప్పుడు మనం పొందే ఫలితాలు కూడా నాసిరకంగానే ఉంటాయి. ఎంపికలో, పదోన్నతులు కల్పించడంలో శాస్త్రీయ, హేతుబద్ధ దృష్టి ఉండాలి. అప్పుడే అనుకున్న విద్యా లక్ష్యాలను చేరుకోగలం. ఇవన్నీ సమకూరాలంటే ప్రభుత్వానికి విద్యారంగం ప్రథమ ప్రాధాన్యంలో ఉండాలి. అలాగే బడ్జెట్ కేటాయింపుల్లో ఉదాసీన తత్వం ఉండకూడదు. గంభీర ప్రకటనలతో మార్పు రాదు, ఆచరణాత్మకతకు పూనుకోవాలి. పాఠశాలల నుంచి విశ్వవిద్యాలయాల వరకు వేగంగా మౌలిక వసతుల కల్పన మీద ప్రభుత్వం దృష్టి పెట్టాలి. బోధనకు సరిపడే ఉపాధ్యాయులను, అధ్యాపకులను నియమించాలి. విద్యాలయాల నిర్వహణకు కావలసిన నిధులను కేటాయించాలి. వృత్తి నిబద్ధతలో తలెత్తుతున్న పరిమితులను అధిగమించాలంటే పటిష్ఠమైన, చిత్తశుద్ధి కలిగిన పర్యవేక్షణ యంత్రాంగాన్ని నియమించాలి. తెలంగాణకు ఓయూ కేంద్ర బిందువు. సరాసరి రాష్ట్రంలోని ప్రతి గ్రామం నుంచి ఒక విద్యార్థి ఇక్కడ చదువుతుంటారు. కనుక దీనికి కేటాయించే నిధులు తెలంగాణ అభివృద్ధిలో భాగమని పాలకులు భావించాలి. ఓయూ అభివృద్ధికి వెయ్యి కోట్లు కేటాయించి ఆరు నెలలు అవుతోంది. ఇప్పటివరకు ఆ పనులు ప్రారంభానికి నోచుకోలేదు. ఇక్కడ ఖాళీగా ఉన్న వెయ్యి ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి మీనమేషాలు లెక్కిస్తే నాణ్యమైన విద్య అందని ద్రాక్ష అవుతుంది. రెండేళ్ల నుంచి యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు నత్తనడకలో ఉంది. ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రి కూడా కావడం వల్ల ఆయన చొరవ చూపాలి. లక్షలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించిన, అందిస్తున్న గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. విస్మరణకు గురైన వర్గాల పిల్లలు చదువుకునే సంస్థలు ప్రభుత్వ విస్మరణకు గురికాకూడదనే ఎరుక ఏలికకు ఉండాలి. ఎడ్యుకేషన్ వీక్ నిర్దేశించుకున్న లక్ష్యాలు సాకారం కావాలంటే సభల కంటే చిత్తశుద్ధితో కూడిన కార్యాచరణకు ప్రభుత్వం పూనుకోవడానికి తెలంగాణ పౌరసమాజం జోక్యం విధిగా ఉండాలి.

# అందుకే తెలంగాణపె కుట్రలు



మరొక్కసారి 1953-56 నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి. అప్పటికి ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి రెండున్నరేండ్లు పూర్తయ్యాయి. తమకంటూ ఒక రాజధానిని ఏర్పాటు చేసుకోలేని ఆ ప్రాంత నాయకత్వం ఎలా బతకాలా అని అల్లాడిపోయింది. రెండున్నరేండ్ల ముందు వరకు మద్రాసు ప్రెసిడెన్సీలో భాగంగా అక్కడి ఆదాయంతో ఇక్కడి ఆదాయాన్ని కలుపుకొని నెట్టుకొచ్చారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత సొంతంగా పరిపాలించుకోవడం చేతకాలేదో, లేక మరే కారణమో తెలియదు కానీ.. రాజధానిని నిర్మించుకోకుండా మద్రాసులో కొన్ని కార్యాలయాలను ఉంచుకొని, కర్నూల్‌లో కొన్ని గుడారాలలో కార్యాలయాలతో కాలం వెల్లదీశారు. సరిగ్గా ఇప్పుడు అదే ఆంధ్ర రాష్ట్రం మరోసారి ఆంధ్రప్రదేశ్ పేరుతో ప్రత్యేకంగా ఏర్పడి పుష్కర కాలం గడిచినా నాటి పరిస్థితులనే ఎదుర్కొంటున్నది. 1956కు ముందు సొంతరాష్ట్రంగా, సొంత ఆదాయం, మిగులు బడ్జెట్‌తో విలసిల్లిన తెలంగాణ.. ఇప్పుడు నిరంతర పోరాటం చేసి సంకెళ్లు తెంచుకొని మరోసారి తన కాళ్ల మీద తాను నిలబడటానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఏపీకి మాత్రం మళ్లీ అవే రోజులను ప్రతిబింబిస్తున్నది. అప్పుడు రెండున్నరేండ్లు.. ఇప్పుడు పన్నెండేండ్లు. రాజధానిని సంపూర్ణంగా ఏర్పాటు చేసుకోలేదు. అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్తూనే ఉన్నారు. సచివాలయం, వివిధ శాఖల కార్యాలయాలు, అసెంబ్లీలు అన్నీ తాత్కాలికమేనని అంటున్నారు (కర్నూలు గుడారాల మాదిరిగా). ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు పన్నెండేండ్ల తర్వాత కూడా తెలంగాణలోనే నివాసముంటున్నారు. నాడు మద్రాసులో ఎట్లా ఉండేవారో.. ఇప్పుడూ అట్లాగే కదలకుండా మఠం వేసుకొని ఉండిపోయారు. అప్పుడు ఒకరి తర్వాత ఒకరు విశాలాంధ్ర పాట అందుకున్నారు.. రాగాలు పోయారు. నాడు 'హైదరాబాద్‌తో మనం వెళ్లి కలిస్తే.. మన సమస్యలన్నీ పరిష్కారమవుతాయి. దీన్ని సాధించే మార్గాలను అన్వేషించాలి' అంటూ టంగుటూరి ప్రకాశం పంతులు మాట్లాడారు. 'మనకు రాజధానికి కావాల్సిన వనరులున్న నగరం ఒక్కటి కూడా లేదు.. గత రెండు సంవత్సరాలలో మనం చాలా సమస్యలు ఎదుర్కొన్నాం. ఫజల్ అలీ కమిషన్ మాట విని మరో ఐదేండ్లు ఆగితే.. మనం తీవ్రమైన సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కర్నూలు అసెంబ్లీలో నీలం సంజీవరెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పుడు కూడా మళ్లీ సరిగ్గా అవే తరహా స్వరాలు మొదలయ్యాయి. ఈసారి జాతీయ వాదం ముసుగులో తెలంగాణ అస్తిత్వంపై దాడి మొదలైంది. ఈ రకంగా మళ్లీ ఆంధ్ర స్వరాలు మరొక్కసారి తెలంగాణ గడ్డపై రెచ్చిపోతున్నాయంటేనే దాని వెనుక లోతైన కుట్ర వాసన గుప్పుమంటున్నది. తమ రాష్ట్రాన్ని తాము అభివృద్ధి చేసుకోలేక, మళ్లీ తెలంగాణను లేదా హైదరాబాద్‌ను లాక్కోవడానికి పన్నుతున్న పన్నాగాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం రోజున వలస పక్షి ఒకటి వచ్చి కావు కావుమని అరచిపోయింది. అంతకుముందు పది రోజులుగా తెలంగాణలో ఓ సీనియర్ జర్నలిస్ట్ చేసిన ఒక వ్యాఖ్యను పట్టుకొని మొత్తం తెలంగాణ వైపు రాజకీయాన్ని అనూహ్యంగా తిప్పేశారు. తెలంగాణ అస్తిత్వంపై విరుచుకుపడ్డారు. తెలంగాణను వ్యతిరేకించిన రోశయ్య, తెలంగాణకు ద్రోహం చేసిన ఎన్టీఆర్ లాంటి నేతల విగ్రహాలను స్థాపించడం ద్వారా మళ్లీ తెలంగాణ గాయాలను రేపుతున్నారు. అదేమని ప్రశ్నించగానే తెలుగుజాతి పాట మళ్లీ మొదలు పెడుతున్నారు. తెలంగాణేతర నాయకత్వానికి ఒక విచిత్రమైన లక్షణం ఉన్నట్టు కనిపిస్తుంది. మొదట్నుంచీ కూడా అక్కడి నాయకత్వ పోకడను గమనిస్తే అది సులువుగానే అర్థమవుతుంది. ఆ నాయకులు ఒక రకమైన సూపర్ సుపీరియర్ కాంప్లెక్సిటీతో ఉంటారు. సొంతంగా తమను తాము పరిపాలించుకోవడం చేతనైనట్టు కనిపించదు. ఆనాడైనా, ఈనాడైనా జాగ్రత్తగా గమనిస్తే వాళ్లు విఫల నేతలని మనకు అర్థమవుతుంది. తమ ప్రాంతంలో అభివృద్ధి ఎందుకు చేసుకోలేరో.. లేక చేతకాదో అర్థం కాదు. నాడు మద్రాసులో పెట్టుబడి పెట్టి, మద్రాసును మేమే అభివృద్ధి చేశామన్నారు. తర్వాత హైదరాబాద్ కలిస్తే చాలు మొర్రో అని వచ్చి కలిశారు. తీరా కలిశాక హైదరాబాద్ మా దయాదాక్షిణ్యాలపై బతుకుతుంది.. మేం వచ్చి పెట్టుబడులు పెడితేనే తెలంగాణ బతుకుతున్నారు. ఈ అనేవాళ్లే.. తమ సొంత ప్రాంతా ల్లో మాత్రం ఎందుకు ఇవే పెట్టుబడులు పెట్టరు? తమ ప్రాంతంలో సొంతంగా రెండు భవనాలు కట్టుకొని పరిపాలను ఎందుకు చేసుకోరు? తెలంగాణ రావడానికి అడ్డం, నిలువు పడుకున్న నాయకుడు.. రాష్ట్రం వచ్చిన నాటి నుంచి కూడా తెలంగాణను విఫలం చేయడానికి కుట్రలు పన్నాడు. ప్రభుత్వాన్ని కూల్చడానికి పెద్ద ఎత్తున డబ్బులు కుమ్మరించాడు. విద్యుత్తు రాకుండా అడ్డుకున్నాడు. ఢిల్లీ పార్టీతో కుమ్మక్కై సైలెంట్‌గా సీలేరు కొట్టేశాడు. ఏడు మండలాలు ఎత్తుకుపోయాడు. ఇవన్నీ తీసుకొనిపోయి ఏదైనా తన ప్రాంతం అభివృద్ధి కోసం పనిచేశాడా అంటే అదీ లేదు. హైదరాబాద్ చూరు పట్టుకొని వేళ్లాడుతూ.. అవకాశం వచ్చినప్పుడల్లా తెలంగాణపై విషం చిమ్ముతూనే ఉన్నడు. రాష్ట్ర విభజనను ఉద్దేశించి 'తల్లిని చంపి బిడ్డను వేరు చేశారు' అని ఓ పెద్దమనిషి అన్నాడు. ఇంకొ నాయకుడు దేశ విభజనతో పోల్చాడు. మరో నాయకుడు వచ్చి మీ అయ్య జాగీరా అన్నాడు. వీటన్నింటి వెనుకా కచ్చితంగా కుట్ర ఉన్నది. తెలంగాణను, హైదరాబాద్‌ను తిరిగి లాక్కొనే బలమైన దురుద్దేశం ఉన్నట్టు అనిపిస్తున్నది. ఆంధ్రుల విగ్రహాలను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడం తెలంగాణపై సాంస్కృతిక ఆధిపత్యానికి మరోసారి కుట్ర జరుగుతుందనడానికి నిదర్శనం. ఆంధ్రప్రదేశ్ స్వీయ పాలనలో విఫలం కావడంతో అక్కడి నేతలు తిరిగి హైదరాబాద్ వైపు చూడటం మొదలైంది. ఏపీ పాలకులు తెలంగాణలోనే నివాసం ఉండటం, తెలంగాణ వ్యతిరేక వ్యాఖ్యలు.. తూలనాడే మాటల వెనుక తీవ్రమైన కుట్రకోణాన్ని పసిగట్టకపోతే.. మరోసారి తెలంగాణను కోల్పోయే ప్రమాదమున్నది. ఎందుకంటే, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీ సభ్యుడే మరో జెండా పట్టుకొని తెలంగాణలో ముఖ్యనేతగా ఉన్నాడు. తెలంగాణ అంటే పడని పార్టీ కేంద్రంలో అధికారంలో ఉన్నది. ఈ క్రమంలో ఎలాంటి దుస్సాహసానికైనా ఒడిగట్టే ప్రమాదం ఉన్నది. దీన్ని తెలంగాణ ప్రజలంతా ఒక్కటిగా అడ్డుకోవడమే తక్షణ కర్తవ్యం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

16సంవత్సరాల తర్వాత కలుసుకున్న జెడ్పీహెచ్ఎస్ తాండూర్ జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు



**బెల్లంపల్లి,జూన్07(సూర్యరేఖ)** తాండూర్ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో 2010 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.16సంవత్సరాల అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు.ఈ సందర్భంగా బాల్య స్నేహితులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు.పాఠశాలలో గడిపిన ఆనంద క్షణాలు, ఉపాధ్యాయుల బోధనలు,సహచర విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని నెమరు వేసుకుంటూ తమ జీవిత ప్రయాణాలను పరస్పరం పంచుకున్నారు.ప్రస్తుతం వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు16సంవత్సరాల తర్వాత మళ్లీ ఒకేచోట కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని,ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు స్నేహ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.

## ఇండియన్ ఆర్మీకి ఎంపికైన విజయ్‌కు మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రగతి శ్రీపాల్ రెడ్డి అభినందనలు..




**మరిపెడ,జూన్07(సూర్యరేఖ)** ఇండియన్ ఆర్మీకి ఎంపికైన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులోని ఈదులవాగు తండాకు చెందిన బానోతు బాల కుమారుడు విజయ్ ను ఆదివారం మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ...దేశ సేవకు ఎంపిక కావడం విజయ్ కుటుంబానికే కాకుండా ఈదులవాగు తండా,మరిపెడ పట్టణ ప్రజలకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు.కష్టపడి చదివి,పట్టుదలతో శిక్షణ పొంది ఇండియన్ ఆర్మీలో స్థానం సంపాదించడం యువతకు ఆదర్శమని అన్నారు.ఆయన విజయం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.విజయ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించి,దేశానికి విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ...తన విజయానికి తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే కారణమని తెలిపారు.చిన్నప్పటి నుంచే దేశ సేవ చేయాలనే లక్ష్యంతో కృషి చేశానని,ఆ లక్ష్యం నెరవేరడం ఆనందంగా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నేత మేకల మధుసూదన్ రెడ్డి హౌస్ అరెస్ట్..



**ఉప్పల్,జూన్07 (సూర్యరేఖ)**ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేకల మధుసూదన్ రెడ్డిని హౌస్ అరెస్ట్ చేయడాన్ని స్థానికులు తీవ్రంగా ఖండించారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో హెచ్ఎండీఏ రైతులకు ఇచ్చిన హామీలు, ఉప్పల్ భగాయత్ నివాసితుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ చర్యకు దిగినట్లు వారు ఆరోపించారు.ఉప్పల్ భగాయత్ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేయాలని భగాయత్ రైతులు నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే హెచ్ఎండిఏ చేపట్టాల్సిన పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని తామనుకున్నామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించకుండా అరెస్టు చేస్తే ఇది ప్రజాస్వామ్య దేశమా అని ఆయన ప్రశ్నించారు.ప్రజాపాలనలో పోలీస్‌ల పహారాలు, నిర్బంధాలు ఎందుకని ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై అంక్షలు ఎందుకని నిలదీశారు.మూడు సంవత్సరాల పాలనకే ఇంత అభద్రతాభావమా..ఇంతటి అరాచకమా.?అని మండిపడ్డారు.

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉట్నూర్ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జదవ్





**ఉట్నూర్,జూన్07(సూర్యరేఖ)** ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సమక్షంలో ఆదివారం ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అనిత శ్రీనివాస్ జదవ్,వార్డు సభ్యులు పందిరి భీమన్న,లు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అనిత శ్రీనివాస్ జాదవ్ మాట్లాడుతూ...అధికార పార్టీ చేస్తున్న కార్యక్రమాలకు మరియు ఎమ్మెల్యే నియోజకవర్గాన్ని చేస్తున్న అభివృద్ధికి ఆకర్షులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు.గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు.పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఉట్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు,ను

ఉట్నూర్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం..



**ఉట్నూర్,జూన్07(సూర్యరేఖ)** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉట్నూర్ ప్రాజెక్ట్ అధికారి మంద మకరందు,కు ఉట్నూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ జగన్ నాయక్, ఉపాధ్యక్షులు వసంతరావు జెవంత రావు,జనరల్ సెక్రెటరీ కూడలి అశోక్,జాయింట్ సెక్రెటరీ సీనియర్ న్యాయవాదులు బాపురెడ్డి జమీర్ ఖాన్,లచ్చన్న, చింతలగిరి పెందూరు ప్రభాకర్,లక్ష్మీనారాయణ నాతరి రాజ,లు ఆదివారం ఆయనకు మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సన్మానించారు.

## జన్నారం ఐటిఐ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన రమేష్

పలు ఆరోపణలతో తాను వచ్చిన గూటికి తిరిగి వెళ్ళిన బండి రాములు
అతడు వచ్చిన తర్వాతనే జన్నారం ఐటిఐ కళాశాలలో అవకతవకలు..
విద్యార్థినిలు కళాశాలలో చేరడానికి భయపడ్డ వైనం..
ఓ కంప్యూటర్ ఆపరేటర్ తో కలిసి అవినీతి అక్రమాలకు పాలుపడ్డట్టు ఆరోపణలు..



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జూన్07(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా జన్నారం మండలం గత ఐటిఐ ప్రిన్సిపాల్ బండి రాములు సొంతగూడు సిరిసిల్లకు బదిలీ అయ్యారు.అతని స్థానంలో మంచిర్యాల ఐటిఐ కాలలో ఇన్చార్జి ప్రిన్సిపల్ గా విధులు నిర్వర్తించిన రమేష్ ను జన్నారం ఐటిఐ కళాశాలలో ఏ.టి.సి సెంటర్ ఇంచార్జీ ప్రిన్సిపాల్ గా అధికారులు ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం రమేష్ భాధ్యతలు చేపట్టారు.గతంలో ఇక్కడ పనిచేసిన బండి రాములు ఓకంప్యూటర్ ఆపరేటర్ తో కలిసి అక్రమాలకు పాల్పడ్డట్టు పత్రికలలో వార్థలు రావడంతో కళాశాలలో ఆడపిల్లలు చేరటానికి భయపడ్డట్టు బహిరంగంగా విమర్శలు వచ్చాయి. అందుకే జన్నారం ఏటిసి,ఐటిఐ కళాశాలలో అడ్మిషన్ ఫుల్ అటెండెన్స్ నిల్ గా మారినట్టు అతనిపై ఆరోపణాలు ఉన్నాయి.

## పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం..

ఎమ్మెల్యే డా.మట్టా రాగమయిదయానంద్




**ఖమ్మం,జూన్07(సూర్యరేఖ)**తల్లాడ మండలంలోని తెలగవరం గ్రామంలో నిర్మించిన రెండు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయిదయానంద్ ఆదివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన నిరుపేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు కృషి చేస్తోందన్నారు.ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన నివాసం అవసరమని, అందుకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తల్లాడ మండలంలో భారీ కాన్వాయ్‌తో పర్యటిస్తున్న ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి,మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ,గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## "ఫిట్ ఇండియా మూవ్‌మెంట్" సైక్లింగ్ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,జూన్07(సూర్యరేఖ)**ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆదివారం కామారెడ్డి పట్టణంలో "హరిత భవిష్యత్తు కోసం సైక్లింగ్"అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఫిట్ ఇండియా మూవ్‌మెంట్ సైక్లింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జెండా ఊపి ప్రారంభించారు.భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వశాఖ సహకారంతో ఫిట్ ఇండియా ఉద్యమం కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవడం, పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే సైక్లింగ్‌ను ప్రజల్లో ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని కలెక్టర్ తెలిపారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...సైక్లింగ్ అనేది ఆరోగ్యానికి ఎంతో మేలు చేయడమే కాకుండా కాలుష్య నియంత్రణకు కూడా దోహదపడుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో సైక్లింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజంతో పాటు పచ్చని పర్యావరణాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. దేశవ్యాప్తంగా ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.యువత,విద్యార్థులు, క్రీడాకారులు ,ప్రభుత్వ అధికారులు,వివిధ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ సైక్లింగ్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్.వి గిరి,డైసో వెంకటేశ్వర్లు,దృడో దామోదర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు,క్రీడా సంఘాల సభ్యులు,యువత,తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంటు సభ్యునికి సన్మానం..



**కామారెడ్డి,జూన్07(సూర్యరేఖ)**జహీరాబాద్ పార్లమెంటు సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ సలహాదారులు షబ్బీర్ అలీ తోపాటు కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ ఆదివారం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ డీసీసీ చైర్మన్ రెడ్డినాయక్ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని రెడ్డి నాయక్ అన్నారు.

# పచ్చిరొట్ట సాగుతో భూసారం పెరుగు..

**పచ్చిరొట్ట ఎరువులతో భూమికి సత్తువ.. తక్కువ పెట్టుబడితో అధిక దిగబడులు..**

**సేంద్రియ పదార్థాలతో సూక్ష్మజీవులు వృద్ధి.. రసాయన ఎరువులతో భూసారం కోల్పోయే ప్రమాదం..**

**జీలుగు,జనుము సాగుతో భూమి సారవంతం.. పచ్చిరొట్టతో భూసారం మెండు:ఇంచార్జి ఏడిఏ శ్రీదేవి**

**రైతులకు అందుబాటులో జీలుగ,జనుము విత్తనాలు.. ఏఓ వీరాసింగ్**







**మరిపెడ,జూన్ 07(సూర్యరేఖ)**వానాకాలం పంటల సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు.మెరుగైన దిగుబడులు సాధించాలనే ఆరాటంతో రైతులు రసాయన ఎరువులను విచ్చలవిడిగా వాడుతున్నారు.ఆధునిక వ్యవసాయంలో ఇవి తాత్కాలికంగా లాభాలను తెచ్చిపెడుతున్నట్లు అనిపించినా దీర్ఘకాలంలో భూమికి కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తున్నాయి .ఆధునిక వ్యవసాయంలో రైతులకు లాభాలు తెచ్చిపెడుతుందని నమ్ముతున్నా భూమికి తీరని నష్టం వాటిల్లుతోంది.ఇందుకు ప్రత్యామ్నాయంగా సహజమైన పచ్చిరొట్ట ఎరువులు సాగులో వాడడం ద్వారా భూసారాన్ని పెంపొందించు కోవడమే కాకుండా తమ పెట్టుబడులు తగ్గించుకునే వీలుంటుందని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.

**జీలుగ సాగు..**

జీలుగ విత్తనాలు భూమిలో చల్లిన రోజు నుంచి 25 -30రోజుల్లో ఏపుగా పెరుగుతుంది. ఎకరానికి10 నుండి12కిలోల విత్తనాలు అవసరం.దుక్కిలో20 నుండి 30కిలోల యూరియా వేసి ఆపై విత్తనాలను చల్లుకోవాలి.మొక్కలు బాగా పెరిగేందుకు క్రమ పద్ధతిలో నీటి తడులు ఇవ్వాలి.25నుండి30 రోజులకు మొక్క ఏపుగా పెరుగుతుంది,పూత దశకు చేరుకుంటుంది.ఆ సమయంలో మొక్కలను మొదల వద్ద కత్తిరించాలి లేదా రోటవేటర్ సహాయంతో కలియదున్నాలి,దున్నిన తర్వాత 100కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ దుక్కిలో వెయ్యాలి.సూపర్ ఫాస్పేట్ వల్ల మొక్కల అవశేషాలు బాగా కుళ్ళి పచ్చిరొట్ట ఎరువులు తయారవుతాయి. పచ్చిరొట్ట ఎరువుల ఉపయోగాలు... పచ్చిరొట్ట పైర్లను పొలంలోనే కలియదున్నడం వల్ల సూక్ష్మజీవులు అధికంగా వృద్ధి చెందుతాయి.భూసారం పెరుగుతుంది.భూమిని గుల్లపరిచి నీటి నిల్వ సామర్థ్యం అధికం అవుతుంది.భూమిలో లభ్యంకాని రూపంలో ఉండే అనేక పోషకాలను లభ్యరూపంలోకి మారుస్తాయి.పచ్చిరొట్ట పైర్లు పువ్వు జాతి మొక్కలకు చెందినవి.కాబట్టి గాలిలోని నత్రజనిని పీల్చుకొని స్థిరీకరిస్తాయి .రైబోజియం అనే బ్యాక్టీరియా గాలిలోని నత్రజనిని మొక్క వేర్లలోని బొడిపెలలో నిల్వచేసి ఎకరానికి 25నుంచి 50కేజీల నత్రజనిని అందిస్తాయి.రసాయన ఎరువులు ఉపయోగించడానికి బదులుగా పచ్చిరొట్ట సాగు చేస్తే ఎన్నో విధాలుగా ఉపయోగకరంగా ఉంటుంది. తుంగ,గరిక లాంటి గడ్డి మొక్కల పెరుగుదలను పచ్చిరొట్ట ఎరువులు అడ్డుకుంటాయి.నేలలో కరగని మూలకాలనూ కరిగించి పంటకు అనుకూలంగా మార్చుతాయి.

**పచ్చిరొట్టతో భూసారం మెండు..**

ఇంచార్జి ఏడిఏ శ్రీదేవి, మరిపెడ పచ్చిరొట్టతో వ్యవసాయ భూమి సారవంతంగా తయారు అవుతుంది.గ్రామాల్లోని రైతులు పచ్చిరొట్ట సాగుపై దృష్టి సారించాలి.కలుపు మొక్కలను నివారించడానికి,భూసారం పెరగడానికి రైతులు విధిగా పచ్చిరొట్ట సాగు చేయాలి.పచ్చిరొట్ట వల్ల పశువుల పేడ కంటే పది రెట్లు ఎక్కువ భూమి సారవంతమై ఎరువుల వాడకం తగ్గుతుంది.రసాయనిక ఎరువుల వాడకం తగ్గడంతో ఆరోగ్యకర ఉత్పత్తులను సాధించవచ్చు.అందుబాటులో విత్తనాలు. .ఏఓ వీరాసింగ్,మరిపెడ వరిసాగు చేసే రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయి.జీలుగు విత్తనాలు 30కిలోల బస్తా ధర రూ.4,905 కాగా,50 శాతం సబ్సిడీతో రైతులు రూ.2,452.50 మాత్రమే చెల్లించాలన్నారు.అలాగే జనుము విత్తనాలు 40 కిలోల బస్తా ధర రూ.6,220 ఉండగా,రైతు రూ.3,110లు చెల్లించాలన్నారు.కొనుగోలు చేసిన రైతులు పచ్చిరొట్ట విత్తనాలను పొలంలో దుక్కులు దున్ని వేసుకోవాలి.40 రోజుల తర్వాత భూమిలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుంది.రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులను ప్రోత్సహించేందుకే పచ్చిరొట్ట విత్తనాలను 50శాతం సబ్సిడీతో సరఫరా చేస్తున్నాం.రైతులు ప్రధాన పంట వేసే ముందు పచ్చిరొట్ట ఎరువులు సాగు చేయడంతో భూమి సారవంతమవుతుంది.రైతులు పట్టాపాస్ పుస్తకం, ఆధార్‌కార్డుతో వచ్చి సబ్సిడీపై విత్తనాలు తీసుకోవాలి.అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి.పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం వల్ల తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభం పొందవచ్చు.

## ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల్లో ప్రతిభా పురస్కారం అందుకున్న ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ మౌలాలి



**ఖమ్మం,జూన్07(సూర్యరేఖ)** శ్రీకళావేదిక ఆధ్వర్యంలో జూన్ 6,7తేదీలలో నిర్వహించిన 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు అత్యంత వైభవంగా,సాహిత్య సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా ఘనంగా జరిగాయి. తెలుగు రాష్ట్రాలతో పాటు అమెరికా,కువైట్ తదితర దేశాల నుండి విచ్చేసిన కవులు,రచయితలు, కళాకారులు,భాషాభిమానులతో సభలు సాహిత్య సుగంధాలను వెదజల్లాయి.ఈ మహాసభలలో ఖమ్మం జిల్లా పెరువంచ జెడ్.పి.హెచ్.ఎస్. ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ మౌలాలి పాల్గొని "మానవత్వ దీప్తి మౌనమవుతున్న వేళ--యుగానికి మేల్కొలుపు"అనే కవితను సభా వేదికపై ఆలపించి విశేష ఆదరణ పొందారు.నేటి సమాజంలో క్రమంగా కనుమరుగవుతున్న మానవీయ విలువలను, కరుణను,ప్రేమను,సహనాన్ని, సామాజిక బాధ్యతను ప్రతిబింబిస్తూ ఆయన వినిపించిన కవిత సభికులను విశేషంగా ఆకట్టుకుంది.ప్రాచీన తెలుగు సాహిత్యానికి చిరస్మరణీయులైన శ్రీనత కంచెర్ల గోపన్న(భద్రాచల రామదాసు),మొల్ల,కాసుల పురుషోత్తమ కవి వంటి మహనీయ కవుల వారసులు,ఆధునిక కవులు, రచయితలు, కళాకారులు,సాహితీవేత్తలు పాల్గొన్న సభలో మొహమ్మద్ మౌలాలి తన కవితను వినిపించి వారి ప్రశంసలను అందుకున్నారు.ఆయన కవితలో ప్రతిధ్వనించిన మానవతా సందేశం,సామాజిక చైతన్యం,విలువల పరిరక్షణ అవసరాన్ని పలువురు సాహితీ ప్రముఖులు కొనియాడారు.తెలుగు భాషా వైభవాన్ని,సంస్కృతిక గొప్పతనాన్ని,మానవీయ విలువల ఆవశ్యకతను ప్రపంచవేదికపై చాటిచెప్పిన ఆయన కవితకు సభలోని ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.అక్షరాలకు ఆభరణమై, సాహిత్య సౌరభాలను వెదజల్లిన ఈకవితను గుర్తించిన మహాసభల నిర్వాహకులు మొహమ్మద్ మౌలాలిని "ప్రతిభా పురస్కారం",జ్ఞాపిక మరియు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మహాసభల ముఖ్యఅతిథులైన,కె.వి.వి సత్యనారాయణ రాజు,ఈశ్వరి భూషణం మరియు ప్రతాప్ తదితరులు మొహమ్మద్ మౌలాలి సాహిత్య సేవలను అభినందించారు.ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలు,తెలుగుభాషా సంస్కృతుల పరిరక్షణకు,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారిని ఒకే సాహిత్య వేదికపై సమైక్యం చేయడానికి, భావితరాలకు తెలుగు భాషా గొప్పతనాన్ని అందించడానికి దోహదప డుతున్నాయని వక్తలు పేర్కొన్నారు.ప్రతిభకు పురస్కారం లభించడం గౌరవమైతే,మానవత్వాన్ని మేల్కొలిపే కవితకు లభించిన గుర్తింపు సాహిత్యానికి దక్కిన గౌరవంగా నిలుస్తుంది.మొహమ్మద్ మౌలాలికి లభించిన ఈ ప్రతిభా పురస్కారం ఖమ్మం జిల్లా సాహిత్య రంగానికే గర్వకారణంగా నిలిచింది.

## కొమ్ము బుచ్చమ్మ కుటుంబానికి ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ పరామర్శ..



**మరిపెడ,జూన్07(సూర్యరేఖ)**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం తానంచర్ల గ్రామానికి చెందిన కొమ్ము బుచ్చమ్మ ఇటీవల మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ ఆదివారం పరామర్శించారు. బుచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఆమె ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. బుచ్చమ్మ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే వెంట సర్పంచ్ కొమ్ము అశోక్,కాంగ్రెస్ నాయకులు రామసహాయం రఘునందన్ రెడ్డి,వసంశెట్టి రమేష్, నాయకులు ,కార్యకర్తలు, గ్రామ పెద్దలు,యువకులు తదితరులు ఉన్నారు.కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## హైడ్రా ప్రజావాణికి మరో రెండు వారాల విరామం..

**జూన్ 22నుంచి హైడ్రా ప్రజావాణి కార్యక్రమం యథాతథం..**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**



**హైదరాబాద్,జూన్07(సూర్యరేఖ)** ప్రతి సోమవారం నిర్వహించే హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 8,15వ తేదీల్లో రద్దు చేసినట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పెండింగులో ఉన్న ఫిర్యాదులు క్లియర్ చేసే క్రమంలో మే11నుంచి నాలుగు సోమవారాలు ప్రజావాణికి విరామం ఇచ్చిన సంగతి తెలిసిందే.ఈనెల 8న ప్రజావాణి పునఃప్రారంభం కావాల్సి ఉండగా...ఇంకా ముఖ్యమైన ఫిర్యాదులను పరిష్కరించాల్సి ఉన్నందున గడువును మరో రెండు వారాలు పొడిగించినట్లు తెలిపారు.జూన్ 22నుంచి హైడ్రా ప్రజావాణి కార్యక్రమం యథాతథంగా కొనసాగు తుందని పేర్కొన్నారు.

## హజ్ యాత్రికులకి స్వాగతం పలికిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ బృందం..



**నాంపల్లి,హైదరాబాద్,జూన్07(సూర్యరేఖ)**పవిత్ర హజ్ యాత్ర ముగించు కొని తిరిగి వచ్చిన తరువాత కార్వాన్ నియోజకవర్గం ఏఐఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఏఐఎంఐఎం కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ తో పాటు పార్టీ సభ్యులు,శ్రేయోభిలాషులు పార్టీ మద్దతుదారులు షేక్ జాకీ,మహ్మద్ అలీముద్దీన్,మహమ్మద్ అబ్బాస్ హుస్సేన్,మహ్మద్ ఆజం,షేక్ హమెద్,అబ్దుల్ రెహమాన్,ఉస్మాన్ పటేల్,మహ్మద్ కలీముద్దీన్, మక్బూల్ భాయ్,లకీ స్వాగతం పలికి,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## లింగాపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ సురేష్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానం..




**లింగాపూర్,జూన్07(సూర్యరేఖ)**లింగాపూర్ ఎస్సైగా విధులు నిర్వహించిన గంగన్న బదిలీపై రామగుండం వెళ్లడంతో ఆయన స్థానంలో నూతన ఎస్సైగా సిహెచ్ సురేష్ బాధ్యతలు చేపట్టారు.ఆదివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు జాదవ్ గణపతి నాయక్ నూతన ఎస్సై సిహెచ్ సురేష్,ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.లింగాపూర్ మండల ప్రజలకు శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా పోలీస్ శాఖ ద్వారా మంచి సేవలు అందిస్తానని ఎస్సై పేర్కొన్నారు.ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ఉప్పల్ బిఆర్ఎస్ లో అసంతృప్తి సెగలు...

**బండారి లక్ష్మారెడ్డిపై సీనియర్ నేతల విమర్శలు**

**పార్టీ శ్రేణులను పట్టించుకోవడం లేదని ఆరోపణ**

**ఉప్పల్ డివిజన్ కాంటెస్ట్ డ్ కార్పోరేటర్ అరటికాయల భాస్కర్**




**ఉప్పల్,జూన్07(సూర్యరేఖ)**ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ లో అంతర్గత విబేదాలు బయటపడ్డాయి.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులను పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ ఉప్పల్ డివిజన్ కు చెందిన నాయకులు సమావేశమై అసంతృప్తి వ్యక్తం చేశారు,ఈ సందర్భంగా ఉప్పల్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు,కాంటెస్ట్ డ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆదివారం ఎస్ఆర్.ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను నిర్లక్ష్యం చేస్తున్నారని అభివృద్ధి కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు,ఉప్పల్ 10వ డివిజన్ ను బంగారు పళ్లెంలో పెట్టి కాంగ్రెస్ పార్టీకి అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.దీంతో పార్టీ శ్రేణుల్లో నిర్లక్ష్యం పెరిగి కార్యకర్తలు పార్టీని వీడే పరిస్థితి ఏర్పడు తోందని ఆందోళన వ్యక్తం చేశారు.పార్టీ అధిష్టానం నిర్ణయాలను ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని ఉప్పల్లో నెలకొన్న పరిస్థితులపై వెంటనే జోక్యం చేసుకొని తగిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఎమ్మెల్యే వ్యవహార శైలిపై పూర్తి వివరాలను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.మేక వన్నె పులిలా ప్రవర్తిస్తూ మేక తోలు కప్పుకొని పులిలా బిఆర్ఎస్ కార్యకర్తలను హరిస్తున్నాడని,కాంగ్రెస్ అది నాయకులకు బిఆర్ఎస్ కార్యకర్తలను అంటకడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బ తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మెల్యేగా గెలిచి 3సంవత్సరాలు అయినా ఇంతవరకు డివిజన్లో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనక పోవడమే కాకుండా బిఆర్ఎస్ పార్టీని అంధకారం లోకి నెట్టుతున్నాడని ఆరోపించారు.బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ఆదేశాలను ధిక్కరిస్తు ఒంటెద్దు పోకడలతో సొంత నిర్ణయాలతో బిఆర్ఎస్ పార్టీని బలహీన పరుస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నాడు.రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఉప్పల్ డివిజన్ ఇంచార్జ్ ని ప్రకటించి కార్యకర్తలను వర్గాలుగా విభజించి కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా మారాడని కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ వెల్లడించారు.కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి జన్మదిన వేడుకలు,వర్ధంతి వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులతో చేయిస్తున్నారని అది దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు.బిఎల్అర్ ట్రస్ట్ పేరుతో ఎంబిబిఎస్ చదివే విద్యార్థులకు ఫీజు చెల్లిస్తున్న ఎమ్మెల్యే కాంగ్రెస్ మంత్రులు,మాజీ మేయర్లతో చెక్కులు ఇప్పించడం ఎంతవరకు సమంజసమని అన్నారు. తామడుగుతున్న ప్రశ్నలకు ఎమ్మెల్యే సమాధానం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో వేముల సంతోష్ రెడ్డి,కొంద్రు హనుమంతు,సోమసాని ప్రవీణ్,అన్య వెంకటేష్,వీరేష్,సత్యపాల్ రెడ్డి,వేముల వెంకట్ రెడ్డి,ఎండి జహంగీర్,యాదిరెడ్డి,వెంకటేశ్వర్ రెడ్డి,అరటికాయల వంశీ,గుండా సాయిలు,కుమార్,శ్రీనివాస్,నరేందర్, మురళి,విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు. ఉత్సాహంగా మెగా సైక్లింగ్ రైడ్.. ఆరోగ్యకరమైన జీవనశైలి,పర్యావరణ పరిరక్షణలో భాగంగా సైక్లింగ్,ను ప్రోత్సహించడమే లక్ష్యంగా 'మెగా సైక్లింగ్ రైడ్'కార్యక్రమాన్ని నిర్వహించారు.నార్సింగి వద్ద ఉన్న సైక్లింగ్ ట్రాక్లోని స్మార్ట్బైక్ హబ్ వద్ద మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు జెండా ఊపి ప్రారంభించారు.స్మార్ట్బైక్,హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్, వరల్డ్ సైక్లింగ్ అలయన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.5కే,10కే సైక్లింగ్ విభాగాల్లో 2,500 మందికి పైగా సైక్లిస్టులు,చిన్నారులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రపంచ సైకిల్‌దినోత్సవం.

**నార్సింగిలో 5కే,10కే 'మెగా సైక్లింగ్ రైడ్'**

**'మెగా సైక్లింగ్ రైడ్స్' కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన**

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు**







**నార్సింగి,జూన్07(సూర్యరేఖ)** ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఆరోగ్యకరమైన జీవనశైలి,పర్యావరణ పరిరక్షణలో భాగంగా సైక్లింగ్,ను ప్రోత్సహించడమే లక్ష్యంగా 'మెగా సైక్లింగ్ రైడ్'కార్యక్రమాన్ని నిర్వహించారు.నార్సింగి సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ సైక్లింగ్ ట్రాక్లోని స్మార్ట్బైక్ హబ్ వద్ద దీనిని ఏర్పాటు చేశారు.ఈ'మెగా సైక్లింగ్ రైడ్స్' కార్యక్రమాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు జెండా ఊపి ప్రారంభించారు. స్మార్ట్బైక్,హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్,వరల్డ్ సైక్లింగ్ అలయన్స్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.5కే,10కే సైక్లింగ్ విభాగాల్లో 2,500 మందికి పైగా సైక్లిస్టులు,చిన్నారులు,మహిళలు సైక్లింగ్ ఔత్సాహికులు ఉత్సాహంగా రైడ్ చేశారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ...ఆరోగ్యకరమైన జీవనశైలికి సైక్లింగ్ ఎంతో ఉపయోగకరమని చెప్పారు.కాలుష్య నియంత్రణతో పాటు వ్యక్తిగత ఆరోగ్యాన్ని మెరుగుపర్చడంలో సైక్లింగ్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.సైక్లింగ్‌ను నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని, ఆరోగ్యం–పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ సైకిల్ వినియోగాన్ని పెంచాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.హైదరాబాద్‌తో పాటు చండీగఢ్, న్యూఢిల్లీల్లో కూడా ఏకకాలంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.దేశవ్యాప్తంగా 5వేల మందికి పైగా సైక్లింగ్ ప్రేమికులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో భారత్? బయోటెక్ డైరెక్టర్ రాచెస్ ఎల్లా,హైదరాబాద్ బైసైక్లింగ్ క్లబ్ అధ్యక్షుడు టి.సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఏలే పార్టీకి బలమైన పునాది..

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ శిక్షణ..**

**సమీక్షా సమావేశానికి హాజరైన షబ్బీర్ అలీ**




**కామారెడ్డి,జూన్ 07(సూర్యరేఖ)** కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లు(బిఎల్ఏలు)మరియు పార్టీ కార్యకర్తల కోసం ప్రత్యేక శిక్షణ,సమీక్షా సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్,జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్, టీపీసీసీ అధికార ప్రతినిధి,బీఎల్ఏ మాస్టర్ ట్రైనర్ మేనేని రోహిత్ రావు డిసిసి అధ్యక్షులు ఏలే మల్లికార్జున్,ముఖ్యఅతిథులుగా హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ... ఓటర్ జాబితాలో సవరణలు చేయడానికి కానీ ఓటర్ లిస్టులో కొత్తవారిని చేర్చడానికి బిఎల్ఏ కు ఉన్న అధికారం,ముఖ్యమంత్రి కూడా లేదన్నారు. బీఎల్ఏ ప్రాధాన్యత.. బూత్ లెవెల్ ఏజెంట్(బిఎల్ఏలు)అనేది పార్టీకి కళ్లు, చెవులూ వంటిదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి బూత్ స్థాయి వ్యవస్థ అత్యంత కీలకమని అన్నారు.ప్రతి బీఎల్ఏ తన పరిధిలోని ఓటర్ల వివరాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు జాబితాలో తప్పులు,లోపాలు ఉంటే వెంటనే గుర్తించి సరిచేసే బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలు బలోపేతం కావాలంటే బీఎల్ఏలు నిరంతరం ప్రజలతో మమేకమై ఉండాలని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి బూత్ స్థాయి నిర్మాణమే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు.అనంతరం జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ...ఓటరు జాబితాపై అప్రమత్తత అవసరమని బిఎల్ఓలకు సూచించారు. ఎన్నికల విజయానికి బూత్ స్థాయి నిర్వహణ అత్యంత కీలకమని స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్లలకు దిశనిర్దేశం చేశారు.

## స్నేహబంధమే సేవగా మారింది..

**శ్రీనివాస్ జ్ఞాపకార్థం హెల్పింగ్ హాండ్స్ ఆర్థిక సాయం**



**మందమర్రి,జూన్07(సూర్యరేఖ)**కాలం మారినా కొన్ని బంధాలు మరింత బలపడతాయని మరోసారి నిరూపించారు. రాఘవేంద్ర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు. చిన్ననాటి స్నేహాన్ని కేవలం జ్ఞాపకంగా కాకుండా బాధ్యతగా మలచుకుని,అకాల మరణం చెందిన తమ తోటి విద్యార్థి కుటుంబానికి అండగా నిలిచారు. మందమర్రి పట్టణంలోని రాఘవేంద్ర ఉన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి10వ తరగతి వరకు కలిసి చదివిన మామిడి శ్రీనివాస్ సుమారు 7 సంవత్సరాల క్రితం అకాల మరణం చెందారు. ఆయన జ్ఞాపకార్థం ఆయన కుటుంబానికి సహాయం చేయాలనే ఉద్దేశంతో పాఠశాల పూర్వ విద్యార్థులు "హెల్పింగ్ హాండ్స్" పేరుతో ముందుకు వచ్చారు.ఈ క్రమంలో శ్రీనివాస్ కుమార్తె విద్యాభ్యాసానికి మద్దతుగా రూ.20,000 విలువైన పోస్ట్ ఆఫీస్ ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్‌ను ఏర్పాటు చేసి అప్పటి గురువులు శంకర్,రత్నం,వెంకటేశ్వర్లు చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు బాండ్ పేపర్ ను అందజేశారు.ఈ సందర్భంగా హెల్పింగ్ హాండ్స్ సభ్యులు మాట్లాడుతూ...తమ స్నేహితుడి కుటుంబానికి అండగా నిలవడం తమ నైతిక బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.చిన్ననాటి స్నేహబంధాన్ని సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి మానవతా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..

**ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్**



**జైనూర్,జూన్07(సూర్యరేఖ)**జైనూర్ మండల కేంద్రంలో ఆసిఫాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలతో కలిసి ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను జైనూర్ మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి ప్రజలకు ప్రభుత్వపథకాల గురించి వివరించారు.అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేవిధంగా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.రైతులు,యువత,మహిళల ఆకాంక్షల సాధనకు ప్రజా ప్రభుత్వం నిరంతర కృషి చేస్తుందని తెలిపారు.అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నప్రభుత్వం,దేశంలోనే ప్రత్యేకమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి షైక్ అబ్దుల్ ముఖిద్,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సుద్దాల శ్రీనివాస్,పెందోర్ ప్రకాష్,అలాగే సిర్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్రం శంకర్,జైనూర్ మండల నాయకులు దండుగుల మహేష్,యూత్ కాంగ్రెస్ జైనూర్ మండల ఉపాధ్యక్షులు కోవసిద్దేశ్వర్, లక్ష్మణ్ పటేల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలు ప్రారంభం..



**మందమర్రి,జూన్07(సూర్యరేఖ)**మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సీఈఆర్ క్లబ్‌లో ఆదివారం జిల్లాస్థాయి పెన్కాక్ సిలాట్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమాన్ని జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి,భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షు డు అక్కల రమేష్ ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ పోటీల్లో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి సుమారు100 మంది విద్యార్థి క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రమశిక్షణ,శారీరక దృఢత్వం,ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించే ఈ క్రీడపై విద్యార్థుల్లో విశేష ఆసక్తి కనిపించింది.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాలు సాధించిన క్రీడాకారులు ఈనెల 14న హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పెన్కాక్ సిలాట్ పోటీలకు అర్హత సాధించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడల అధికారి హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ...పెన్కాక్ సిలాట్ కేంద్ర ప్రభుత్వం గుర్తించిన క్రీడలలో ఒకటని తెలిపారు.ఈ క్రీడలో ప్రతిభ చూపిన క్రీడాకారులకు కేంద్ర ప్రభుత్వం నిర్వహించే కొన్ని ఉద్యోగాల్లో రిజర్వేషన్ అవకాశాలు కూడా లభించే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు క్రీడల పట్ల మరింత ఆసక్తి చూపుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని,ఇందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహం అవసరమని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పెన్కాక్ సిలాట్ జిల్లా అధ్యక్షుడు పోచంపల్లి వెంకటేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ రంగు శ్రీనివాస్,కోశాధికారి మెయిన్,ఆల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోహన్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ,మాస్టర్స్ రంగ రమేష్,రమేష్ రాజా,జెట్టి కృష్ణ,కుమార్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# అందె శకుంతలదేవి జ్ఞాపకార్థంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు..






అందె ప్రతాప్ రెడ్డి,సేవాస్ఫూర్తికి గ్రామస్తుల ప్రశంసలు..

**నిజాంపేట,జూన్07(సూర్యరేఖ)**తన జీవిత సహచరి అయిన అందె శకుంతలదేవి, జ్ఞాపకాన్ని చిరస్థాయిగా నిలబెట్టేందుకు ప్రముఖ దాత, సామాజిక సేవకుడు అందె ప్రతాప్ రెడ్డి తన స్వగ్రామమైన కాసింపూర్ గ్రామంలో రూ.37లక్షల వ్యయంతో విశాలమైన కమ్యూనిటీ భవనాన్ని నిర్మించి గ్రామ ప్రజలకు అందించారు.వ్యక్తిగత అనుబంధాన్ని సామాజిక సేవతో మేళవించిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ భవనం శుభకార్యాలు,గ్రామ సభలు,యువజన కార్యక్రమాలు,సాంస్కృతిక వేడుకలు,విద్యా సంబంధిత సమావేశాలకు ఉపయోగపడనుంది.దీంతో గ్రామ ప్రజలు ఇకపై వివిధ కార్యక్రమాల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గనుంది.సమాజానికి తిరిగి ఇవ్వాలనే తపనతో అందె ప్రతాప్ రెడ్డి,చేపట్టిన ఈ సేవా కార్యక్రమం ఆయన కుటుంబ విలువలను,గ్రామంపై ఉన్న ప్రేమను ప్రతిబింబిస్తోంది.భార్య అందె శకుంతలదేవి జ్ఞాపకార్థం నిర్మించిన ఈ భవనం కేవలం ఒక కట్టడం మాత్రమే కాదు,వారి కుటుంబం గ్రామంతో ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు,ప్రజాప్రతినిధులు,యువకులు అందె ప్రతాప్ రెడ్డి సేవాభావాన్ని కొనియాడారు.గ్రామ అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరుతూ ఆయన చేసిన ఈ మంచి పని భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక అవసరాల కోసం ఇలాంటి మౌలిక సదుపాయాల కొరత ఉన్న నేపథ్యంలో స్వంత నిధులతో కమ్యూనిటీ భవనాన్ని నిర్మించడం గొప్ప విషయమని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.సమాజ హితం కోసం వ్యక్తిగత స్థాయిలో ముందుకు వచ్చి సేవ చేయాలనే ఆలోచనకు అందె ప్రతాప్ రెడ్డి నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కనకరాజు,ఉపసర్పంచ్ రమేష్,కల్వకుంట గ్రామ సర్పంచ్ అందె కొండల్ రెడ్డి,బాలాజీ అమైన్స్ ప్రతినిధి నరేందర్ రెడ్డి,వార్డు సభ్యులు నవీన్,గ్రామస్తులు పెద్ద నారాగౌడ్,చిన్ననారాగౌడ్, నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆహార భద్రతా నిబంధనలు పాటించాలి..





జిల్లా ఆహార భద్రత అధికారి జి.మహేష్

**మంచిర్యాల,జూన్07(సూర్యరేఖ)**జిల్లాలోని హోటళ్ళు,స్వీట్ షాపులు,బేకరీ, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఆహార సంబంధిత వ్యాపార నిర్వహకులు ఆహార భద్రతా నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఆహార భద్రతశాఖ అధికారి జి.మహేష్ సూచించారు.ప్రపంచ ఆహారభద్రత దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని నార్త్ ఇన్ హోటల్ లో హోటళ్ళు,స్వీట్ షాపులు, బేకరీ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ఆహార భద్రతశాఖ డిజిగ్నేటెడ్ అధికారి బి.వాసురామ్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి మాట్లాడుతూ...ఆహార సంబంధిత వ్యాపారం చేసే వారందరూ భద్రత నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఆహార ఉత్పత్తులను తయారు చేయకూడదని,ఆహార ఉత్పత్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తాజా నిత్యావసర సరుకుల ను వినియోగించాలని తెలిపారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడం జరిగిందని,ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని సూచించారు. ఆహార భద్రతశాఖ ఆధ్వర్యంలో సంస్థల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 65మంది ఎఫ్ బిఓలు,జిల్లా కేంద్రంలోని హోటళ్ళు,స్వీట్ షాపులు,బేకరీ,ఫాస్ట్ ఫుడ్ సెంటర్ల నిర్వాహకులు పాల్గొన్నారు.


## చేపప్రసాదం పంపిణీ పురస్కరించుకొని

# నాంపల్లిలో ట్రాఫిక్ ఆంక్షలు..




**నాంపల్లి,హైదరాబాద్,జూన్ 7 (సూర్య రేఖ)** నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చేపప్రసాదం పంపిణీ హైదరాబాద్లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్లో నిర్వహించే 'చేప ప్రసాదం'పంపిణీ కార్యక్రమం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు భారీ ఆంక్షలు వాదించి,ట్రాఫిక్ మళ్లింపులు ప్రకటించారు. సోమవారం ఉదయం 6గంటల నుంచి మంగళవారం రాత్రి 8గంటల వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు.సోమవారం ఉదయం 6గంటల నుంచి మంగళవారం రాత్రి 8గంటల వరకు ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని పేర్కొన్నారు.నాంపల్లి మీదుగా వెళ్లే సాధారణ వాహనాలను దారి మళ్లించి అబిడ్స్,జీపీఓ వైపు పంపుతారు.నాంపల్లికి వచ్చే ట్రాఫిక్ను అలాస్కా జంక్షన్ వద్ద దారుసలామ్,ఏక్ మినార్ వైపు మళ్లిస్తారు.భారీ వాహనాలు,ప్రైవేట్ ట్రావెల్స వాహనాలను ఎంజే మార్కెట్ నుంచి తాజ్ ఐలాండ్ మధ్య అనుమతించరు.వాహన పార్కింగ్ వివరాలు..సాధారణ భక్తుల కార్లు,భారీ ఫోర్ వీలర్లను గృహకల్ప,గగన్విహార్,చంద్రవిహార్ సమీపంలో పార్క్ చేయాలి,ద్విచక్ర వాహనాలు మనోరంజన్ కాంప్లెక్స్,భీమ్రావ్ బాడా ప్రాంగణాల్లో పార్కింగ్ ఏర్పాటు చేశారు.బస్సులు,వ్యాన్లలో వచ్చేవారు గాంధీభవన్,గృహకల్ప స్టాప్ల వద్ద దిగి నడుచుకుని వెళ్లాలి,ఆటో ప్రయాణికులకు షెజాన్ హోటల్ వద్ద ఆటోలను దించేలా ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశాల మీదుగా ప్రయాణించే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు.మీకు ఇంకేదైనా నిర్దిష్ట రూట్ లేదా ప్రత్యామ్నాయ మార్గం గురించి సమాచారం కావాలంటే అత్యవసర ప్రయాణాల కోసం ట్రాఫిక్ హెల్ప్లైన్ నంబర్ 9010203626 ను సంప్రదించవచ్చునని పోలీసులు పేర్కొన్నారు.

## అకాల వర్షం,ఈదురు గాలులకు కింద పడిపోయిన ట్రాన్స్ ఫార్మర్..



**నిజాంపేట,జూన్07(సూర్యరేఖ)** మండలం చౌకత్ పల్లి గ్రామంలో మొన్న కురిసిన అకాల భారీ వర్షాలకు విద్యుత్ స్తంభం ,ట్రాన్స్ఫార్మర్ కింద పడిపోవడం జరిగింది.రెండు రోజులు గడుస్తున్నా విద్యుత్ అధికారులు వచ్చి పరిశీలించిన దాఖలాలు లేవని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వ్యవసాయ పొలాలకు కరెంటు సరఫరా లేకపోవడంతో మూగజీవాలకు నీళ్లు పెడదామంటే కరెంటు లేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు.విద్యుత్ అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ ను సరిచేసి కరెంటును పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

## తెలంగాణ రన్లో మందమర్రి రన్నర్స్..

డ్రగ్స్కు వ్యతిరేకంగా పోరాడుదాం..




**మందమర్రి,జూన్07(సూర్యరేఖ)** డ్రగ్స్,గంజాయి వంటి చెడు అలవాట్లకు వ్యతిరేకంగా అవగాహన కల్పించే సందేశంతో ఆదివారం తెల్లవారుజా మున హైదరాబాద్లోని నెక్లెస్ రోడ్ వద్ద నిర్వహించిన "తెలంగాణ రన్"లో మందమర్రి పట్టణానికి చెందిన గుడికందుల రమేష్,జర్నలిస్ట్ ముడారపు అనిల్ ఇద్దరూ 10కిలోమీటర్ల విభాగంలో పాల్గొని విజయవంతంగా గమ్యాన్ని చేరుకున్నారు. మంచిర్యాల జిల్లా నుంచి పలువురు పాల్గొనగా, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి సుమారు రెండు వేల మంది రన్నర్స్ ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా గుడికందుల రమేష్ మాట్లాడుతూ...యువత మంచి మార్గంలో నడుస్తూ తల్లిదం డ్రులకు,సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సామాజిక ఉద్యమకారుడు గుడికందుల రమేష్ పిలుపునిచ్చారు.యువతలో ఆరోగ్యం ,క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసం పెంపొ ందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.యువత డ్రగ్స్, గంజాయి వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు.వచ్చే కొన్ని నెలల్లో డ్రగ్స్కు వ్యతిరేకంగా మందమర్రి వేదికగా 100 కిలోమీటర్ల లాంగ్ రన్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.రన్నింగ్లో ఆసక్తి ఉన్న వారికి మందమర్రి రన్నర్స్ టీం ఆధ్వర్యంలో మారథాన్ శిక్షణతో పాటు భవిష్యత్ ఈవెంట్లకు మార్గదర్శకత్వం అందిస్తామని తెలిపారు.ఆసక్తి ఉన్న వారు 897777 9985 నెంబర్ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## జల్ పల్లి చెరువు చేపలు భలే రుచి..

జోరుగా చేపల విక్రయాలు





**జల్ పల్లి,జూన్07(సూర్యరేఖ)** మృగశిర కార్తె సందర్భంగా జిహెచ్ఎంసి జల్ పల్లి సర్కిల్ పరిధి జల్ పల్లి పెద్ద చెరువు సమీపంలో చేపల విక్రయాలు జోరందుకున్నాయి.జల్ పల్లి చెరువులో కిలో చేప ధర 100నుంచి 150రూపాయల వరకు విక్రయిస్తున్నారు.మృగశిర కార్తె పురస్కరించుకొని మామూలు రోజుల కంటే రెండింతల ధర పెంచిన,కొనడానికి ఏమాత్రం వెనకాడరు.వారాల తరబడి చేపలను నిలువ ఉంచి విక్రయిస్తున్న,ఎగబడి కొనుగోలు చేసేందుకు ముందుకొ స్తారు.అయితే నగరంలో ఎంత ప్రాముఖ్యమైన ఫిష్ మార్కెట్లలో కొనుగోలు చేసిన జల్ పల్లి చెరువుల చేపల రుచి వేరు అని చేపల పులుసు ప్రియులు అంటున్నారు.జల్ పల్లి చెరువులో చేపల పెంపకాన్ని కందికల్ గేట్ గంగపుత్ర సంఘం,జల్ పల్లి శ్రీరామ ఫిష్ సొసైటీ సంఘం నిర్వహిస్తు ంటాయి.ఈ చెరువులో చేపలు పెంచేందుకు ఆంధ్రప్రదేశ్ కూచిపూడి నుంచి కొర్రమీను,గ్యాస్ కిట్,కట్లా,రవ్వతో పాటు వివిధ రకాల చేప పిల్లలను తీసుకొచ్చి ఈ చెరువులో పెంచుతుంటారు.చెరువు నిర్వహణతో పాటు చేపల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంటారు.మృగశిర కార్తెని పురస్కరించుకొని ఆదివారం నగర నలుమూలల నుంచి చేపలు కొనేందుకు జల్ పల్లిచెరువుకు తరలి వస్తుంటారని వారికి కావలసిన చేపలు సరఫరా చేస్తామని పెంపకం దారులు చెబుతున్నారు.జల్ పల్లి చెరువు చేపలను కొనుగోలుకు పరిసర గ్రామాల ప్రజలతోపాటు పాతబస్తీ ప్రజలు వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు చేపల కొనుగోలు చేసేందుకు బారులు తీరారు.ఈ చెరువులో చేపలు పెంపకంతో దాదాపుగా 130కుటుంబాలు ఉపాధి పొందుతున్నారని గంగపుత్రులు తెలిపారు

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713

# తెలంగాణలో జూన్ 15వరకు వేసవి సెలవులు పొడిగింపు..

**హైదరాబాద్,జూన్07(సూర్యరేఖ)**తెలంగాణలో పాఠశాలల వేసవి సెలవుల పొడిగింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేసవి ఎండల తీవ్రత మరియు విద్యాసంవత్సరం ప్రారంభంలో విద్యార్థులకు కలిగే అసౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని,పాఠశాలల పునఃప్రారంభ తేదీని జూన్ 15కి మార్చారు.ముందుగా జూన్ 12న పాఠశాలలు తెరవాలని నిర్ణయించినప్పటికీ,ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా మూడు రోజుల పాటు సెలవులను అదనంగా పెంచడం జరిగింది. మార్పుకు గల కారణాలు, విద్యాశాఖ నిర్ణయం..జూన్ 12న పాఠశాలలు తెరిస్తే,ఆ తర్వాత వెంటనే జూన్ 13న రెండో శనివారం మరియు జూన్ 14న ఆదివారం సెలవులు వస్తాయి.వరుస సెలవుల వల్ల విద్యార్థులకు,ఉపాధ్యాయులకు ఇబ్బందులు ఎదురవుతాయని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ సంఘాల నుంచి విజ్ఞప్తులు అందాయి. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తెలంగాణ విద్యాశాఖ,అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలకు సోమవారం అంటే జూన్ 15వరకు సెలవులను పొడిగిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా క్యాలెండర్ లో సర్దుబాటు.. సెలవుల పెంపు వల్ల విద్యా ప్రమాణాలకు ఎటువంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కోల్పోయిన ఈ పని దినాలను భర్తీ చేసేందుకు,జులై 11వ తేదీన వచ్చే రెండో



శనివారాన్ని పని దినంగా పరిగణించాలని విద్యాశాఖ ఆదేశించింది.ఆ రోజున తరగతులు యథావిధిగా జరుగుతాయి.కొత్త విద్యా సంవత్సరానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు మరియు పాఠశాలల పరిశుభ్రతను జూన్ 15లోపు పూర్తి చేయాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు

# భాజపా అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి..

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వడ్నాల శ్రీనివాస్

**రామకృష్ణాపూర్,జూన్07(సూర్యరేఖ)**ప్రజల సమస్యల పరిష్కారం,అభివృద్ధి పనులపై చర్చించకుండా భారతీయ జనతా పార్టీ నాయకులు వ్యక్తిగత విమర్శలు,అసత్య ప్రచారాలతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ విమర్శించారు. రామకృష్ణాపూర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కృషితో జగిత్యాల--మంచిర్యాల జాతీయ రహదారి (ఎన్‌హెచ్-63)నాలుగు లైన్ల విస్తరణకు రూ. 2,700 కోట్లు,పెద్దపల్లి--మణుగూరు రైల్వే ప్రాజెక్టుకు రూ. 4,500 కోట్లు,ఎన్టీపీసీ విద్యుత్ విస్తరణ,ఆర్‌ఓబీలు, ఎఫ్‌ఓబీలు, జోడువాగుల సమస్య పరిష్కారం,రామగిరి ఖిలా,కోటిలింగాల అభివృద్ధి వంటి పలు కీలక ప్రాజెక్టులకు నిధులు సాధించారని తెలిపారు.సింగరేణి పదవీ విరమణ ఉద్యోగులకు నెలకు కనీసం రూ. 10వేల పెన్షన్ అందించాలంటూ ఎంపీ వంశీకృష్ణ పార్లమెంట్‌లో గళమెత్తారని, ఇందుకోసం కేంద్రం రూ. 150కోట్ల ఆర్థిక సహాయం అందించాలని కూడా డిమాండ్ చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ఎన్నికల సమయంలో ఉద్యోగాలు,నల్లధనం వెలికితీత, రైతుల ఆదాయం రెట్టింపు,ధరల నియంత్రణ వంటి హామీలు ఇచ్చిన బీజేపీ ప్రభుత్వం వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. పెట్రోల్,డీజిల్, వంటగ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్యులు,రైతులు,కార్మికులు తీవ్ర



ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ నాయకులు కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం మానేసి,కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి ఇంధన ధరలు తగ్గించే దిశగా పనిచేయాలని ఆయన సూచించారు.తెలంగాణకు కొత్త పరిశ్రమలు,ప్రత్యేక ప్యాకేజీలు,ఉపాధి అవకాశాలు తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు విఫలమయ్యారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్లు, మహిళా నాయకులు,మైనారిటీ విభాగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో మ్యాచ్ ఫిక్సింగ్ రాజకీయాలు..

టిఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

**కంగ్టి,జూన్07(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్ )పార్టీ ఆధ్వర్యంలో 'జెండా పండుగ' కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ కల్వకుంట్ల కవిత పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె స్థానిక రాజకీయాలు,ఉచిత విద్య,వైద్యం మరియు జిల్లా అభివృద్ధిపై గళమెత్తారు."సంగారెడ్డి జిల్లాకు ఘనమైన చరిత్ర ఉంది. 1969నాటి తొలిదశ తెలంగాణ ఉద్యమం ఈ గడ్డపైనే రగిలి,రాష్ట్రవ్యాప్తంగా ఊపందుకుంది.నాటి ఉద్యమ చరిత్రను నేటి తరం యువత తప్పకుండా తెలుసుకోవాలి.ఒకప్పుడు 'అసలు తెలంగాణ ఎక్కడుంది.?'అని ప్రశ్నించిన వారికి,తెల్లాపూర్ శాసనమే ఒక బలమైన సాక్ష్యంగా,ఆనవాలుగా నిలిచింది"అని గుర్తుచేశారు.రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నో పార్టీలు ఉన్నప్పటికీ,కొత్తగా తెలంగాణ రక్షణ సేన(టిఆర్ఎస్)పార్టీని ఎందుకు స్థాపించాల్సి వచ్చిందో ఆమె స్పష్టం చేశారు.పేద, మధ్యతరగతి ప్రజల శ్రేయస్సు,అభివృద్ధి కోసమే ఈ పార్టీ పుట్టిందని తెలిపారు."గడిచిన 30ఏళ్లుగా రాష్ట్రాన్ని ఏలుతున్న మూడు ప్రధాన పార్టీలు ప్రజలకు కనీస నాణ్యమైన విద్యను అందించడంలో ఘోరంగా విఫలమయ్యాయి.నేడు ప్రభుత్వ ఆసుపత్రుల పరిస్థితి దయనీయంగా మారింది.ప్రమాదవశాత్తు ఎవరైనా ఆసుపత్రికి వెళ్తే..అక్కడ సూది ఉంటే దూది ఉండదు,దూది ఉంటే సూది ఉండని పరిస్థితి నెలకొంది"అని విమర్శించారు."పిల్లలకు ఏం కావాలో ఒక తల్లిగా నాకే బాగా తెలుసు..అందుకే ఈ రాష్ట్ర బిడ్డల భవిష్యత్తు కోసం,ఒక మహిళగా నేను ఈ టిఆర్ఎస్ పార్టీని స్థాపించాను.వచ్చే ఎన్నికల్లో మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత విద్య, ఉచిత వైద్యం అందించడాన్ని ప్రజల హక్కుగా మారుస్తాం..ఒకవేళ అధికారంలోకి వచ్చాక నేను మాట తప్పితే..నన్ను తెల్లాపూర్ శాసనం దగ్గరే కట్టేసి రాళ్లతో కొట్టండి"అని కవిత భావోద్వేగపూరితమైన సవాల్ విసిరారు.సంగారెడ్డి జిల్లాలోని పలువురు కీలక నేతల తీరును ఆమె తీవ్రంగా ఎండగట్టారు."ఈ ప్రాంతంలో జగ్గారెడ్డి,దామోదర్ రాజనర్సింహ, రఘునందన్ రావు,చింతా ప్రభాకర్ లాంటి ఎంతోమంది నాయకులు ఉన్నా..ఎవరు ప్రజల కోసం ఏం చేస్తున్నారో తెలియని అయోమయ పరిస్థితి ఉంది.పక్కనే ఉన్న సింగూర్ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేశారు.ప్రస్తుతం సింగూర్ కుంగిపోయి తీవ్ర ప్రమాదంలో పడినా పట్టించుకునే నాథుడే లేడు.జహీరాబాద్‌కు బుల్లెట్ ట్రైన్ సాధిస్తామన్న రఘునందన్ రావు ఇప్పుడు దానిపై నోరు మెదపడం లేదు.ఆందోల్ పరిధిలో ఒక మంత్రి బావమరిది ఏకంగా 200ఎకరాల భూమిని కబ్జా పెట్టినా అడిగే దిక్కులేదు.ఇక పటాన్‌చెరు ఎమ్మెల్యే అసలు ఏ పార్టీలో ఉన్నారో కూడా





ప్రజలకు అర్థం కావడం లేదు" అని కవిత ధ్వజమెత్తారు.మన ప్రాంతాన్ని,మన మట్టిని ప్రేమించే ఒక ప్రాంతీయ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆమె పునరుద్ఘాటించారు. 'పాంచజన్యం'సిద్ధాంతమే పరమావధిగా తెలంగాణ రక్షణ సేన పనిచేస్తుందని,కాబట్టి టిఆర్ఎస్ పార్టీని ప్రజలంతా తమ సొంత ఇంటి పార్టీగా ఆదరించి, బలోపేతం చేయాలని కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడీ 12ఏళ్ల పాలన సందర్భంగా "అమ్మ పేరుతో చెట్టు"కార్యక్రమం

దేవాపూర్ లో మొక్కలు నాటిన భాజపా నాయకులు



**దేవపూర్,జూన్07(సూర్యరేఖ)**ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వం లోని కేంద్ర ప్రభుత్వం 12సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా చేపట్టిన"అమ్మ పేరుతో చెట్టు"కార్యక్రమంలో భాగంగా దేవపూర్ గ్రామంలో మొక్కల నాటింపు కార్యక్రమం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కాసిపేట మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ ఆధ్వర్యంలో కాసిపేట మండలం దేవపూర్‌లోని11వ నెంబర్ బూత్ పరిధిలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు .పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి నూతనంగా కాసిపేట మండల ఇన్చార్జిగా నియమితులైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ హాజరై మొక్కలు నాటారు. పర్యావరణ సంరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దేవును రీసంతోష్, మండల ఉపాధ్యక్షులు రామచందర్,నాయకులు పోలవేణి పోషన్న,సూత్రాల కార్తీక్, బాలాజీ,తోట సంతోష్,లింగయ్య,ఎస్.రమేష్,సంజీవ్,మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షం..తడిసిన జొన్నలు



**కంగ్టి,జూన్07(సూర్యరేఖ)**సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం జమ్గ(బీ)గ్రామంలో రైతు వేదిక వద్ద నిల్వ ఉంచిన రైతుల జొన్నలు ఆదివారం సాయంత్రం అకాల వర్షాలకు తడిసి ముద్దయ్యాయి.కొనుగోలు కేంద్రంలో బార్ధన్ (సంచులు)అందుబాటులో లేకపోవడంతో రైతులు బయట వ్యాపారుల వద్ద ఒక్కో బస్తా రూ. 30నుంచి రూ. 35వరకు కొనుగోలు చేసి జొన్నలు నింపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ప్రభుత్వం వెంటనే స్పందించి తగినంత బస్తాలు సరఫరా చేయాలని రైతులు అరే దత్తురావు,గోవింద్ రావు పాటిల్,వడ్ల పాపన్న,గొల్ల చిట్టిసాయన్న,గొల్ల గంగాధర్,గొల్ల పండరి,గొల్ల భూమన్న,గొల్ల శ్రీనివాస్, గొల్ల నర్సింలు,రాంరెడ్డి తదితర రైతులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా పట్టించుకోని మాకు న్యాయం చెయ్యాలని కోరుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి జొన్నల తూకం వేసి గోదాములకు తరలించాలని రైతులు వేడుకుంటున్నారు.

## అగ్నివీర్ కు ఎంపికైన అభ్యర్థులకు సన్మానం



**దామరగిద్ద,జూన్07(సూర్యరేఖ):** నారాయణ పేట్ జిల్లా దామర్ గిద్ద మండలం బాపన్ పల్లి గ్రామంలో మిల్క సింగ్ అకాడమీ-పల్లెపల్లెకు ఆట ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన భారత ఆర్మీ ఎంపికలో అకాడమీ నుండి 40 మంది అగ్నివీర్ లుగా ఎంపికయ్యారు.వీరందరిని బాపన్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భారత అథ్లెటిక్స్ కోచ్,ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ చేతుల మీదుగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతంలో ఇలా అకాడమీ ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణ యిచ్చి ఆర్మీకి ఎంపిక చేయడం గొప్ప విషయమన్నారు.అదే విధంగా ఈ అకాడమీ డైరెక్టర్ కావాలి మహేష్,సభ్యులు ఉదయ్ కిరణ్ లను అభినందించారు.దేశ సేవ చేయడం గొప్ప విషయమన్నారు.ఈ అకాడమీ అభివృద్ధి సహాయం అందిస్తానన్నారు.అదే విధంగా ఈ కార్యక్రమంలో బాపన్ పల్లి గ్రామ సర్పంచ్,తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట్ జిల్లా అధ్యక్షులు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..తమ గ్రామానికి ఇండియా అథ్లెటిక్స్ కోచ్,ద్రోణచార్య అవార్డు గ్రహీత రమేష్ రావడం గర్వకారణమని,రమేష్ పుల్లెల గోపీచంద్,సానియా మీర్జా,పీవీ సింధులకు కోచ్ గా శిక్షణ ఇచ్చారని గుర్తు చేశారు.భారత్ తరపున ఒలంపిక్స్ లో పథకాలు రావడంలో కృషి చేశారన్నారు.గ్రామీణ ప్రాంతంలో ఎంతో మందిని గుర్తించి వారిని క్రీడాకారులగా తయారు చేశారని,వారికీ ధన్యవాదములు తెలిపారు.తమ గ్రామంలో ఈ అకాడమీ ద్వారా ఇప్పటివరకు 100 మంది ఎంపిక కావడం జరిగిందన్నారు.దీనికి కృషి చేసిన మహేష్,ఉదయ్ లను అభినందించిన గవినోళ్ల శ్రీనివాస్,గ్రామీణ ప్రాంతంలో ఉన్న వారికీ శిక్షణ యిచ్చి సహాయం చేయడం గొప్ప విషయమన్నారు.ఈ అకాడమీకి పూర్తి సహాయం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఈనాడు లక్ష్య సంస్థ ప్రతినిధులు దామర్ గిద్ద సర్పంచ్ కనికి రెడ్డి,పీఈటీ రమణ,రాఘవేంద్రరెడ్డి,మాజీ సర్పంచ్ దేశాయ్ పల్లి సత్యనారాయణ రెడ్డి,నాగేందర్,సంస్థ ఫ్యాకల్టీ ప్రభాకర్,కృష్ణా,ఆర్ఎంపీ వైద్యులు వెంకట్రాములు,ముంకన్ పల్లి మాజీ సర్పంచ్ మొగుళప్ప ఆర్మీకి ఎంపిక అయిన 40 మంది అగ్నివీర్ లు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

హాజరైన మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి

24ఏళ్ల తర్వాత ఒక్కచోటికి పూర్వ విద్యార్థులు.

గురువులను సన్మానించిన పూర్వ విద్యార్థులు..





**మరిపెడ,జూన్07(సూర్యరేఖ)** మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని వివేకానంద ఉన్నత పాఠశాలలలో 2002-03 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..విద్యార్థుల జీవిత నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు.పాఠశాల రోజుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వీసారపు శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నతమైన పేరును సంపాదించి,వారి పిల్లల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.జీవితంలో ఇంకా ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆశీర్వదించారు.అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూగుంట్ల వెంకన్న మాట్లాడుతూ...విద్యాబుద్ధులు నేర్పిన గురువులను గుర్తించుకుని ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు.ఈ ఆత్మీయ సమయంలో పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు,వివిధ ప్రాంతాలలో వేర్వేరు వృత్తి,ఉద్యోగాల్లో స్థిరపడ్డ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.బాల్యం, స్మృతులు,కరచాలనాలు,చెమ్మగిల్లిన కళ్ళతో ఆలింగనాలు,గురువుల మందలింపులు తలుచుకొని ఒక్కసారిగా వయస్సును మరచిపోయి చిన్న పిల్లల కేరింతలతో సమ్మేళనం ప్రాంగణం కోలాహలంగా మారింది. సమ్మేళనం ప్రాంగణంలో అడుగుపెడుతూనే హోదాలను మరిచిపోయి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.24 సంవత్సరాల క్రితం తీపి జ్ఞపకాలు,మధురస్మృతులను నెమరువేసుకుంటూ కడుపుబ్బ నవ్వుకొని ఆనంద పడ్డారు.అక్షరాలు నేర్పిన పాఠశాల పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్త పరిచారు.అనంతరం విద్యను బోధించిన గురువులు,పాఠశాల కరస్పాండెంట్ వీసారపు శ్రీపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు దూగుంట్ల వెంకన్న, ఉపాధ్యాయులు నాగమణి, గంధసిరి రమేష్,రవీందర్,యాకుబ్, డేవిడ్,రవి, సత్యనారాణ,తదితరులను శాలువా,జ్ఞాపికలతో సత్కరించారు.అనంతరం పూర్వ విద్యార్థులు గురువులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.అనంతరం ఫోటోలు దిగి మధుర స్రృతులను నెమరువేసుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బొడ్డు సంపత్,లక్ష్మణ్,సురేష్, ధనమ్మ,జహేదా బేగం,సుదర్శన్,శ్రీకాంత్,భూక్యా రెడ్యా నాయక్,లూనావత్ సోమన్న,కృష్ణ,శ్రీధర్, కిషన్,శ్రీను,రమేష్,భాస్కర్ రెడ్డి,గడ్డం సురేష్,ఉష,సుమలత,శ్రీదేవి,సుజాత,అనిత,శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లో రూ.1511కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





మెట్రో విస్తరణను కేంద్ర మంత్రే అడ్డుకుంటున్నారు.. సీఎం రేవంత్ రెడ్డి

**ఉప్పల్,జూన్07(సూర్యరేఖ)**హైదరాబాద్ మెట్రో విస్తరణకు ప్రతిపాదనలు పంపితే కేంద్రం ఆమోదించడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి మెట్రో విస్తరణను ఢిల్లీలో అడ్డుకుంటున్నారని ఆరోపించారు.కిషన్ రెడ్డి భాజపాలోనే ఉండి.. కేటీఆర్ కు సహకరిస్తారని ఆపార్టీ నేతలే చెబుతున్నారన్నారు.తాను ఏ పార్టీలో ఉన్నా..ప్రజల కోసం పనిచేస్తానని,ఇతర పార్టీలకు కాదని వ్యాఖ్యానించారు .మెట్రోకు ఎందుకు అనుమతులు రావడం లేదో కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు.ఉప్పల్ భగాయత్ లేఅవుట్ లో రూ.1511కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు."గుజరాత్లో సబర్మతి రివర్ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ఫ్రంట్ అభివృద్ధి చేసుకు న్నారు. యూపీలో గంగానది ప్రక్షాళన చేశామని, అక్కడి సీఎం యోగి చెప్పుకొన్నారు.ప్రధాని మోదీ నదులను ప్రక్షాళన చేశాడని భాజపా నేతలు గొప్పగా చెప్పుకొంటున్నారు మూసీ ప్రక్షాళనను మాత్రం వ్యతిరేకిస్తున్నారు.ఈ నెల 15 తర్వాత మా కార్యాచరణ మారుతుంది.మెట్రో విస్తరణకు ఎందుకు అనుమతి ఇవ్వరో..రాష్ట్రంలో మొత్తం ధాన్యాన్ని ఎందుకు కొనరో..ఆర్ఆర్ఆర్ కు నిధులు ఎందుకు ఇవ్వరో..మూసీ ప్రక్షాళనను ఎందుకు అడ్డుకుంటారో చూస్తాం. మంచి పనుల విషయంలో రాజకీయాలు చేయొద్దు.ఓఆర్ఆర్ లోపలే దాదాపు 1.34 కోట్ల మంది ప్రజలు ఉన్నారు.ఈ స్థాయి జనాభాకు సదుపాయాలు కల్పించడమంటే ఆషామాషీ కాదు. పరిపాలన సౌలభ్యం కోసమే జీహెచ్ఎంసీని మూడుగా విభజించాం. కానీ..రాజకీయ లబ్ధి కోసమే విభజించామని దుష్ప్రచారం చేస్తున్నారు.ప్రజల సౌలభ్యం కోసం ఉప్పల్లోనే మున్సిపల్ ఆఫీసు ఏర్పాటు చేస్తున్నాం. రాజకీయంగా కిందపడిన నన్ను మళ్లీ నిలబెట్టింది మల్కాజిగిరి ప్రజలే..కేంద్రం సహకారం లేకపోవడంతో అప్పుడు ఎంపీగా అనుకున్న పనులు చేయలేకపోయాను..ఇప్పుడు ముఖ్యమంత్రిగా మల్కాజిగిరిని అభివృద్ధి చేసే బాధ్యత తీసుకున్నాను"అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన వాటిలో.. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవన నిర్మాణం,ఉప్పల్లో వంద పడకల ఏరియా ఆసుపత్రి నిర్మాణం,ఏవోసీ సెంటర్ చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్ల నిర్మాణాలు వంటివి ఉన్నాయి.అదేవిధంగా క్యూర్-1 మొబైల్ యాప్ ను సీఎం ఆవిష్కరించారు.ఈ యాప్ ద్వారా ఆస్తి పన్ను, విద్యుత్,నీటి బిల్లులు చెల్లించే అవకాశం కల్పించారు.హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు,దామోదర రాజనర్సింహ,ప్రభుత్వ సలహాదారు వి.హనుమంత రావు,రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి,అనిల్ కుమార్ యాదవ్, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్,ఎమ్మెల్యేలు,మల్ రెడ్డి రంగారెడ్డి,గణేష్,మేడ్చల్,మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే నా లక్ష్యం..

సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్



**రాజేంద్రనగర్,జూన్07(సూర్యరేఖ)** సులేమాన్ నగర్ డివిజన్ పరిధిలోని బాబానగర్ లో ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని సులేమాన్ నగర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు.ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారంపై దృష్టి పెట్టడం జరుగుతుందని వెల్లడించారు.ఆదివారం ఆయన పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలో పారిశుద్ధ్య పనులు,స్వీపింగ్ సక్రమంగా జరగడం లేదని స్థానిక ప్రజలు తెలిపారు.వెంటనే సంబంధిత సూపర్‌వైజర్‌తో మాట్లాడి,సమస్యలను వెంటనే పరిష్కరించి పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలని కోరారు.ఇంకా ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే తమ దృష్టికి తేవాలని,వాటికి పరిష్కారం చూపడం జరుగుతుందని వెల్లడించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను పరిష్కరి స్తామన్నారు.ఈ కార్యక్రమంలో మక్బూల్,గౌస్,ఇర్ఫాన్,ఇమ్రాన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎఫ్ బిఓ పోస్టులకు ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలి..

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్



**ఉట్నూర్,జూన్07(సూర్యరేఖ)** ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎఫ్ బిఓ పోస్టులకు ఉచిత కోచింగ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఉట్నూర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్ సింగ్ ఆదివారం పత్రిక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల10నుంచి ప్రారంభమవుతు ందని ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉట్నూర్ ఏజెన్సీ ప్రాంతానికి చెందిన (10o2)ఉత్తీర్ణులైన విద్యార్థుల కోసం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఎఫ్.బి.ఓ పోస్టుల నియమానికై ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసింది..

కోలన్ శంకర్ రెడ్డి



**జల్ పల్లి,జూన్07(సూర్యరేఖ)** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసి,కాంగ్రెస్ శ్రేణులకు రాజకీయ పునరావాసం కల్పించడం కోసం కుట్రలు పన్నుతుందని రాష్ట్ర బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డి ఆరోపించారు .రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతు సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి,కాంగ్రెస్ శ్రేణుల రాజకీయ పునరావాస నామినేట్ పదవుల జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## పేదల పక్షపాతి కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావుకు ఘన స్వాగతం..




**ఖమ్మం,జూన్07(సూర్యరేఖ** తెలంగాణ రాష్ట్ర మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,సత్తుపల్లి మహిళా శాసనస భ్యురాలు డాక్టర్ మట్టా రాగమయిదయానంద్ విజయ్ కుమార్,ల సహాయ సహకారంతో కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షులుగా నియమితులైన పోట్రు అర్జునరావు పరిచయ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం, పోచవరం,పెద్దకోరుకొండి,గ్రామాలలో తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు నివాసంలో అర్జున్ రావుకు స్వాగతం పలుకుతూ,సాదరంగా ఆహ్వానించారు. అర్జునరావుకు శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు.అనంతరం పోచవరం గ్రామంలో మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు దేవభక్తిని కృష్ణకుమారి నివాసంలో పెద్ద కోరుకొండి గ్రామ మహిళా సర్పంచ్ దేవవరపు నాగమణి,సత్యన్నారాయణ దంపతులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరసకట్ల బాలరాజు,మచ్చా వెంకటేశ్వరరావు,అభిలాష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి పోట్రు అర్జునరావును సన్మానించారు.అనంతరం అర్జున్ రావు మాట్లాడుతూ.. .నన్ను నమ్మి నాకు ఈ అవకాశం కల్పించిన మంత్రులకు,సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,విజయ్ కుమార్ దంపతులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ,అందరి సహాయ సహకారాలతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాళ్లూరు వెంకటాపురం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు,మాదిరాజు అన్నమరాజు,యర్రబోయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పోట్రు చక్రీ,యర్రబోయినపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏగుపాటి రాంబాబు, ఏఎంసి డైరెక్టర్ దొడ్డుపునేని శ్రీనివాసరావు,సొసైటీ డైరెక్టర్ బండి శ్రీనివాసరావు,రేపాకుల రామకృష్ణ,తాళ్లూరు వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ ప్రసాదు,యువత నాయుడు గోపి,మర్సకట్ల దావీదు,మరసకట్ల దేవేందర్,మోదుగు మంగయ్య,పొట్ట పెంజర పుల్లయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేడు మరిపెడ శివాలయం వద్ద 12వ వార్డు సభ..

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దరఖాస్తుల స్వీకరణ..

వార్డు ప్రజలు తప్పనిసరిగా హాజరుకావాలి..

కౌన్సిలర్ గంట్ల గౌతం రెడ్డి



**మరిపెడ,జూన్07(సూర్యరేఖ)** ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా జూన్ 8వ తేదీ ఉదయం 12గంట లకు మరిపెడ మున్సిపాలిటీ పరిది లోని 12వ వార్డులోని శివాలయం వద్ద వార్డు సభ నిర్వహించనున్నట్లు,వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వార్డు కౌన్సిలర్ గంట్ల గౌతమ్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా గౌతం మాట్లాడుతూ...ఈ వార్డు సభకు సంబంధిత శాఖల అధికారులు ,ప్రజాప్రతినిధులు హాజరై ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు.వార్డులో ఉన్న వివిధ సమస్యలపై ప్రజలు తమ అభిప్రాయాలు,వినతులు తెలియజేసే అవకాశం కల్పిం చనున్నట్లు చెప్పారు.వీధి దీపాల ఏర్పాటు,రోడ్ల నిర్మాణం, మరమ్మతులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు,వృద్ధాప్య పెన్షన్లు,తాగునీరు,పారిశుద్ధ్యం తదితర సమస్యలపై ప్రజలు తమ దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం చూపే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా 12వ వార్డు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని,తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం పొందాలని కౌన్సిలర్ గంట్ల గౌతమ్ రెడ్డి కోరారు.

# కన్నీటి కుప్పలపై రైతు ఆగ్రహం..

రెండు నెలలుగా రోడ్డుపైనే ధాన్యం..మొలకెత్తిన గింజలతో రాస్తారోకో..

కొనుగోళ్ల నిర్లక్ష్యంపై అన్నదాతల ఆక్రోషం..పొలంలో పండించిన బంగారు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరక రోడ్డుపైనే కుప్పలుగా పేరుకుపోతోంది.రెండు నెలలుగా ఎండ,వానలకు తట్టుకోలేక గింజలు మొలకెత్తుతుండగా,రైతుల ఆశలు మాత్రం కరిగిపోతున్నాయి.అప్పులు చేసి పంట పండించిన అన్నదాతలు చివరకు మొలకెత్తిన వడ్లతోనే రోడ్డెక్కారు.కొనుగోళ్లలో ఈ ప్రభుత్వ ద నిర్లక్ష్యం,అధికారుల అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రామాయంపేట మండలం ధర్మారం రహదారిపై రైతులు రాస్తారోకో చేపట్టడం రాష్ట్రవ్యాప్తంగా రైతాంగంలో పెరుగుతున్న అసంతృప్తికి అద్దం పడుతోంది.







**రామాయంపేట,జూన్07(సూర్యరేఖ)** పంట చేతికొచ్చినా గిట్టుబాటు ధర దక్కక,కొనుగోలు కేంద్రాలు స్పందించక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రామాయంపేట మండలం లోని పలు గ్రామాలకు చెందిన రైతులు తమ ధాన్యాన్ని రెండు నెలల క్రితమే కొనుగోలు కేంద్రాలకు తరలించారు.అయితే ఇప్పటికీ సుమారు 40శాతం ధాన్యం కొనుగోలు ఉన్నాయి.ఇటీవల కురిసిన వర్షాలకు ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతుల ఆవేదన మరింత పెరిగింది.కష్టానికి ప్రతిఫలం దక్కకపోవడంతో రైతులు ధర్మారం రహదారిపై ధాన్యం బస్తాలు, మొలకెత్తిన వడ్లను ప్రదర్శిస్తూ రాస్తారోకో నిర్వహించారు.దీంతో కొంతసేపు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి."పంట పండించడమే తప్పు అయిందా..?", "కొనుగోలు చేస్తామన్న హామీలు ఏమయ్యాయి..?" అంటూ రైతులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఒకవైపు బ్యాంకు రుణాలు,మరోవైపు ప్రైవేట్ అప్పుల ఒత్తిడితో రైతులు ఆర్థికంగా కుంగిపోతుండగా, ధాన్యం కొనుగోళ్లలో జాప్యం వారి పరిస్థితిని మరింత దయనీయంగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియ నత్తనడకన సాగుతుండటంతో వేలాది క్వింటాళ్ల వడ్లు కేంద్రాల వద్దే నిలిచిపోయాయి.నిల్వ సదుపాయాలు లేకపోవడం,తరలింపులో ఆలస్యం కారణంగా పంట నాణ్యత దెబ్బతింటోంది.ఇప్పటికే మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తారా లేదా అనే అనిశ్చితి రైతులను వెంటాడుతోంది.రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో రైతాంగ పోరాటాలు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద ధర్నాలు,రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నా అధికార యంత్రాంగంలో ఆశించిన స్థాయిలో చలనం కనిపించడం లేదని రైతులు విమర్శిస్తున్నారు."అన్నం పెట్టే రైతు రోడ్డెక్కితే అది కేవలం నిరసన కాదు..వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనం"అని రైతు సంఘాల నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు. వెంటనే మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు చేసి,వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటకు పరిహారం ప్రకటించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ఓటరు జాబితా సవరణకు ఎస్ఐఆర్ కీలకం..








ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలి..

రాజేంద్రనగర్ డివిజన్‌లో బీఎల్ఏ-2లు,సీనియర్ నాయకుల సమావేశం..

గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్

**రాజేంద్రనగర్,జూన్07(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ డివిజన్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించేలా బీఎల్ఏ-2లు,బూత్ అధ్యక్షులు, శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు సీనియర్ నాయకులకు గోల్కొండ జిల్లా ఇన్‌చార్జ్ వై.శ్రీధర్ అన్నారు.ఆదివారం డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన ఎస్ఐఆర్ పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వై.శ్రీధర్ మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం ఓటరు జాబితాను పూర్తిస్థాయిలో సరిచేయడానికి, అప్డేట్ చేయడానికి,నకిలీ ఓట్లను తొలగించడానికి చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రక్రియే ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అని వివరించారు. పక్కాగా ఓటర్ల వివరాలు ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిచేయడం,చనిపోయిన వారి ఓట్లను తొలగించడం,చిరునామా మారిన వారి వివరాలను అప్డేట్ చేయడం,కొత్తగా అర్హులైన యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించడమే ఎస్ఐఆర్ ముఖ్య ఉద్దేశమన్నారు.నకిలీ ఓట్ల నివారణ, గుర్తింపు లేని ఓట్లు,ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు చోట్ల ఓటు హక్కు ఉండటం వంటిఅక్రమాలపై నిఘా ఉంచాలని,పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ల సరైన మ్యాపింగ్ జరిగేలా చూడాలని బీఎల్ఏ-2లకు సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంతపవిత్రమైనది.బూత్ స్థాయిలో బీఎల్ఏ- 2లుచురుగ్గా వ్యవహరించి,ఎలాంటి తప్పులు లేని పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందేలా బాధ్యత తీసుకోవాలన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బీజేపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పని చేయాలని దిశ నిర్దేశం చేశారు.ఇలాంటి కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పాల్గొని ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలన్నారు.ఓటరు జాబితాల సవరణలో బీఎల్ఏ-2ల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా బూత్ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి చేపట్టాల్సిన చర్యలపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయగా,పార్టీ శ్రేణులు పూర్తి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యదర్శి,బీఎల్ఏ-1 పి.మల్లేష్ యాదవ్,ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ ఎన్.మల్లారెడ్డి,ఎస్ఐఆర్ జోనల్ ఇన్‌చార్జ్ సోల్కర్ రెడ్డి,జిల్లా కార్యాలయ కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు రవి,సాదానంద్,బీసీ మోర్చా నాయకులు హరికిషన్,రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సదాల రాజశేఖర్ రెడ్డి,తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో పెద్ద సంఖ్యలో బీఎల్ఏ-2లు, బూత్ స్థాయి కార్యకర్తలు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## 'సగరుల్లో సంఘటిత శక్తి పెరగాలి'..

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్ పంపిణీ చేసిన సగర యువజన సంఘం







**రామాయంపేట,జూన్07(సూర్యరేఖ)**సగరుల్లో చైతన్యం,సంఘటిత శక్తి పెరిగినప్పుడే సమాజంలో ముందుకు వెళ్లగలమని సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ అన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ అన్ని రంగాల్లో సగరులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు.ఆదివారం రామాయంపేట పట్టణంలోని చిత్తారమ్మ దేవాలయంలో సగర యువజన సంఘం ఆధ్వర్యంలో పిల్లలకు స్కూల్ బ్యాగ్స్,నోట్ బుక్స్,పెన్నులను ఉచితంగా పంపిణీ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సగర సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తు,జిల్లా ఉపాధ్యక్షులు రామారపు యాదగిరి, సగర ప్రతినిధులు వినయ్ సాగర్,మాసాయిపేట పోచఅజేష్,మర్కు అజేష్,సగర యువజన విభాగం అధ్యక్షులు మర్కురాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మర్కు నగేష్ మాట్లాడుతూ..."మునుపటిలా కాక ప్రస్తుతం సగరులు సైతం ఉన్నత విద్యాభ్యాసంలో దూసుకుపోతున్నారు.సమాజంలో తల ఎత్తుకు తిరిగేలా మన పనితనం మెరుగుపడాలి..సామాజిక, రాజకీయ రంగంలోనూ మనం ఎదగాలి" అని ఆకాంక్షించారు.సగర సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మర్కు దత్తు మాట్లాడుతూ... "రామాయంపేటలో సగర యూత్ సేవలు గొప్పవి, సగర యువజనులు సేవా కార్యక్రమాల్లో ముందుకు రావడం అత్యంత హర్షనీయం..సంఘంలోని పేద వర్గాలకు ఉపయోగపడేలా చేపడుతున్న కార్యక్రమాలు మరువలేనివి,భవిష్యత్తులో సగర యువత సేవా రంగంలో విప్లవ స్ఫూర్తితో పనిచేయాలి" అని కోరారు.మర్కు అజేష్ మాట్లాడుతూ..."సగర సంఘం బలోపేతానికి మనలో చైతన్యం పెరగాలి..నెల నెలా తప్పకుండా సంఘ సమావేశానికి వస్తూ చర్చించే విషయాలను నెమరు వేసుకోవాలి..అప్పుడే అన్ని విషయాలపై పరిజ్ఞానం పెంపొందించుకోవడం వీలవుతుంది" అని అన్నారు.సగర యువజన అధ్యక్షులు మర్కు రాజు మాట్లాడుతూ..."సంఘ పెద్దల ఆశీర్వాదం,స్ఫూర్తి మాకెంతో కీర్తి.మీ అడుగుజాడలో నడుస్తూ సంఘ పరంగా సేవా కార్యక్రమాలు ముమ్మరం చేస్తాం.. సంఘాన్ని బలోపేతం చేస్తూ మరింత ముందుకు నడిపిస్తాం" అని తెలిపారు.

## శరీర ధారుఢ్యానికి క్రీడలు దోహదం..

ఓడిన క్రీడాకారులకు నిరాశ వద్దు..

క్రికెట్ ముగింపులో కంటారెడ్డి తిరుపతిరెడ్డి

గెలిచిన జట్టుకు బహుమతుల ప్రధానం..

గొల్పర్తి ప్రీమియర్ లీగ్ నిర్వహణలో..

నాలుగు రోజులపాటు క్రికెట్ పోటీలు..









**రామాయంపేట,జూన్07(సూర్యరేఖ)**శరీర దారుణ్యానికి క్రీడలు ఎంతగానో దోహద పడగలవని బిఆర్ఎస్ మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంతారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు.గత నాలుగు రోజులుగా రామాయంపేట మున్సిపల్ పరిధి గోల్పర్తిలో క్రికెట్ పోటీలు అట్టహాసంగా సాగాయి.దీనిలో గెలుపొందిన ప్రథమ,ద్వితీయ జట్లకు ఆదివారం కంటారెడ్డి కప్ ప్రధానం చేశారు.అలాగే సొంతంగా పదివేల రూపాయల నగదు ప్రోత్సాహకం అందించారు.ఈ సందర్భంగా క్రీడాకారులనుద్దేశించి కంటారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...పోటీల్లో ఓటమిపాలైన క్రీడాకారులు ఎలాంటి నిరాశకు గురి కావద్దన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సుప్రభాత్ రావు,మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, రెండవ వార్డు కౌన్సిలర్ కొక్కు ప్రవీణ్,మద్దెల రమేష్,భాను,బాసం శ్రీనివాస్,పాతూరి సిద్ధ రాములు,రాజు యాదవ్, తదితరులు ఉన్నారు.

## ప్రేమావతిపేట్ భవానికాలనీలో వర్షపునీటి సమస్యకు పరిష్కారం చూపిన స్థానికులు..

వర్షపునీరు పోయేందుకు సహకరించిన కాలనీవాసులు




**రాజేంద్రనగర్,జూన్07(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట్ భవానికాలనీలో వర్షపునీరు వెళ్లకుండా కెన్వర్త్ నివాసులు మూసివేయడంతో స్థానికంగా వరదనీరు జలపాతాన్ని తలపించింది. ఇటీవల కురిసిన వర్షానికి నీరు నిలిచిపోవడంతో సుమారు 24గంటల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.వాహనాల రాకపోకలకు కలిగించిన సమస్యలో చెరువులోకి నీరు వెళ్లే మార్గాన్ని కెన్వర్త్ వాసులు మూసివేయడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.హైడ్రా,పోలీసు అధికారులను లోపలికి అనుమతించకుండా వందలాది మంది అడ్డుకున్నప్పటికీ,భవానీకాలనీ వాసులు,ముఖ్యంగా ప్రేమావతిపేట్ యువకులు ఈ సమస్య పరిష్కారం కోసం నడుం భిగించారు.ఈ మేరకు సమస్యను వదలకుండా చివరి వరకు అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చొరవ తీసుకున్నారు. సమస్య పరిష్కారం కోసం వచ్చిన అధికారులకు అండగా నిలిచి,అన్ని అడ్డంకులను ఎదుర్కొంటూ బుల్డోజర్ సహాయంతో అడ్డంకిని తొలగించి,సుమారు మూడు అడుగుల నీటికి సరైన మార్గం కల్పించిన తీరు నిజంగా ఒక పోరాటాన్ని తలపించింది.ప్రజా సమస్యల పరిష్కారానికి యువత చూపిన చొరవ,ధైర్యం,నాయకత్వం,అధికారులకు అందించిన సహకారం ప్రశంసనీయమని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం.శ్రీనివాస్‌యాదవ్, ఎం.నర్సింహ్మా యాదవ్,చంద్రకాంత్, మహ్మద్ ఐజాజ్,రవి ముదిరాజ్, రఘు,నర్సింగ్,కృష్ణ,గోల్కొండ రాజ్ కుమార్,గోపిసాగర్,ఏ. సూర్యం, సతీష్,ఏ.శేఖర్,కాశీ,రూపేష్,లేవీరాజ్,నరోత్తం,మహేష్,హరి,ముస్తాఫ,ప్రసాద్,పురన్,జఫర్,పుల్లారెడ్డి,వెంకట్ రెడ్డి,శ్రీశైలం,శేఖర్, వెంకటేష్,శ్రీను, కిషోర్,కిషన్,విశ్వనాథ్,మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంచం ఇవ్వకుంటే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తాం..

## సీఐ మహేందర్ కేసులో వెలుగులోకి కీలక విషయాలు

ఇటీవల సైబర్ క్రైమ్ బ్యూరో సీఐ మహేందర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ సంగతి తెలిసిందే. హైదరాబాద్ -- నాంపల్లిలోని సైబర్ క్రైమ్ బ్యూరోలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించగా.. బాధితుల నుంచి రూ.2 లక్షల డబ్బులు తీసుకుంటూ సీఐ మహేందర్ ఏసీబీకి చిక్కాడు. కాగా సీఐ మహేందర్ కేసులో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. లంచం ఇవ్వకపోతే నీ భార్యను కూడా అరెస్ట్ చేస్తామని.. మా ఏసీపీ కూడా రూ.30 లక్షలు అడుగుతున్నాడని సీఐ మహేందర్ బాధితుడిని డిమాండ్ చేసినట్టు తేలింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ వ్యక్తి వందల కోట్ల సైబర్ క్రైమ్ కేసులో అరెస్ట్ అయ్యి ఖమ్మం జైలులో ఉండగా.. సీఐ మహేందర్ మరో కేసులో పీటీ వారెంట్ తీసుకుని చంచల్ గూడ జైలుకు తరలించాడు. సీఐ మహేందర్ నిందితుడి తండ్రికి ఫోన్ చేసి, నీ కొడుకుని మరికొన్ని కేసుల్లో అరెస్ట్ చేయాల్సి వస్తుందని బెదిరించి రూ.2 లక్షలు వసూలు చేసినట్టు గుర్తించారు. అంతేకాదు నిందితుడు బెయిల్ మీద బయటికి వచ్చిన తర్వాత నీ భార్య ఫోన్ నుండి వేరే నిందితుడికి డబ్బు బదిలీ అయిందని, ఆమెను కూడా అరెస్టు చేయాల్సి ఉంటుందని రూ.7 లక్షలు ఇవ్వాలని సీఐ మహేందర్ బెదిరింపులకు పాల్పడినట్టు సమాచారం.ల సీఐ మహేందర్ ఏసీపీ కూడా రూ.30 లక్షలు అడుగుతున్నాడని, తోటి సీఐ శ్రీను కూడా డబ్బులు అడుగుతున్నాడని తెలుపడంతో.. అప్పటికే తన భార్య 5 నెలల బాలింతగా




ఉండడంతో నిందితుడు డబ్బులు ఇచ్చేందుకు అంగీకరించి సీఐ మహేందర్‌కు విడతల వారిగా రూ.3 లక్షలు చెల్లించినట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో మరో రూ.4 లక్షలు కూడా ఇవ్వాలని సీఐ మహేందర్ తీవ్రంగా ఒత్తిడి చేయడంతో సదరు నిందితుడు ఏసీబీని ఆశ్రయించాడు. నిందితుడు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సీఐ మహేందర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నంచర్లలో జామ తోట దగ్ధం



**పెగడపల్లి :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నంచర్ల గ్రామంలో గోలి రాజేందర్ రెడ్డి అనే రైతుకు చెందిన జామ తోట ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దద్దమైంది. గ్రామ సమీపంలోని తన వ్యవసాయ భూమిలో రాజేందర్ రెడ్డి రెండు ఎకరాల్లో జామ తోటను సాగు చేశారు. ఆదివారం ఉదయం తోట పక్కనే వదులుగా ఉన్న తీగలు గాలికి చెట్టుకు తగలడంతో షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి జామ తోటకు అంటుకున్నట్టు తెలిపారు. దీంతో రెండు ఎకరాల్లోని జామ తోట పూర్తిగా దగ్ధమైందని బాధిత రైతు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, ప్రభుత్వం ఆర్థిక సాయం చేసే ఆదుకోవాలని రైతు రాజేందర్ రెడ్డి కోరారు.

## ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం



**ధర్మారం :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన మేకల సౌమ్య అనే విద్యార్థిని బాసరలో ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించగా ఆమెను గ్రామ సర్పంచ్ మోతే కనకయ్య ఆధ్వర్యంలో సన్మానించారు. ధర్మారం మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో టెన్త్ చదివిన సౌమ్య 600 మార్కుల గాను 562 మార్కులు సాధించింది. సదరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీ లో సీటు వచ్చింది. దీంతో ఆదివారం విద్యార్థిని సౌమ్యను ఆ గ్రామంలో సర్పంచ్ మోతె కనకయ్య ఆధ్వర్యంలో స్థానికుడు మోతె వెంకటేష్, వార్డు సభ్యులు తోడేటి సాగర్ శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకయ్య మాట్లాడుతూ విద్యార్థిని సౌమ్య ప్రాథమిక విద్యాభ్యాసాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, ఉన్నత విద్యను ధర్మారం మోడల్ స్కూల్లో చదివి టెన్త్ లో 562 మార్కులు సాధించడం హర్షనీయమని అన్నారు. సౌమ్య తండ్రి ఉపాధి కోసం గల్ఫ్ దేశంలో ఉండటం, తల్లి గ్రామంలో కూలీగా పనిచేస్తుందని వారి శ్రమను గుర్తించి రేయింబవళ్ళు కష్టపడి చదివి బాసర ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించడం ఆనందదాయకంగా ఉందని ఆయన కొనియాడారు. విద్యార్థిని సౌమ్య స్ఫూర్తితో గ్రామంలోని మిగతా విద్యార్థులు టెన్త్ లో టాప్ మార్కులు సాధించి బాసరలో సీటు సాధించేందుకు ప్రయత్నించాలని సర్పంచ్ కనకయ్య సూచించారు.

# భూముల ధరలకు రెక్కలు

**50 నుంచి 70 శాతం పెరుగుదల**

**నల్లగొండ వీలిన గ్రామాలు, స్లమ్ ఏరియాలో గజం ధర రూ.2,600**

**పెరిగిన ధరలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఇబ్బందులు**

**భూములు, ప్లాట్లు కొనుగోలు చేయడానికి అనాసక్తి**




**మిర్యాలగూడ :** ప్రభుత్వం వ్యవసాయ భూములు, ప్లాట్ల ధరలు పెంచడంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో కొనుగోళ్లకు బ్రేక్‌లు పడ్డాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో భూ ముల ధరలు 50 నుంచి 70 శాతం పెంచడంతో కొనుగోలుదారులు వేచి చూసే ధోరణిలో ఉన్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సందడి తగ్గింది. పట్టణంలోని ఖమ్మం రోడ్డు సాగర్ రోడ్డు పరిధిలో గజం పాత ధర రూ.27,100 ఉండగా ప్రస్తుతం రూ.40,700లకు పెంచారు. ప్రభుత్వ దవాఖాన ఏరియాలో పాత ధర రూ.23 వేలు ఉండగా ప్రస్తుతం రూ.40,700లకు పెంచారు. రెడ్డి కాలనీలో పాత ధర రూ.10,800 ఉండగా కొత్తగా రూ.18,900లకు పెంచారు. పట్టణంలో 50 నుంచి 80 శాతం వరకు ప్లాట్ల ధరలు పెంచారు. మిర్యాలగూడ మండలంలో ఎకరం ధర రూ.6.75 లక్షలు ఉండగా రూ.10 లక్షలకు పెం చారు. వివిధ గ్రామాల్లో భూములను బట్టి 50 నుంచి 70 శాతం ధరలు పెం చారు. దామరచర్ల మండలంలో ఎకరం పాత ధర రూ.9 లక్షలు ఉండగా రూ.13.50 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 50 నుంచి 70 శాతం వరకు భూముల ధరలు పెంచారు. మాడుగులపల్లి మండలంలో ఎకరం పాత ధర రూ.4లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.7.65 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 50 శాతం వరకు ధరలు పెరిగాయి. వేములపల్లి మండలంలోని ఇటిక్యాలలో ఎకరం ధర రూ.6.70 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ.12.60 లక్షలకు పెంచారు. ఈ మండలంలో 30 నుంచి 55 శాతం భూములు ధరలు పెరిగాయి. అడవిదేవులపల్లి మండలంలో ఎకరం పాత ధర రూ.5.25 లక్షలు ఉండగా ప్రస్తుతం రూ. 7.80 లక్షలకు పెంచారు. ఈ మండలంలోనూ 50 శాతం ధరల పెంచారు.

**నకిరేకల్ మున్సిపాలిటీలో గజం ధర గరిష్టంగా రూ.4,400**

నకిరేకల్, జూన్ 6: భూముల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రభుత్వం పెంచిన భూ ముల ధరలు ఈ నెల 5 నుంచే అమలులోకి వచ్చిన విషయం విదితమే. నకిరేకల్ మున్సిపాలిటీలోని 20 వార్డులు, 17 పంచాయతీల్లో భముల ధరల్లో మార్పులు చోటుచేసుకున్నాయి. భూముల ధరలు పట్టణంలో ఎక్కువ, గ్రామా ల్లో తక్కువ పెరిగాయి. మున్సిపాలిటీలో గరిష్టంగా గజం ధర రూ.4,400, గ్రామాల్లో రూ.500 పెరిగాయి. మున్సిపాలిటీలోని నకిరేకల్-తిప్పర్తి రోడ్డులో గతంలో గజం రూ.5,800 ఉండగా ప్రస్తుతం రూ.10,200 , కడపర్తి రోడ్డులో కెనాల్ ఎదుట రూ.5,800 నుంచి రూ.8,700, కెనాల్ తరువాత రూ.5,800 నుంచి రూ.6,300, మూసీ రోడ్డులో గజం ధర రూ.5,800 నుంచి రూ.10, 200, ఇనుపాముల బైపాస్ నుంచి పద్మానగర్ బైపాస్ వరకూ మెయిన్‌రోడ్డులో రూ.7,800 నుంచి రూ.13,700, మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో గతంలో గజం ధర రూ.600 ఉండగా ప్రస్తుతం రూ.1,100 పెంచారు. భూముల ధరలు 90 శాతం పెరిగినట్లు సబ్ రిజిస్ట్రార్ అనూష చెప్పారు.

**నల్లగొండలో గజం భూమి ధర రూ.40,700**

నీలగిరి, జూన్ 6: నల్లగొండ పట్టణంలో గజం ధర రూ.40,700లకు పెం చుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పట్టణంలో భూముల ధరలను మూడు విభాగాలుగా విభజించారు. కమర్షియల్, రెసిడెన్సీ, అపార్ట్‌మెంట్ అంటూ ధరలు పెంచేశారు. పెంచిన ధరలు శు క్రవారం నుంచి అమలులోకి వచ్చాయి. 50 నుంచి 100శాతం ధరలు పెంచారు. కార్పొరేషన్‌లోని ప్రధా న రహదారులు, కాలనీల్లో ఎక్కువ శాతం పెంచారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక మోస్తరులో పెరిగాయి. వ్యవసాయ భూములకు 50 నుంచి 60 శాతం మార్కెట్ విలువ పెంచారు. పెరిగిన మార్కెట్ పేద, మధ్యతరగతి ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నాయి. నల్లగొండ పట్టణాన్ని కమర్షియల్, రెసిడెన్సియల్‌గా నిర్ణయిస్తూ 519 ప్రాంతాల్లో ధరలు పెంచారు. అత్యధికంగా ప్రకాశంబాజర్‌లో రూ.40,700 కాగా అత్యల్పంగా వీలిన గ్రామాల్లో రెసిడెన్షియల్ ఏరియాలో రూ.2,600 ధర నిర్ణయించారు. ప్రకాశంబజార్‌లో మూడు భాగాల్లో అత్యధికంగా కమర్షియల్ ఏరియాలో మడిగెలు రూ.40,700 మార్కె ట్ విలువలో ప్రకాశంబజార్ మెయిన్ రోడ్డు, మడిగెలు, తిరుమల కార్నర్‌ను కేటాయించారు. ఉరబ్ మేళాలో రూ.26 వేలు కాగా అనంద్‌నగర్, వాల్మికినగర్‌లో రూ.4,200, బోట్టుగూడలో రూ.4,800లుగా నిర్ణయించారు. మరో స్లాట్‌లో రూ.39,600 ప్రకాశంబాజార్‌లోని బేకరి నుంచి పాత కలెక్టరేట్ వరకు, గుండగోని మైసయ్య విగ్రహం నుంచి ప్రకాశంబజార్‌లోని బేకరీ వరకు నిర్ణయించారు.

క్లాక్‌టవర్ కేంద్రంగా చుట్టూ ప్రధాన రహదారులు కమర్షియల్ ధర రూ.32 వేలుగా నిర్ణయించారు. క్లాక్‌టవర్ సెంటర్ నుంచి ఆర్పీ రోడ్డు డీఈ వో కార్యాలయం సమీపంలోని అల్ఫాస్కూల్, పాత కలెక్టరేట్ ఏరియా, న్యూ ప్రకాశంబజార్, గోదాం ఏరియాలు కేటాయించారు. రూ.26,400 పెద్ద గడియారం నుంచి బస్టాండ్ మీదుగా గోల్లగూడెం వరకు, రైల్వేట్రాక్ వరకు హైదరాబాద్ ఏరియా, డీఎస్పీ కార్యాలయం ఏరియా, ఫైర్ స్టేషన్ ఏరియా, డీఈవో కార్యాయలం ఎదురుగా మిర్యాలగూ రోడ్, మాజ్ కాంప్లెక్స్, ఎన్‌జీవోస్ భవన్, వస్త్రలత బజార్, ఊరబ్ వీధులను నిర్ణయించారు. ఈ ఏరియాలో రెసిడెన్సియల్‌కు రూ.14 వేల నుంచి 20 వేల వరకు నిర్షయించారు. రూ.21,300 డీఈవో ఆఫీస్ నుంచి సెయింట్ అల్ఫోస్ స్కూల్ వరకు నిర్ణయించారు. రెసిడెన్షియల్ ఏరియాలకు మాత్రం రూ.14 వేల నుంచి రూ.20 వేల వరకు నిర్ణయించారు

## రామగుండం బల్దియాలో సండే సందడి.. ఆసనాలు.. ఆటలతో గడిపిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



**కోల్ :** రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో హ్యాపీ సండే సందడి నెలకొంది. అధికారులు, ప్రజా ప్రతినిధులు ఆసనాలు.. ఆటలు పాటలతో ఆనందంగా గడిపారు. ఆరోగ్య కరమైన జీవనాన్ని ప్రోత్సహించడానికి 'హ్యాపీ సండే' కార్యక్రమం అవసరమని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత మార్చి నెలలో కూడా ఈ హ్యాపీ సండే కార్యక్రమాన్ని గోదావరి నది లో చెత్త ఏరి వేసిన తరువాత క్రీడా పోటీలు నిర్వహించి ఘనంగా చేపట్టినట్లు చెప్పారు. డిజిటల్ స్క్రీన్స్ కు అలవాటు పడి శారీరక , మానసిక సామర్థ్యాన్ని పెంచే యోగా, క్రీడలలో ప్రజలు భాగస్వాములు కాకపోవడం వల్ల రోగాల బారిన పడి హాస్పిటల్ చుట్టూ తిరుగుతూ డబ్బులు ఖర్చు పెట్టు కోవాల్సిన దుస్థితి అలాగే అనేక ఇబ్బందులు పడే పరిస్థితి కూడా తలెత్తుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో మెట్రో నగరాలకు మాత్రమే పరిమితమైన ఈ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆరోగ్యం పై ఇప్పటికే కొంత మేర స్పృహ వచ్చిశేదని నగరంలోని మైదానాలలో చాలా మంది కనిపిస్తున్నారని అన్నారు. ఇది శుభ పరిమాణమని అన్నారు. రామగుండం నగరాన్ని ఆరోగ్య నగరంగా తీర్చిదిద్దె ఎం ఎల్ ఎ ప్రయత్నం లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, అదనపు కలెక్టర్ , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ , నగర పాలక సంస్థ టీపీఎస్ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , సీనియర్ అసిస్టెంట్ శ్రీ పాల్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా టి ఎం సి మౌనిక , యోగా గురు గణేష్, వ్యాయమ ఉపాధ్యాయులు శోభారాణి, తిరుపతి,దావీద్ సీవోలు, ఆర్‌పీలు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఈ కార్యక్రమంలో భాగంగా యోగాతో పాటు కబడ్డీ, మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు. పోటీలో విజేతలకు మెమెంటో, బహుమతుల ప్రదానం చేశారు.

## బొగ్గు నిల్వలను చూసేందుకు వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావు.. అడ్డుకున్న పోలీసులు



**పెద్దపల్లి :** సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-1 సీఎస్పీలో ఉన్న బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును పోలీసులు అడ్డుకున్నారు. సింగరేణిలో భారీగా బొగ్గు మాయం అయ్యిందనే అంశంపై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలకు బలం చేకూరే విధంగా ఆదివారం సాయంత్రం సి ఎస్ పీ కి వచ్చిన మాజీ మంత్రి హరీష్ రావు ను బొగ్గు నిల్వలను చూడకుండా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆయన తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గోదావరిఖనిలో జరుగుతున్న సింగరేణి పరిరక్షణ సదస్సులో పాల్గొనడానికి వచ్చిన హరీష్ రావు బొగ్గు నిల్వలను చూసేందుకు వచ్చిన క్రమంలో పోలీసులు అక్కడికి వెళ్లకుండా భారీ బందోబస్తుతో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ సింగరేణి ఆర్ జీవన్ లో సంస్థ చెప్పిన లెక్కల ప్రకారం 5 లక్షల టన్నుల బొగ్గు నిలువలు ఉండాల్సి ఉండగా 50వేలు కూడా లేదని తనకు సమాచారం ఉందని ఆయన పేర్కొన్నారు. అబద్ధాలను కప్పిపుచ్చుకోవడానికి పోలీసులు చూడకుండా అడ్డుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్‌లో సైబర్ మోసం.. రూ.95 వేలు పోగొట్టుకున్న యువకుడు



**నస్రుల్లాబాద్ :** సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి బీర్కూర్ గ్రామానికి చెందిన ఓ యువకుడు రూ.95వేలు పోగొట్టుకున్నాడు. బీర్కూర్ గ్రామానికి చెందిన మజార్ అనే యువకుడు బీర్కూర్ లో ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. మే నెల 2న వాట్సాప్ గ్రూపులో ఆర్టీవో చలాన్ లింక్ వచ్చింది. యువకుడు ఆ లింక్ ని ఓపెన్ చేసి లింక్ అడిగిన వివరాలను నమోదు చేశాడు. జూన్ 3న తన ఖాతాలో రూ. లక్ష నగదును జమ చేశాడు. జూన్ 6న సాయంత్రం యువకుడి ఖాతాలో నుండి ఆరు దఫాలుగా మొత్తం రూ.95 వేల నగదును సైబర్ నేరగాళ్లు కాజేశారు. నగదు పోయిన వివరాలు మెసేజ్ రావడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. బీర్కూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, 1930కు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బిజినెస్

### దిగివస్తున్న బంగారం ధర..
### వరుసగా మూడో రోజూ తగ్గుముఖం..!



దేశంలో బంగారం ధరలు వరుసగా మూడో రోజు కూడా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలకు తోడు దేశీయంగా డిమాండ్ మందగించడంతో పసిడి ధరలు దిగివస్తున్నాయి. జూన్ 7 నాటి ట్రేడింగ్‌లో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సుమారు రూ.300 తగ్గి.. రూ.1,52,730 వద్దకు చేరింది. అదేవిధంగా 22 క్యారెట్ల 10 గ్రాముల ఆభరణాల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. నగరంలో కిలో వెండి ధర రూ.2.7 లక్షలుగా నమోదైంది. విజయవాడలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశంలోని ఇతర ప్రధాన నగరాల విషయానికి వస్తే.. చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల పది గ్రాముల పసిడి ధర రూ.1,54,910గా ఉండగా.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,42,000గా ఉంది. ముంబైలో పది గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,52,730 వద్ద.. 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,000 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని న్యూఢిల్లీలో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.1,55,910గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,40,150 వద్ద కొనసాగుతోంది. శనివారం భారత మార్కెట్లో మేలిమి బంగారం సగటు ధర రికార్డు స్థాయిలో రూ.3,000 మేర తగ్గగా.. వెండి ధరలోనూ రూ.10 వేల మేర తగ్గుదల నమోదైంది.

### కస్టమర్ల కోసం టీవీఎస్ కొత్త కాన్సెప్ట్!



భారతదేశంలోని ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ అయిన టీవీఎస్ మోటార్ కంపెనీ 'టీవీఎస్ ప్యాడాక్' అనే కొత్త ప్రీమియం రిటైల్ నెట్‌వర్క్‌ను ప్రారంభించింది. ప్రీమియం మోటార్‌సైకిల్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కంపెనీ దీనిని స్టార్ట్ చేసింది. టీవీఎస్ ప్యాడాక్ ద్వారా వినియోగదారులు సాధారణ షోరూమ్ కంటే మంచి ఎక్స్‌పీరియన్స్ పొందవచ్చు. ఈ ప్రీమియం అవుట్‌లెట్లను లండన్‌కు చెందిన చెక్‌ల్యాండ్ కిండ్లీసైడ్స్ సంస్థ రూపొందించింది. ఇందులో కొత్త ప్రీమియం బైకుల ప్రదర్శన ఉంటుంది. అంతే కాకుండా.. వినియోగదారులకు ప్రత్యేక సలహాలు ఇచ్చే కన్సల్టేషన్ జోన్లు, బ్రాండ్‌కు సంబంధించిన మెర్చండైజ్ వస్తువులు, సర్వీస్ సదుపాయాలు అన్నీ అందుబాటులో ఉంటాయి. అయితే.. తొలి టీవీఎస్ ప్యాడాక్ అవుట్‌లెట్లు 2027 ఆర్థిక సంవత్సరం రెండవ త్రైమాసికంలో ప్రారంభమవుతాయని కంపెనీ వెల్లడించింది. ఆ తరువాత దశలవారీగా వీటిని దేశం మొత్తం విస్తరించే అవకాశం ఉంది.

# కొత్త కారు కొనాలనే వారికి గుడ్‌న్యూస్..
# భారీ డిస్కౌంట్లు ప్రకటించిన కంపెనీలు!




**న్యూఢిల్లీ :** కొత్త కార్లను కొనుగోలు చేయాలనుకుంటున్నారా అయితే ఇది మీకు శుభవార్త. దేశీయ ఆటోమొబైల్ దిగ్గజ సంస్థలు ఒకేసారి భారీగా రాయితీని ఇస్తున్నట్టు ప్రకటించాయి. మారుతి సుజుకీ, హ్యుందాయ్, టాటా మోటర్స్‌లు ఏకంగా తమ మాడళ్లపై రూ.2.15 లక్షల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నట్టు వెల్లడించాయి. ఈ ఆఫర్లు ప్రస్తుత నెలకు మాత్రమే వర్తించనున్నాయని, వీటిని నగదు డిస్కౌంట్, ఎక్సేంజ్ బోనస్, స్క్రాపింగ్ ఇన్సెంటివ్స్, లాయల్టీ రివార్డ్, కార్పొరేట్ ప్రయోజనాలు కలుపుకొని ఎంపిక చేసిన మాడళ్లపై రూ.2 లక్షల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపాయి.

**హ్యుందాయ్..**

హ్యుందాయ్ మోటర్స్ ఎంపిక చేసిన మాడళ్లపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్‌ను ఇస్తున్నది. క్రెటా ఎస్‌యూవీని కొనుగోలు చేసిన వారికి లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ ఇస్తున్న సంస్థ..వెర్నాపై రూ.95 వేలు, అప్‌డేటెడ్ మాడల్‌పై రూ.55 వేలు, క్రెటా ఎలక్ట్రిక్ మాడల్‌పై రూ.85 వేల వరకు ప్రయోజనాలు పొందవచ్చునని ఆటోకార్ ఇండియా తాజాగా వెల్లడించింది. వీటితోపాటు గ్రాండ్ ఐ10 నియోస్‌పై రూ.78 వేలు, అల్కాజర్‌పై రూ.75 వేలు, ఐ20, ఐ20 ఎన్ లైన్ మాడల్‌పై రూ.63 వేలు, ఎక్సటర్‌పై రూ.43 వేల డిస్కౌంట్, ఔరా మాడల్‌పై రూ.25 వేలు, వెన్యూపై రూ.5 ప్రయోజనాలు కల్పిస్తున్నది.

**టాటా మోటర్స్...**

పలు ప్యాసింజర్ వాహనాలపై రూ.55 వేల వరకు రాయితీ ఇస్తున్నట్టు టాటా మోటర్స్ ప్రకటించింది. ఈ ఆఫర్లు 2026లో విడుదలైన ఎస్‌యూవీలు, పంచ్, టియాగో మాడళ్లు ఉన్నాయి. వీటిలో నెక్సాన్‌పై రూ.55 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్న సంస్థ..కర్వ్‌పై రూ.55 వేలు, హారియర్, సఫారీ ఎస్‌యూవీపై రూ.45 వేల వరకు, అల్ట్రోజ్ రూ.40 వేల వరకు, టియాగోపై రూ.35 వేల వరకు డిస్కౌంట్ ఇస్తున్నది.

**మారుతి కార్లపై**

మారుతి సుజుకీ కూడా రాయితీలను ప్రకటించింది. ఇన్విక్టో ఎంపీవీ పై రూ.2.15 లక్షల వరకు రాయితీ ఇస్తున్నట్టు తాజాగా ప్రకటించింది. దీంతోపాటు గ్రాండ్ విటారాపై రూ.1.35 లక్షల వరకు, ఇగ్నిస్‌పై రూ.45 వేలు, బాలెనోపై రూ.40 వేలు, ఎక్స్ఎల్‌ఆర్‌పై రూ.45 వేలు, జిమ్నీపై రూ.45 వేలు, ఫ్రాంక్స్‌పై రూ.25 వేల వరకు ఆర్థిక ప్రయోజనాలు కల్పిస్తున్నది. వీటిలో ఎక్సేంజ్ బోనస్, లాయల్టీ రివార్డులు, కార్పొరేట్ డిస్కౌంట్లు ఇస్తున్నది.

# ఐటీ రిటర్నుల ఫైలింగ్‌కు వేళాయే..




ఆదాయ పన్ను (ఐటీ) రిటర్నుల ఫైలింగ్ సీజన్ ప్రారంభమైంది. ఉద్యోగులు, ఇండివిడ్యువల్స్.. ఐటీఆర్-1 (సహజ్) ద్వారా, ఆడిట్ అవసరం లేని వృత్తి నిపుణులు, చిన్న చిన్న వ్యాపారాలు ఉన్న వ్యక్తులు ఐటీఆర్-4 (సుగమ్) తో ఆదాయ పన్ను శాఖ 'ఈ ఫైలింగ్' పోర్టల్ ద్వారా తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేయాలి. అసెస్‌మెంట్ ఇయర్ (ఏవై) 2026-27కి సంబంధించి పన్ను మినహాయింపు పరిమితులు, పాన్‌తో ముడిపడి ఉన్న లావాదేవీలు, ట్యాక్స్ డిడక్షన్లు, టీడీఎస్ పరిమితులు, పెనాల్టీల రూల్స్‌లో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. తమ ఐటీ రిటర్నులు దాఖలు చేసే ముందే ఉద్యోగులు, వ్యాపారులు, సీనియర్ సిటిజన్లు, మదుపరులు ప్రధానంగా వచ్చిన మార్పులను అర్థం చేసుకోవాలి. లేకపోతే అనేక సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఈ కింది మార్పులను అర్థం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాత ట్యాక్స్ విధానంలో తమ ఐటీ రిటర్నులు ఫైల్ చేసే వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుంబాలు (హెచ్‌యూఎఫ్), అసోసియేషన్ ఆఫ్ పర్సన్స్ (ఏఓపీలు), బాడీ ఆఫ్ ఇండివిడ్యువల్స్ (బీఓఐ)ల వార్షికాదాయంలో రూ.2.5 లక్షల వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

60 నుంచి 80 ఏళ్ల మధ్య వయసు ఉన్న రెసిడెంట్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.3 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు లభిస్తుంది.

80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు వారి వార్షికాదాయంలో రూ.5 లక్షల వరకు పన్ను మినహాయింపు

అదే కొత్త పన్ను విధానంలో రిటర్నులు ఫైల్ చేస్తే సెక్షన్ 115 బీఏసీ కింద రూ.4 లక్షల ఆదాయం వరకు పన్ను మినహాయింపు లభిస్తుంది.

స్టాండర్డ్ డిడక్షన్

ఉద్యోగులు, పెన్షనర్లకు పాత పన్ను విధానంలో అయితే రూ.50,000 వరకు, కొత్త పన్ను విధానంలో రూ.75,000 వరకు స్టాండర్డ్ డిడక్షన్ లభిస్తుంది. ఉద్యోగులు కొత్త ట్యాక్స్ విధానానికి మారడాన్ని ప్రోత్సహించేందుకు ఆ విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను ఎక్కువగా అనుమతించారు.

సెక్షన్ 80సీ కింద ఈ కింది పెట్టుబడులు, చెల్లింపులకు చేసే రూ.1.5 లక్షల వరకు మినహాయింపు ఇస్తారు.

పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్ పెట్టుబడులు

ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపులు

పిల్లల ట్యూషన్ ఫీజులు, గృహ రుణ అసలు చెల్లింపులు

'పాన్' ఎప్పుడు తప్పనిసరి?

బ్లాక్‌మనీకి చెక్ పెట్టేందుకు అధిక విలువ (హైవాల్యూ) కలిగిన లావాదేవీలకు 'పాన్' నంబర్ కోట్ చేయడాన్ని తప్పనిసరి చేశారు.

రూ.10 లక్షలకు మించిన ఆస్తుల అమ్మకాలు, కొనుగోళ్లు

రూ.50,000 పైబడిన హోటల్, రెస్టారెంట్ల బిల్లులు

రోజువారీ నగదు డిపాజిట్లు రూ.50,000 మించితే

రూ.2 లక్షలకు మించిన వస్తు, సేవల కొనుగోళ్లు

రూ.2 లక్షలకు మించిన విదేశీ ప్రయాణ ఖర్చులు

# హ్యాట్రిక్‌తో చెలరేగిన షమీ..
# మరోసారి సెలెక్టర్లకు సవాల్



భారత క్రికెట్‌లో గత కొంతకాలంగా తీవ్ర అన్యాయానికి గురవుతున్న ఆటగాడు ఎవరైనా ఉన్నారా అంటే, అది మహ్మద్ షమీయే అని చెప్పాలి. ఎందుకంటే ఇతగాడు ఫార్మాట్లకతీతంగా ఎంత అద్భుతంగా రాణించినా, జాతీయ జట్టులోకి తిరిగి రాలేకపోతున్నాడు. హర్షిత్ రాణా లాంటి బౌలర్ ఏమీ సాధించకపోయినా, ప్రతిసారి జట్టులో దర్శనమిస్తున్న వేల, షమీకి జరుగుతున్న అన్యాయంపై కొందరు తీవ్రస్థాయిలో గళమెత్తుతున్నారు. హర్షిత్‌కు ఉన్న అర్హతలేంటి, షమీకి లేనివేంటి అని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై బీసీసీఐని, సెలెక్టర్లను, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌ను నిలదీస్తున్నారు. తాజాగా ఐర్లాండ్, ఇంగ్లండ్ టీ20 సిరీస్‌లతో పాటు ఆసియా క్రీడలకు భారత జట్టును ప్రకటించగా.. షమీకి మరోసారి మొండిచెయ్యే ఎదురైంది. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో అద్భుత ప్రదర్శనలు చేసినా, సెలెక్టర్లు షమీని పరిగణలోకి తీసుకోలేదు. తాను లేని భారత జట్లను ప్రకటించిన గంటల వ్యవధిలోనే షమీ హ్యాట్రిక్ వికెట్లు తీసి సెలెక్టర్లకు సవాల్ విసిరాడు. బెంగాల్ టీ20 లీగ్ 2026లో భాగంగా నిన్న జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్‌ను సాధించాడు. ఈ టోర్నీలో సిలిగురి స్ట్రయికర్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న షమీ.. రార్ టైగర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇన్నింగ్స్ 16వ ఓవర్‌లో వరుస మూడు బంతుల్లో మూడు వికెట్లు తీశాడు. మొదటగా తన ఐపీఎల్ సహచరుడు షాబాజ్ అహ్మద్‌ను ఔట్ చేసిన షమీ.. ఆ తర్వాతి రెండు బంతుల్లో రోహిత్ కుమార్, దీపాంజన్ ముఖర్జీ వికెట్లు పడగొట్టాడు. మొత్తంగా నాలుగు ఓవర్లలో 27 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీశాడు. షమీ (4/27)తో పాటు కరణ్ లాల్ (3/36) అద్భుత బౌలింగ్ చేయడంతో రార్ టైగర్స్‌పై సిలిగురి స్ట్రయికర్స్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన స్ట్రయికర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 208 పరుగులు చేయగా.. ఛేదనలో షమీ, కరణ్ లాల్ ధాటికి తడబడిన రార్ టైగర్స్ 9 వికెట్లు కోల్పోయి 184 పరుగులకే పరిమితమైంది.

## స్పోర్ట్స్

### తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన టీమిండియా



**హైదరాబాద్ :** న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో(౹వర్ ఎఫ్ఎష్ట్ర) శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ సాధించిన శతకాలతో టీమిండియా భారీ స్కోర్ చేసింది. భారత్ తన తొలి ఇన్నింగ్స్‌లో 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. శుభ్‌మన్ గిల్ (177 బంతుల్లో 126, 15ఫోర్లు, 1సిక్స్), కేఎల్ రాహుల్(100), సెంచరీలు సాధించగామూడో స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చిన సాయి సుదర్శన్ (81), రిషబ్ పంత్ (81), వాషింగ్టన్ సుందర్(52) అర్ధ శతకాలతో ఆకట్టుకున్నారు.హైదరాబాద్ వార్తలు అఫ్ఘానిస్థాన్ బౌలర్లలో సలీమ్ సాఫి 6 వికెట్లతో చెలరేగాడు. రెహమాన్ షరీఫ్, హష్మతుల్లా షాహిదీ తలొక వికెట్ పడగొట్టారు. కాగా, బ్యాటింగ్‌కు అనుకూలమైన పిచ్‌పై లభించిన అవకాశాన్ని యశస్వి జైస్వాల్సద్వినియోగం చేసుకోలేకపోయాడు.సఫీ బౌలింగ్‌లో (24) పరుగులకే వెనుదిరిగాడు.

# సూర్యకుమార్ యాదవ్ రిటైర్మెంట్!?



భారత క్రికెట్‌లో కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్ ప్రస్థానం ముగిసింది. టీమిండియా టీ20 కెప్టెన్సీ బాధ్యతల నుంచి సూర్యకుమార్‌ను బీసీసీఐ సెలక్షన్ కమిటీ తప్పించింది. అతడి స్థానంలో మరో ముంబై ఆటగాడు శ్రేయస్ అయ్యర్‌ను కొత్త కెప్టెన్‌గా నియమించారు. ఐర్లాండ్, ఇంగ్లండ్ పర్యటనలతో పాటు ఆసియా క్రీడలకు ప్రకటించిన భారత జట్లలో సూర్యకుమార్‌కు కనీసం ఆటగాడిగా కూడా చోటు దక్కించుకోలేకపోయాడు. పేలవ ఫామ్ కారణంగానే సెలక్టర్లు ఈ సంచలన నిర్ణయం తీసుకున్నారు. భారత్‌కు ఆసియాకప్, టీ20 ప్రపంచకప్‌ను అందించినప్పటికి అతడి ఫామ్ మాత్రం దారుణంగా పడిపోయింది. ఐపీఎల్-2026లోనూ సూర్య రాణించలేకపోయాడు. ముంబై ఇండియన్స్ తరఫున ఆడిన సూర్యకుమార్ 13 ఇన్నింగ్స్‌ల్లో కేవలం 270 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఈ కారణాలతో అతడిని జట్టు నుంచి తప్పించారు.

**సూర్య రిటైర్మెంట్ ప్రకటించనున్నాడా?**

అయితే సూర్యకుమార్‌పై వేటు పడిన కొద్దిసేపటికే అతడికి సంబంధించి ఒక పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. "భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలో దక్కిన గొప్ప గౌరవం. విమర్శలు, ఆన్‌లైన్ ట్రోలింగ్ వల్ల తీవ్ర నిరాశకు గురయ్యాను. అందుకే అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నాను" అంటూ సూర్యకుమార్ పేరుతో ఉన్న ఒక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా స్క్రీన్‌షాట్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే అది ఫేక్ పోస్ట్ అని తేలింది. ఏబఅతీముశ్రీబింఎఎ అనే ఒక ఫేక్ అకౌంట్ నుంచి ఎవరో ఆకతాయి చేసిన పోస్ట్ అది. అంతే తప్ప సై నుంచి కానీ బీసీసీఐ నుంచి కానీ అతడి రిటైర్మెంట్‌కు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. సూర్య ప్రస్తుతం ముంబై టీ20 లీగ్‌లో ఆడుతున్నాడు.



# చిరంజీవి-బాబీ మూవీలో కన్నడ బ్యూటీ రచితా రామ్!

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'మెగా158' సినిమా గురించి ఒక ఆసక్తికరమైన కాస్టింగ్ అప్‌డేట్ సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె. నారాయణ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్ర కోసం మొదట మలయాళ బ్యూటీ హనీ రోజ్‌ను అనుకున్నారు. అయితే డేట్స్ సర్దుబాటు కాకపోవడం వల్ల ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుని, అడ్వాన్స్ కూడా వెనక్కి ఇచ్చేసిందని ఇండస్ట్రీ టాక్. ఇప్పుడు ఆ కీలక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరోయిన్ రచితా రామ్‌ను మేకర్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తుంది. గతంలో 'సూపర్ మచ్చి' చిత్రంలో నటించిన రచితకు తెలుగులో ఇది రెండో సినిమా. కూలీ సినిమాతో రచితకు మంచి గుర్తింపు రాగా.. ఈ సినిమా మరింత ప్లస్ కాబోతుందని సమాచారం. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కొల్లి కాంబోలో వస్తున్న ఈ చిత్రంలో చిరు కూతురిగా మలయాళ యంగ్ బ్యూటీ అనస్వర రాజన్ నటిస్తుండగా, ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ తమిళనాడులోని పొల్లాచ్చి పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది



## త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిందా?..

# నెట్టింట వైరల్‌గా మారిన 'మంగళసూత్రం' ఫొటో!

సౌత్ స్టార్ హీరోయిన్ త్రిష కృష్ణన్ పెళ్లిపై సోషల్ మీడియాలో మరోసారి ఒక ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఆమె మెడలోని ఒక లాకెట్ ఇప్పుడు నెట్టింట తీవ్ర దుమారం రేపుతోంది. ఒక ఫొటోలో త్రిష ధరించిన పెండెంట్‌ను నిశితంగా గమనించిన నెటిజన్లు, అది వంద శాతం కేరళ క్రైస్తవ సంప్రదాయ పద్ధతిలో ఉండే 'మిన్ను' (మంగళసూత్రం) అని వాదిస్తున్నారు. దీంతో ఇంటర్నెట్‌లో ఒక్కసారిగా ఊహాగానాలు ఊపందుకున్నాయి. అసలు త్రిషకు సీక్రెట్‌గా పెళ్లయిపోయిందా? పెళ్లికూతురు ఇక్కడే ఉంది కానీ పెళ్లికొడుకు ఎక్కడ? అంటూ అభిమానులు, నెటిజన్లు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే, ఇది కేవలం ఏదైనా సినిమా షూటింగ్‌కు సంబంధించిన లుక్ అయ్యుండవచ్చని, లేదా సాధారణ జ్యువెలరీ డిజైన్ అయ్యుండవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. గతంలో కూడా త్రిష పెళ్లిపై అనేక రూమర్స్ రాగా, ఆమె వాటిని కొట్టిపారేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి ఈ వైరల్ పిక్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అయితే దీనిపై త్రిష టీమ్ ఇప్పటివరకు స్పందించలేదు.

# షూటింగ్‌లో కో-స్టార్ వేధింపులు..

## 'నాకు ముద్దు పెడుతూనే ఉన్నాడంటూ' బాలీవుడ్ నటి ఆవేదన



బాలీవుడ్, మరాఠీ చిత్ర పరిశ్రమలలో గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియా బాపట్ తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న ఒక చేదు అనుభవాన్ని తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా షూటింగ్ సమయంలో ఒక పాట చిత్రీకరణలో సహ నటుడు తనకు నచ్చకపోయినా పదే పదే ముద్దు పెట్టుకున్నాడని, ఆ సమయంలో తాను తీవ్ర అసౌకర్యానికి గురయ్యానని ఆమె వెల్లడించారు. కథా చర్చల సమయం నుంచే తాను ఆ ముద్దు సీన్ అవసరమా అని దర్శకుడిని ప్రశ్నించానని, అయితే షూటింగ్ స్పాట్‌లో మాత్రం సదరు నటుడు స్క్రిప్ట్‌లో లేని విధంగా, ఇంప్రూవైజేషన్ పేరుతో హద్దులు దాటి ప్రవర్తించాడని ప్రియా బాపట్ పేర్కొన్నారు. ఆ సమయంలో ఏం చేయాలో తోచక, తన గొంతు ఎలా వినిపించాలో తెలియక ఎంతో నిస్సహాయంగా ఉండిపోయానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఇబ్బందికరమైన వాతావరణం కేవలం షూటింగ్‌తోనే ముగిసిపోలేదని, తామిద్దరూ ఒకే హోటల్‌లో బస చేసినప్పుడు, తాను ఎన్నిసార్లు నిరాకరించినా ఆ నటుడు బ్రేక్‌ఫాస్ట్ లేదా డిన్నర్‌కు రమ్మంటూ పదే పదే వేధించాడని ప్రియ తెలిపారు. ఈ ఘటనతో తీవ్ర ఆందోళనకు గురైన తాను ప్రతిరోజూ రాత్రి తన భర్త ఉమేష్ కామత్‌కు ఫోన్ చేసి ఏడ్చేదాన్నని, దాంతో ఆందోళన చెందిన ఆయన వెంటనే ముంబై నుండి భోపాల్ షూటింగ్ స్పాట్‌కు వచ్చి మూడు రోజుల పాటు తనతోనే ఉన్నారని ఆమె గుర్తు చేసుకున్నారు. 'మున్నాభాయ్ ఎంబీబీఎస్' చిత్రంతో పాటు 'సిటీ ఆఫ్ డ్రీమ్స్' వెబ్ సిరీస్‌తో మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రియా బాపట్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి

# 'బిగ్‌బాస్' ఫ్యాన్స్‌కి గుడ్ న్యూస్.. 10వ సీజన్ వచ్చేస్తోంది




'బిగ్‌బాస్' అభిమానులకు గుడ్ న్యూస్. బిగ్‌బాస్ 10వ సీజన్ రాబోతుంది. ఇప్పటికే 9 సీజన్లను దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ఈ బిగ్ రియాల్టీ షో.. త్వరలోనే 10వ సీజన్‌తో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతోంది. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ స్పెషల్ వీడియోని విడుదల చేశారు నిర్వాహకులు. 10వ సీజన్‌కు కూడా కింగ్ నాగార్జుననే హోస్ట్‌గా వ్యవహరించబోతున్నాడు. 'బిగ్‌బాస్.. ఎన్నో యుద్ధాలు గెలుచుకున్న రాజ్యం మాత్రమే కాదు, ఎంతోమంది హృదయాలు గెలుచుకున్న మహా సామ్రాజ్యం'అంటూ నాగార్జున చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌తో స్పెషల్ వీడియో ప్రారంభం అవుతుంది. బిగ్‌బాస్‌పై రూపొందించిన ఓ ప్రత్యేక పాటతో వీడియో ఆద్యంతం అలరించేలా సాగుతుంది. చెదరని ప్రస్థానం..తరగని అభిమానం బిగ్‌బాస్ సొంతం. ఈ ప్రస్థానం ఇంకో కొత్త చాప్టర్‌కి సాక్ష్యం కాబోతుంది. ఈ సారి మీరు చూడబోయేది బిగ్‌బాస్ దశావతారం' అంటూ సీజన్ 10పై ఆసక్తిని పెంచేశాడు నాగార్జున. ఇక ప్రతి సీజన్ ఏదో ఒక క్యాప్షన్‌తో వచ్చే బిగ్‌బాస్.. ఈ సారి కూడా 'ఆటలో సవాలు కాదు.. ఆటే సవాలు' అనే క్యాప్షన్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. అయితే షో ఎప్పుడు ప్రారంభం అవుతుంది? కంటెస్టెంట్స్ ఎవరనే విషయాలను మాత్రం ప్రకటించలేదు.

Printed and Published Mekkonda Premraj onbehalf of MPR Publications and Printed at H.No. 5-4-23,
Bhavanicolony, Premavathipet, Rajendranagar, Rangareddy,Telangana 500030,RNI NO.TGTEL/25/A1713